నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
గురువారం 2, మే , 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం

# అదనపు ఈవీఎంల ఫస్ట్ లెవెల్ తనిఖీ



2లో

## నిరంతరం

# ప్రజా సేవలోనే ఉంటాం



**రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి**

**నేలకొండపల్లి లో రఘురాం రెడ్డితో కలిసి ప్రచారం**

సూర్య బ్యూరో/ నేలకొండపల్లి మేజర్ న్యూస్ : నిరంతరం ప్రజా సేవ చేస్తామని, అన్నా అంటే అండగా నిలుస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం నేలకొండపల్లి లో ప్రధాన సెంటర్ లో కాంగ్రెస్ లోక్ సభ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘు రాం రెడ్డి తో కలిసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొద్ది కాలం లోనే ఆరు గ్యారెంటీ ల్లో ఐదు  అమలు చేస్తోన్నదని అన్నారు. త్వరలోనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ వర్తిస్తుందని ప్రకటించారు.

## ఎన్నికల నిర్వహణలో పీవో, ఏపీవో, ఓపీవోల

# పాత్ర ఎంతో కీలకమైనది



**రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**

ఖమ్మం,సూర్య బ్యూరో: ఎన్నికల నిర్వహణలో పీవో, ఏపీవో, ఓపివో ల పాత్ర ఎంతో కీలకమని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. బుధవారం స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో పాలేరు, మధిర, సత్తుపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ల పీవో, ఏపీవో, ఓపివో లకు చేపట్టిన శిక్షణ కార్యక్రమాన్ని రిటర్నింగ్ అధికారి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణలో పిఓ, ఏపిఓ, ఓపిఓల పాత్ర ఎంతో కీలకమని అన్నారు.



## పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో గెలిపించండి

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుడు
పాలకూరి అశోక్‌కుమార్



## కాంగ్రెస్ అభ్యర్థి రఘురాం రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించండి

### ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం - పొంగులేటి

వైరా. ఏన్కూరు. సూర్య మేజర్ న్యూస్: ఖమ్మం పార్లమెంట్ స్థానానికి ఉభయ కమ్యూనిస్టులు టిడిపి- టీజేఎస్ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురామ్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కోరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయన్నికాంక్షిస్తూ నిర్వహించిన రోడ్ షోలో మంత్రి పోగులేటి మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి దేశస్థాయికి కాంగ్రెస్ పార్టీ జెండా రెపరెపలాడాలని అన్నారు. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు.



## నిరంతరం ప్రజా సేవలోనే ఉంటాం



మొదటి పేజీ తరువాయి

పదేళ్లు పాలించి ప్రజా సమస్యలు పట్టించుకోని బీఆర్ఎస్, మత విద్వేషాలు రెచ్చగొట్టే బీజేపీ నీ నమ్మొద్దని కోరారు. రాష్ట్రంలో రెండు రాజకీయ పార్టీలు డ్రామాలడుతూ తెలంగాణ ప్రజలను మభ్యపెడుతున్నాయని విమర్శించారు.

**మీ వాడిని..ఆదరించండి..:**

నేను మీ వాడినని... చేగొమ్మ స్వగ్రామం అని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. ఎంపీగా జిల్లా ప్రజలకు మంచి సేవలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ కు భారత రత్న ఇవ్వాలి..

### రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి

### టీడీపీ కార్యాలయానికి వెల్లి పోస్ట్ కార్డు ఉద్యమానికి మద్దతు



**సత్తుపల్లి, సూర్య టౌన్ న్యూస్**

విశ్వ విఖ్యాత నట సార్వభౌమ, మాజీ ముఖ్య మంత్రి సీనియర్ ఎన్టీఆర్ కు భారత రత్న ఇవ్వాల్సిందే అని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘు రాం రెడ్డి తో కలిసి వెళ్లారు. ఈ సందర్భంగా అక్కడ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భారత రత్న ఇవ్వాలని చేపట్టిన పోస్ట్ కార్డు ఉద్యమానికి మద్దతు తెలిపి ఆయన, రఘు రాం రెడ్డి కలిసి కార్డులపై సంతకాలు చేసి..పోస్టు చేశారు. అనంతరం పార్టీ నేతలు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, కేత్తినేని హరీష్ లతో కలిసి పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు. దివంగత ప్రధాని ఇందిరా గాంధీ తర్వాత ఎన్టీఆర్ రాజకీయాల్లో అనేక సంస్కరణలు తెచ్చారని అన్నారు.ఆ ఫలితంగానే.. కొత్త వారు రాజకీయాల్లో రాణించగలుగుతున్నారు అని ప్రశంసించారు. ఎమ్మెల్యే, ఎంపీలు, మంత్రులు గా అనేకమందికి ఎన్టీఆర్ రాజకీయ జీవితం ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణ, విద్యా, మౌలిక సదుపాయాల కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, సీనియర్ నాయకురాలు మద్దినేని స్వర్ణ కుమారి, నాయకులు ఎండీ.ముస్తఫా, కొప్పుల చంద్రశేఖర్ రావు, బాణోతు ఉత్తేజ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల నిర్వహణలో పీవో,ఏపీవో,ఓపీవో ల పాత్ర ఎంతో కీలకమైనది

మొదటి పేజీ తరువాయి

భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు పోలింగ్ రోజు, పోలింగ్ ముందు రోజు ఎన్నికల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ఈవీఎం మెషిన్ ల నిర్వహణ, మాక్ పోల్, పిఓ డైరీ, 7ఏ, 7సి, బుక్ లెట్ సరిగా పూరించి, ఎన్నికలను విజయవంతం చేయాలని అన్నారు. పోలింగ్ రోజు ఉదయం 5.30 గంటలకు మాక్ పోలింగ్ మొదలు పెట్టాలని, రాజకీయ పార్టీల పోలింగ్ ఏజెంట్స్ రాకుంటే 15 నిముషాలు వేచిచూసి కచ్చితంగా ఉదయం 5-45 గంటలకు మాక్ పోలింగ్ చేపట్టాలని, ఎలాంటి తప్పులు లేకుండా ఎన్నికల నిర్వహణ పూర్తి చేయాలన్నారు. పీవో, ఏపీవో, ఓపివో లు జట్టుగా ఏర్పడి, ఎవరు పోలింగ్ అధికారి-1, ఎవరు పోలింగ్ అధికారి-2 ల విధులు నిర్వర్తించాలో నిర్ణయించుకోవాలన్నారు. వాట్సాప్ గ్రూపు ఏర్పాటుచేసుకొని, ఎక్కడ



ఎలాంటి తప్పిదాలు లేకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్, ఏఎల్ఎంటీలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎంఎల్సి ఎన్నికల్లో గెలిపించండి



**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్):**

నల్గొండ - ఖమ్మం - వరంగల్ పట్టభద్రుల ఎంఎల్సి ఎన్నికల్లో తాను పోటీ చేస్తున్నానని, తనకు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపంచాలని అశోక ఆన్లైన్ అకాడమి వ్యవస్థాపకులు, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు పాలకూరి అశోక్కుమార్ తెలిపారు. ఖమ్మంలోని ప్రెస్క్లబ్లో బుధవారం ఏర్పాట్లు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నల్గొండ జిల్లాకు చెందిన తాను అనేక ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలోనూ, సామాజిక ఉద్యమాల్లో పాల్గొన్నట్లు తెలిపారు. 15 సంవత్సరాలు ప్రముఖ దినపత్రికల్లో జర్నలిస్టుగా, పది సంవత్సరాలు లెక్చరర్గా పని చేసినట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమ చరిత, తెలంగాణ చరిత్ర, భారతదేశ చరిత్రలను లక్షలాది మందికి బోధించిన అనుభవం ఉందన్నారు. ప్రభుత్వ టీవి ఛానల్ టి-శాట్, మన టివిలో నిరుపేద విద్యార్థులకు బోధించినట్లు తెలిపారు. అశోకా ఆన్ లైన్ అకాడమీ స్థాపించి ఆన్ లైన్ లో తక్కువ ఫీజుతో నిరుపేద విద్యార్థులకు కోచింగ్ ఇచ్చినట్లు తెలిపారు. సామాజిక ఉద్యమాలు చేపట్టిన సందర్భంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం తనపై 12 క్రిమినల్ కేసులు నమోదు చేసిందన్నారు. కొన్నాళ్లు జైలు జీవితం గడిపినట్లు తెలిపారు. ప్రతి నిరుద్యోగ ఉద్యమంలో పాలుపంచుకున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం లాగానే ప్రస్తుత ప్రభుత్వం కొత్తగా నోటిఫికేషన్లు ఇవ్వకపోవడంతో డిఎస్సి, గ్రూపు-2 పోస్టులు పెంచాలని, టెట్ నోటిఫికేషన్ వేయాలని, గురుకుల పోస్టులు మిగలకుండా సంపూర్ణంగా నింపాలని డిమాండ్ చేస్తూ ఐదు రోజులు పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి విజయం సాధించినట్లు తెలిపారు. వచ్చే గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో తనకు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

**ఖమ్మం, (సూర్య బ్యూరో):**

పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు వైరా అసెంబ్లీ సెగ్మెంట్, అదనపు ఇవిఎం ల ఫస్ట్ లెవల్ తనిఖీ బుధవారం చేపట్టినట్లు ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. బుధవారం నూతన కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం, వివిప్యాట్ల గోడౌన్ లో చేపట్టిన ఇవిఎం ల ఫస్ట్ లెవల్ తనిఖీని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల నిర్వహణకు 3 బ్యాలెట్ యూనిట్ ల అవసరం వున్నందున, అదనపు ఇవిఎం లను సిద్ధం చేసుకుంటున్నట్లు తెలిపారు. ఇవిఎం గోడౌన్ లో ఉన్న వైరా అసెంబ్లీ సెగ్మెంట్ కు చెందిన 252 బ్యాలెట్ యూనిట్లు, 252 కంట్రోల్ యూనిట్లు, అదనంగా కేటాయించిన 2200 బ్యాలెట్ యూనిట్ల ఫస్ట్ లెవల్ తనిఖీలు రాజకీయ పార్టీల ప్రతినిధుల



సమక్షంలో చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి రఘురాం రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించండి



మొదటి పేజీ తరువాయి

ఎన్నికల అనంతరం అర్హులైన ప్రతి ఒక్కరికీ పోడుభూముల పట్టాలిస్తామని,ఇందిరమ్మ ఇళ్లు,పింఛన్లు,రేషన్ కార్డులు ఇస్తామని అన్నారు.వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అన్న అడిగిన మేరకు బోర్లు వేసుకున్న పొడు రైతులకు కరెంట్, మోటర్లు ఇవ్వడం జరుగుతుందన్నారు.ప్రజలను మాయమాటలతో మోసపూరిత వాగ్దానాలతో రెండుసార్లు కేంద్రంలో బిజెపి ,రాష్ట్రంలో టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాయని విమర్శించారు. టిఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు విసిగిపోయి కెసిఆర్ ను ఫామ్ హౌస్ కు పంపించారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఐదు గ్యారెంటీలను అమలు చేయడం జరిగిందన్నారు. అందరూ కలిసికట్టుగా కాంగ్రెస్ అభ్యర్థి రఘురాం రెడ్డిని, హస్తం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కోరారు. ఈ రోడ్ లో అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి, ఎమ్మెల్యే మలోతు రాందాస్ నాయక్ , బాలసాని లక్ష్మీనారాయణ, బొర్రా రాజశేఖర్, పిడమర్తి రవి, స్వర్ణ కుమారి, శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, స్వర్ణ నరేందర్, వేముల కృష్ణ ప్రసాద్, వీరభద్రం నాయక్, విజయ భాయ్, ప్రభావతి రెడ్డి, ఆనంద్ ప్రసాద్, రంజిత్ కుమార్, లాలూ నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఏన్కూరు ప్రధాన సెంటర్లో బుధవారం రాత్రి జరిగిన రోడ్ షోకు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చారు.

# ఎన్నికల ప్రచారంలో వినియోగించిన ప్రతీ ఖర్చు వివరాలను కట్టు దిట్టంగా నమోదు చేయాలి

## ఎన్నికల వ్యయ పరిశీలకులు అరుణ్ ప్రసాద్ కృష్ణ స్వామి, శంకర్ ఆనంద్ మిశ్రా



**ఖమ్మం, (సూర్య బ్యూరో):**
ఎన్నికల ప్రచారం నిమిత్తం వినియోగించే ప్రతి ఖర్చు వివరాలను అభ్యర్థులు తమకు అందించిన రిజిస్టర్లలో కట్టుదిట్టంగానమోదు చేయాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు అరుణ్ ప్రసాత్ కృష్ణసామి, శంకర నంద్ మిశ్రా లు అన్నారు. బుధవారం ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులు నూతన జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఎన్నికల ఖర్చుల నమోదు అంశంపై మొదటి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ, ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం ఎన్నికల ప్రచార నిమిత్తం వినియోగించే ప్రతి ఖర్చు వివరాలను అభ్యర్థులు తమకు అందించిన రిజిస్టర్లలో నమోదు చేయాలని అన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో 3 సార్లు అభ్యర్థుల ఎన్నికల ఖర్చులపై తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని , తదుపరి రెండో తనిఖీ మే 6, మే 10 న మూడో తనిఖీ నిర్వహిస్తామని అన్నారు. ఎన్నికల ఖర్చులు వివరాల తనిఖీ కార్యక్రమానికి ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గంలో పోటీలో ఉన్న 35 మంది అభ్యర్థులలో బుధవారం 28 మంది అభ్యర్థులు/ ఏజెంట్లు హాజరయ్యారని, తనిఖీకి హాజరుకాని అభ్యర్థులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని, తదుపరి తనిఖీలకు తప్పనిసరిగా అభ్యర్థులు లేదా ఏజెంట్లు హాజరు కావాలని, ఎన్నికల ఖర్చుల వివరాలను ఎప్పటికప్పుడు సమర్పించాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి మురళీధర్ రావు, అసిస్టెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రఘురాం రెడ్డికి భారీ మెజారిటీ అందిద్దాం..

## చావా శివరామ కృష్ణ ఆత్మీయ సమావేశంలో మంత్రి పొంగులేటి





**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్**
ఈ లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘు రాం రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిద్దాం అని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం పోలీస్ హౌసింగ్ కాలనీలో కాంగ్రెస్ జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనానికి హాజరయ్యారు. అధిక సంఖ్యలో హాజరైన పార్టీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి మంత్రి పొంగులేటి మాట్లాడుతూ..ప్రజా సేవ కోసం ఎంపీ గా పోటీ చేస్తున్నారని, అంతా ఆదరించాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ముమ్మరంగా పనిచేయాలని కోరారు. సీపీఎం రాష్ట్ర నాయకులు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వర రావు హాజరై.. రఘురాం రెడ్డి కోసం ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, విద్యా, మౌలిక వసతుల చైర్మన్ మువ్వా విజయ్ బాబు, డాక్టర్ ఎంఎఫ్.గోపీనాథ్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్, నగర అధ్యక్షులు మహ్మద్ జావేద్, సీనియర్ నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి, మద్దినేని స్వర్ణ కుమారి, ఎంపీపీ మంగీ లాల్ తదితరులు పాల్గొన్నారు.



# లోక్సభ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి




## రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్

**ఖమ్మం, (సూర్య బ్యూరో):**
లోకసభ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి బ్యాలెట్ పేపర్ ముద్రణ, హెూం ఓటింగ్, ఓటర్ స్లిప్పుల పంపిణీ, తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో నూతన జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, పార్లమెంట్ స్థానానికి పోటీలో ఉన్న అభ్యర్థుల సంఖ్య ఆధారంగా అవసరమైన అదనపు బ్యాలెట్ యూనిట్ల ర్యాండమై జేషన్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఇవిఎం యంత్రాలపై బ్యాలెట్ పత్రాల కమీషనింగ్ కు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయం నుంచి అవసరమైన మేర పోస్టల్ బ్యాలెట్ పేపర్లు అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా పంపిణీ చేయాలని సూచించారు. పారదర్శకంగా హెూం ఓటింగ్ ప్రక్రియ పూర్తి చేసేందుకు అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని, అవసరమైన బృందాలను ఏర్పాటు చేయాలని, మే 3 నుంచి మే 6 వరకు మొదటి విడత, మే 8న రెండవ దశ హెూం ఓటింగ్ పూర్తి చేయాలని, హెూం ఓటింగ్ షెడ్యూల్ సమాచారం ముందస్తుగా సంబంధిత ఓటర్లకు అందించాలని, ఇంటి వద్ద ఓటు వేసే సమయంలో ఓటు గోప్యత కాపాడేలా చూడాలని, మొత్తం ప్రక్రియ వీడియోగ్రఫీ చేయాలని అన్నారు. ప్రతి పార్లమెంట్ పరిధిలో తుది ఓటర్ జాబితా రూపొందించామని, ప్రతి ఓటర్ కు ఓటర్ సమాచార స్లిప్పు పంపిణీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, వేసవి కాలంలో పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో ఓటర్ లైన్ల వద్ద నీడ కల్పించేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లకు త్రాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని, జిల్లాలో వెబ్ క్యాస్టింగ్ చేస్తున్న పోలింగ్ కేంద్రాల వివరాలు సమర్పించాలని, మిగిలిన పోలింగ్ కేంద్రాల బయట సిసి కేమేరాలు ఏర్పాటు చేయాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, ఓటరు తుది జాబితా రూపొందించి గుర్తింపు పొందిన పార్టీ అభ్యర్థులకు అందజేశామని, ఓటర్ సమాచార స్లిప్పులను ప్రతి ఓటర్ కు అందేలా బూత్ స్థాయి అధికారులతో పంపిణీ చేస్తున్నామని, హెూమ్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే వారి వివరాలు ఓటర్ జాబితాలో స్పష్టంగా మార్క్ చేశామని అన్నారు. ఖమ్మం పార్లమెంట్ పరిధిలో 35 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని, మొత్తం 3 బ్యాలెట్ యూనిట్లు అవసరం అవుతాయని, ఫస్ట్ లెవల్ చెకింగ్ పూర్తి చేసి ర్యాండమైజేషన్ ప్రక్రియ 2 రోజుల్లో పూర్తి చేస్తామని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల కోసం ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం, పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూమ్ లను ఏర్పాటు చేశామని, హెూమ్ ఓటింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన బృందాలను ఏర్పాటు చేశామని, మే 3 నుంచి హెూమ్ ఓటింగ్ ప్రక్రియ ప్రారంభిస్తామని, ఓటర్ల సీక్రసీ సంరక్షణకు చర్యలు తీసుకుంటామని, హెూమ్ ఓటింగ్ షెడ్యూల్, వివరాలు పోటీలో ఉన్న అభ్యర్థులకు అందజేశామని అన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఈవిఎం యంత్రాల డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, రిసెప్షన్ కేంద్రం నుంచి కౌంటింగ్ స్ట్రాంగ్ రూమ్ కు పోలింగ్ సామాగ్రి తరలించేందుకు ప్రణాళిక బద్ధంగా కట్టుదిట్టమైన భద్రతతో ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించేందుకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని, క్రిటికల్, వల్నరబుల్ పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్, సీసీ కేమేరాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎన్నికలలో ప్రలోభాలు జరగకుండా కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేశామని, స్టాటిక్ సర్వే లెన్స్, ఫ్లైయింగ్ స్క్వాడ్, అకౌంటింగ్, వీడియో సర్వేలెన్స్, వీడియో వ్యూయింగ్ బృందాలు పకడ్బందీగా విధులు నిర్వహిస్తున్నాయని, 1950 టోల్ ఫ్రీ నెంబర్, సి విజల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని అన్నారు. ఎన్నికల అభ్యర్థుల ప్రచార ఖర్చుల వివరాలు పకడ్బందీగా నమోదు చేస్తున్నామని అన్నారు. మైక్రో అబ్జర్వర్లకు అవసరమైన శిక్షణ అందిస్తున్నామని అన్నారు. గతం కంటే పోలింగ్ శాతం పెరిగేలా ఓటర్ అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేస్తున్నామని, ఓటింగ్ లో ప్రతి వర్గానికి చెందిన ప్రజలు పాల్గొనే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, పరిశ్రమలు, విద్యాసంస్థలు, వాణిజ్య సంస్థలు, వివిధ సంఘాలతో ఓటింగ్ ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పిస్తున్నామని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, జెడ్పి సిఇఓ వినోద్, డిఆర్డీఓ సన్యాసయ్య, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, రెవెన్యూ డివిజన్ అధికారులు రాజేందర్, మధు, కలెక్టరేట్ ఏవో అరుణ, ఎన్నికల తహసిల్దార్ రాంబాబు, అధికారులు, పాల్గొన్నారు.



# రఘునాథపాలెంలో కేంద్ర పోలీసు బలగాలతో ఫ్లాగ్ మార్చ్ : అడిషనల్ డీసీపీ లా&ఆర్డర్

**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్..**
శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు, ప్రజల భద్రతకు భరోసా కల్పించేలా ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు అడిషనల్ డీసీపీ లా%డ%ఆర్డర్ ప్రసాద్ రావు తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణ లక్ష్యంగా స్థానిక పోలీసు, కేంద్ర పోలీసు బలగాలతో రఘునాథపాలెం గ్రామంలో బుధవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ...లోకసభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు సాగేలా అవసరమైన ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటికే నాకా బందీ నిర్వహించిన పోలీసులు.. కీలక పాయింట్లపై నిఘా పెట్టి తనిఖీలు ముమ్మరం చేస్తున్నారని అన్నారు. ముందస్తు ప్రణాళికతో క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో కట్టుదిట్టమైన బందోబస్తుకు అవసరమైన సన్నాహాలు చేపట్టినట్లు తెలిపారు. అందులో భాగంగానే కమిషనరేట్ వ్యాప్తంగా సెంట్రల్ పోలీస్ ఫోర్స్, స్థానిక పోలీసు సిబ్బంది కలిసి అనేక ప్రాంతాల్లో వీధుల్లో తిరుగుతూ.. ప్రజల భద్రతకు భరోసా కల్పిస్తూనే..ఎన్నికలను ప్రశాంతయుతంగా నిర్వహించేందుకు ప్రజలందరూ సహకరించాలని, అసాంఘిక శక్తులకు సహకరించ వద్దని కోరుతున్నామని అన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా నచ్చిన వ్యక్తికి, ఓటువేసే ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించేందుకు పోలీస్ యంత్రాంగం పటిష్టమైన చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించడం ప్రశాంత వాతావరణాన్ని భంగం కలిగించే నేరచరితులను బైండోవర్ చేస్తున్నామని తెలిపారు. అక్రమ మధ్యం, నగదు, కానుకల రవాణాను చెక్ పెట్టేందుకు చెక్ పోస్టుల ద్వారా నియంత్రించే చర్యలు చేపట్టినట్లు తెలిపారు. నిర్భయంగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేందుకు వీలుగా పోలీస్ పెట్రోలింగ్ వాహనాలు ,బ్లూకోల్ట్ బృందాలు నిరంతరం ప్రజలకు అందుబాటులో వుంటూ విధులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏసీపీ రమణమూర్తి, సిఐలు శ్రీహరి, భానుప్రకాశ్, ఉదయ్ కుమార్ రమేష్ ,సిబ్బంది పాల్గొన్నారు.





# ఎర్రుపాలెం లో బిజెపి భారీ రోడ్ షో





**భారీగా హాజరైన బీజేపీ పార్టీ, ఎమ్మార్పీఎస్ శ్రేణులు, మహిళలు**

**కాంగ్రెస్ మోసపు మాటలు నమ్మకండి: బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు**

**మోడీ ప్రధాని కావాలంటే ఇక్కడ బిజెపికి ఓటు వేయాలి: మాజీ మంత్రి విజయ రామారావు**

**ఏకలవ్య ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు: నేతలు**

**అందుకే బిజెపికి మద్దతు: ఎమ్మార్పీఎస్ నేతలు**

**దళిత వాడ కు వచ్చిన పార్లమెంట్ అభ్యర్థి వినోద్ రావు**

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్:**

అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకున్నారని, పార్లమెంట్ ఎన్నికల్లో మోసపు మాటలు చెప్పేందుకు వచ్చారని వారిని నిలదీయాలని బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు అన్నారు . మధిర నియోజకవర్గంలోని ఎర్రుపాలెంలో బుధవారం బీజేపీ పార్టీ నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మార్పీఎస్, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ అభ్యర్థికి స్థానికుల నుంచి ఘన స్వాగతం లభించింది. ఏకలవ్య ఫౌండేషన్ ద్వారా తాండ్ర వినోద రావు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు నేతలు తెలిపారు. రోడ్ షో సందర్భంగా నిర్వహించిన సభలో పార్టీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు మాట్లాడారు. మండుటెండలో సైతం మీరు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారని చెప్పారు. ప్రజలను నీడలో పెట్టి ఎండలో కష్టపడేవాడు నిజమైన నాయకుడని, నరేంద్ర మోడీ ఎండనక, వాననక ఢిల్లీలో కష్టపడుతున్నారని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారు , మళ్ళీ కొత్త అబద్దాలతో ముందుకు వస్తున్నారని తస్మాత్ జాగ్రత్త అని ఆయన అప్రమత్తం చేశారు. మాయమాటలు చెప్పే వారికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఇక్కడ మన ప్రశాంతంగా ఉన్నామంటే నరేంద్ర మోడీ మతసామరస్యం దేశ సరిహద్దు భద్రత కోసం కృషి చేస్తున్నారన్నారు. ఖమ్మం ఏం పాపం చేసింది 10 ఏళ్ల నుంచి అభివృద్ధి లేదు, పరిశ్రమలు లేవు, వ్యవసాయం లేదు ఐటీ రంగం ఇతర ఉపాధి అవకాశాలు కూడా లేవన్నారు. గ్యారంటీలు అయిపోయినాయి, రిజర్వేషన్ రద్దని కొత్త డ్రామాకు తెరలేపి దొంగ వీడియోలు తయారు చేస్తున్నారని మండిపడ్డారు. కరోనా సమయంలో రేషన్ బియ్యం అందజేసింది మోడీ ప్రభుత్వమే అని తెలిపారు. ఢిల్లీ పంపించండి ఖమ్మం సమగ్ర అభివృద్ధికి పాటుపడదామన్నారు . కమలం పువ్వుకు గుర్తు ఓటు వేసి గెలిపించాలని కోరారు. మాజీ మంత్రి విజయ రామారావు మాట్లాడుతూ మోడీ ప్రధాని కావాలంటే ఇక్కడ బిజెపికి ఓటు వేయాలని కోరారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కూరపాటి సునీల్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేస్తామని అనేక పార్టీలు మోసం చేశాయని బిజెపి మాత్రం మోడీ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేసి వర్గీకరణ దిశగా అడుగులు వేస్తుందని అందుకే పార్టీకి ఎటువంటి షరతులు లేకుండా మద్దతిస్తున్నామని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికలవేళ మోడీ ప్రభుత్వం రిజర్వేషన్ రద్దు అనే అంశం ప్రత్యర్థులు కుట్రని విమర్శించారు.

ఈ కార్యక్రమంలో పార్టీ మధిర నియోజకవర్గం కన్వీనర్ ఏలూరు నాగేశ్వరావు, అసెంబ్లీ ఇంచార్జ్ దేవర కోటేశ్వరరావు, ఎర్రుపాలెం మండల అధ్యక్షుడు నూతక్కి నరసింహారావు, మధిర మండల అధ్యక్షుడు బాపట్ల రమేష్, సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ గరిడేపల్లి వేణు, ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు విజయ రాజు, జిల్లా బిజెపి కార్యదర్శి చిలువేరు సాంబశివరావు, అధికార ప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరరావు, ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి మాచర్ల క్రాంతి, నియోజకవర్గ ఇన్చార్జి కోట హనుమంతు, కార్యదర్శి తాటికొండ రామారావు, జిల్లా కార్యదర్శి బలవంతపు నరసింహారావు, ఎర్రుపాలెం మండల అధ్యక్షుడు మేకల వరయ్య, మధిర మండల అధ్యక్షుడు కొండూరి రాజేష్, ఎం ఎస్ పి మండల అధ్యక్షుడు గట్టి కొండ కిషోర్, బోనకల్ మండల అధ్యక్షుడు మందా అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## కార్మికులకు అండగా ఉంటాం మేడే కార్యక్రమాల్లో రఘురాం రెడ్డి

**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్**

బతుకు దెరువు, కుటుంబ పోషణ కోసం చెమటోడ్చి శ్రమిస్తున్న కార్మికుల%శీ%దరి కీ అండగా ఉంటామని కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘు రాం రెడ్డి అన్నారు. బుధవారం ఖమ్మం రూరల్ మండలం ఎదులాపురం లో సీపీఐ ఆధ్వర్యంలో ఏఐటీయూసీ, నగరంలోని గాంధీ చౌక్ లో ఐఎన్టీయూసీ జెండాల ఆవిష్కరణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘురా%శీ% రెడ్డి మాట్లాడుతూ..రక్షణ చట్టాలు కచ్చితంగా అమలయ్యేలా, పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు అందేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణ, సీనియర్ నాయకులు కొత్తా సీతారాములు, మద్దినేని స్వర్ణ కుమారి, ముదిరెడ్డీ నిరంజన్ రెడ్డి, ముస్తఫా, దీపక్ చౌదరి, కొప్పుల చంద్రశేఖర్ రావు తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మంజిల్లా మీద మోడీ ప్రత్యేక దృష్టి

**బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు**

**బీజేపీ కి మద్దతు తెలిపిన ఎమ్ ఆర్ పి ఎస్**

**జనజాతరాల కల్లూరు బీజేపీ రోడ్ షో**

**రోడ్ షో లో పాల్గొన్న మాజీ మంత్రి విజయరామరావు**

**కల్లూరు, సూర్య మేజర్ న్యూస్(మే01):**

తెలంగాణాలో గత పదేళ్లుగా నిర్లక్ష్యానికి గురైన ఖమ్మం జిల్లా మీద ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారని, వారి ద్వారా ఇక్కడి అభివృద్ధికి, ఉద్యోగాల కల్పనకు ఈ గడ్డ బిడ్డగా కృషిచేస్తానని ఖమ్మం పార్లమెంటు బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు అన్నారు. కల్లూరు లో బుధవారం సాయంత్రం జరిగిన రోడ్ షో లో మాట్లాడుతూ ప్రజా దీవెనలకోసం ప్రధాని మోదీ ఖమ్మం వస్తారని. యావత్ దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుంటే, ఇక్కడ సరైన ఎంపీ లేకపోవడం వల్ల ఈ ప్రాంతంలో ఒక్క ఫ్యాక్టరీగానీ, చెప్పుకోదగ్గ విద్యా సంస్థగానీ, వైద్యశాల గానీ రాలేదని అయన అన్నారు. “ఈ గడ్డ బిడ్డగా ఇక్కడి సమస్యలు తెలుసు.బైటి నుంచి వచ్చిన వాళ్లకు మన ఇబ్బందులు ఏమి తెలుస్తాయి? నాకో అవకాశం ఇస్తే అభివృద్ధి పథంలో ఖమ్మాన్నీ చేరుస్తానని అన్నారు. పిండి లేకపోయినా రొట్టెలు చేస్తానని కాంగ్రెస్ ఎచ్చులు చెప్పి అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిందని వినోద్ రావు ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణకు భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉందని మాదిగలకు ,మాదిగ ఉప కులాలకు న్యాయం చేసేందుకు వర్గీకరణకు మద్దతు ఇచ్చామని మంద కృష్ణ మాదిగ పిలుపుమేరకు భారీ సంఖ్యలో రోడ్ షోలో పాల్గొన్న ఎంఆర్పీఎస్ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ పోరాటం 30 సంవత్సరాలుగా జరుగుతుందని, మాదిగ మాదిగ ఉప కులాల కు న్యాయం చేసేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కట్టుబడి ఉన్నారని ఈ సందర్భంగా అన్నారు. మాజీ మంత్రి విజయ రామారావు మాట్లాడుతూ ఖమ్మం బిజెపి అభ్యర్థి తాండ్ర వినోదరావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎమ్మార్పీఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు సునీల్ మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ పిలుపుమేరకు ఎస్సీ వర్గీకరణకు బిజెపి పార్టీ కట్టబడిందని ఆ పార్టీకి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సునీల్ మాదిగ, డివి మాదిగ, కల్లూరు మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు కంచపోగు సురేష్ బిజెపి నాయకులు గుండపనేని అనిల్, వ ు ల్లా ది బసవయ్య, చిన్న పుల్లారావు, కృష్ణ ,వేల్పుల యశోద రావు, మాడుగుల చిన్నకృష్ణ, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.









# సింగిల్ 'క్వీండ్' .. లిఖిత

**-క్రీడల్లో ప్రతిభ చాటుకుంటున్న సబ్ ఇంజనీర్**
**-డిపార్ట్‌మెంట్‌తోపాటు జాతీయస్థాయి క్రీడల్లో రాణింపు**
**-రన్నింగ్, లాంగ్‌జంప్, క్యారమ్స్, టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్‌లో పతకాలు**
**-ఈ ఏడాది ఓవరాల్ చాంపియన్‌గా నిలిచిన ఉద్యోగిని**



లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్ )- చిన్నప్పటి నుంచి ఆమెకు క్రీడలంటే మక్కువ. ఒకవైపు చదువుకుంటూనే క్రీడల్లో రాణించింది. దీంతో అటు చదువు పూర్తి చేసి ఉద్యోగం సాధించడంతోపాటు క్రీడల్లోనూ ప్రతిభను చాటుకుంటోంది. ప్రస్తుతం లక్ష్మీదేవిపల్లిలోని జిల్లా విద్యుత్‌శాఖ ఎస్‌ఈ కార్యాలయంలో సబ్‌ఇంజనీర్‌గా పనిచేస్తున్న పసికంటి లిఖిత సింగిల్‌గా ఆడే పలు క్రీడల్లో పతకాలను సాధించింది. ఆమె ప్రతిభను పలువురు మెచ్చుకుంటున్నారు.

**-కుటుంబ ప్రోత్సాహంతో..**

లిఖితతోపాటు మరో ఇద్దరు ఆడపిల్లలున్నారు. లిఖిత తల్లిదండ్రులతోపాటు అమ్మమ్మ, తాతయ్యలు చిన్నప్పటి నుంచి ప్రోత్సాహం అందించడంతో ఆమెకు ఇష్టమైన క్రీడల్లో రాణించడం ప్రారంభించింది. చదువును నిర్లక్ష్యం చేయకుండా అభ్యసిస్తూనే పాఠశాల స్థాయి క్రీడల్లోనూ పాల్గొంటూ వచ్చింది. లిఖిత పెద్ద కూతురు కాగా.. ఆ తర్వాత ఇద్దరు కవలలు. వీరు కూడా చదువులో మంచి ప్రతిభను చూపిస్తూ ఉద్యోగాలు సంపాదించుకున్నారు. ఇక లిఖిత విద్యాభ్యాసం పూర్తి చేసిన అనంతరం మొదటి ఉద్యోగ పరీక్షలోనే ఉత్తీర్ణత సాధించి 2017లో విద్యుత్‌శాఖలో సబ్ ఇంజనీర్‌గా విధుల్లో చేరింది.

**-క్రీడల్లో ప్రతిభ..**

ఉద్యోగంలో చేరిన అనంతరం కూడా తనకు ఇష్టమైన క్రీడలను ఆమె వదలలేదు. వీలైనప్పుడల్లా అన్ని క్రీడల్లో ప్రాక్టీస్ చేయ సాగింది. సాయంత్రం, సెలవు రోజుల్లో ఆయా క్రీడలను ప్రాక్టీస్ చేస్తూ వస్తోంది. ఈమె ప్రతిభను గుర్తించిన ఉన్నతోద్యోగులు డిపార్ట్‌మెంట్‌స్థాయిలో నిర్వహించే క్రీడలకు ఆమెను పంపించారు. దీంతో ఆ క్రీడలతోపాటు జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయిలో నిర్వహించే పోటీల్లోనూ ప్రతిభ చూపుతూ అనేక పతకాలను సాధించింది.

**-సింగిల్‌గా ఆడే అన్ని గేమ్‌ల్లోనూ..**

సింగిల్‌గా ఆడే అన్ని గేమ్‌ల్లోనూ లిఖిత మంచిగా రాణించడం విశేషం. రన్నింగ్, టేబుల్‌టెన్నిస్, లాంగ్‌జంప్, హైజంప్, క్యారమ్స్,బ్యాడ్మింటన్, చెస్ వంటి గేమ్స్‌లో మంచి ఆటతీరును కనపరుస్తూ వస్తోంది. శారీరకంగా శ్రమించే క్రీడలతోపాటు మెదడుకు పదును పెట్టే క్రీడల్లోనూ తన ప్రతిభను చాటుకుంటూ తనకు ఎదురులేదని చాటుకుంది. ఇప్పటికీ శరీరాన్ని దృఢంగా ఉంచుకోవడం కోసం వ్యాయామాలు చేయడంతోపాటు డైటింగ్ పాటిస్తుంటుంది. ఇక క్యారమ్స్, చెస్ వంటివి ఆడుతూ ఎప్పటికప్పుడు మెదడును ఫ్రెష్‌గా ఉంచుకుంటుంది.

**-సాధించిన పతకాలివే..**





లిఖిత గత కొన్నేళ్లుగా అనేక పతకాలను సాధించింది. వీటిలో కొన్ని 2014లో నిర్వహించి రన్నింగ్ స్టేట్‌మీట్‌లో మొదటి స్థానంలో నిలిచింది, 2016-17లో నిర్వహంచిన లాంగ్‌జంప్ జిల్లాస్థాయి పోటీల్లో మొదటి స్థానం సంపాదించింది. 2017-18లో కరీంనగర్‌లో నిర్వహించిన లాంగ్‌జంప్ స్టేట్‌మీట్‌లో మొదటి బహుమతి పొందింది. అదే ఏడాదిలో నిర్వహించిన స్టేట్‌మీట్‌లో బ్యాడ్మింటన్ సింగిల్స్‌లో, టేబుల్ టెన్నిస్‌లో మొదటి స్థానం సాధించింది. 2019లో నిర్వహించిన స్టేట్‌మీట్‌లో లాంగ్‌జంప్‌లో మొదటి బహుమతి పొంది ప్రతిభను చాటింది. ఈ ఏడాది మార్చిలో నిర్వహించిన శాఖాపరమైన రాష్ట్రస్థాయి టోర్నమెంట్‌లో ఓవరాల్ చాంపియన్ షిప్‌ను సాధించింది. అలాగే రన్నింగ్‌లో ఫస్ట్ ప్రైజ్, లాంగ్‌జంప్‌లో సెకండ్, క్యారమ్స్‌లో ద్వితీయస్థానం సాధించింది.

**-ప్రతిభను చాటుకునేందుకే..లిఖిత, సబ్ ఇంజనీర్, జిల్లా విద్యుత్‌శాఖ**

సింగిల్‌గా ఆడే ఆటలంటే నాకు చాలా ఇష్టం. గెలుపోటములకు బాధ్యత మనదే ఉంటంది. అలాగే టీమ్ గేమ్స్, డబుల్స్ అయితే మరొకరితో కలిసి సమన్వయం చేసుకోవాలి. అలా ఎవరిలో లోపం ఉన్నా.. ప్రతిభ ఉన్న మరోక్రీడాకారిణికి ఇబ్బంది అవుతుంది. అటువంటివి ఉండకూడదనే నాకు నేనుగా సింగిల్ గేమ్స్‌ను ఎంచుకున్నాను. వీటిల్లో రాణించడం ఆనందంగా ఉంది. శాఖాపరంగా కూడా ఉన్నతాధికారులు మంచి ప్రోత్సాహం అందిస్తున్నారు. మా అమ్మ,నాన్నలతోపాటు అమ్మమ్మ, తాతయ్యలు ఇచ్చిన ప్రోత్సాహంతోనే ఈ స్థాయికి వచ్చాను. త్వరలో జరిగే నేషనల్ మీట్‌లోనూ ప్రతిభను చాటేందుకు శ్రమిస్తున్నాను.

## మీ వాడిని ఆశీర్వదించండి

**- ఈ గడ్డ వాసనలో పెరిగిన వాడిని**
**-ఇక్కడే చదువుకున్నా**
**- ఈ ప్రాంత ప్రజలతో విడదీయలేని అనుబంధం ఉంది**
**- కొత్తగూడెం అభివృద్ధిలో తన ముద్ర పుష్కలం**
**- భద్రాచలం - కొవ్వూరు రైల్వే లైన్ కోసం 120 లేఖలు రాశా**
**- పార్లమెంట్ ను స్తంభింప జేశా**
**-జిల్లా గొంతుకనై పార్లమెంట్‌లో గళమెత్తా**
**-కార్మిక, శ్రామిక వర్గానికి నామ నాగేశ్వరరావు మేడే శుభాకాంక్షలు**
**-కొత్తగూడెం ప్రకాశం, ప్రగతి మైదానం , సెంట్రల్ పార్క్ లో వాకర్స్ ను కలిసి ఎన్నికల ప్రచారం నిర్మాహించిన బీఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు**









కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) - బిఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరావు బుధవారం ఉదయం కొత్తగూడెం ప్రకాశం స్టేడియం గ్రౌండ్, ప్రగతి మైదానం, సెంట్రల్ పార్క్ లో మేడే సందర్భంగా కార్మిక, శ్రామిక వర్గానికి మేడే దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి, వాకర్స్ ను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించి, ఓట్లు అభ్యర్ధించారు. ఈ సందర్భంగా గ్రౌండ్ లో వాకింగ్ కోసం వచ్చిన ప్రతి ఒక్కరిని వ్యక్తి గతంగా కలిసి తన కారు గుర్తు పై ఓటు వేసిఅత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.తాను రాజకీయాల్లోకి రాకముందు పాల్వంచ కేటీపీఎస్ లో పనిచేసిన రోజులను, ఆనాడు కార్మికుల తో, తోటి ఉద్యోగులతో కలిసి మెలిసి ఉన్న పరిస్థితులను అవగతం చేసుకుని, గతస్మృతులను వారితో పంచుకున్నారు .ఖమ్మం జిల్లా ప్రజలు రెండుసార్లు తనను ఆశీర్వదించి మంచి మెజార్టీ తో గెలిపించి పార్లమెంటుకు పంపిస్తే పార్లమెంట్ సాక్షిగా ఖమ్మం జిల్లా గొంతుకను వినిపించానని ,తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు, జిల్లా జిల్లా సమస్యలపై పార్లమెంట్లో ప్రస్తావించి సాధించానని చెప్పారు రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు, పెండింగ్ విభజన సమస్యలపై గళమెత్తా నని చెప్పారు. పార్లమెంటులో రాష్ట్రం నుంచి ఉన్న బిజెపి , కాంగ్రెస్ సభ్యులు ఏనాడు రాష్ట్ర ప్రయోజనాల గురించి మాట్లాడలేదని చెప్పారు .కనీసం తాను సాగిస్తున్న పోరాటానికి కూడా సహకరించ లేదని తెలిపారు. ఎంపీలందరూ లో తాను అత్యధిక రోజులు పార్లమెంటు హాజరై అందరికంటే ఎక్కువ సంఖ్యలో ప్రశ్నలు అడిగి ఉత్తమ పార్లమెంటేరియన్‌గా పుట్టిన జిల్లా ఖ్యాతిని దేశం నలుమూలల వ్యాపింప జేశానని తెలిపారు.తాను పార్లమెంట్‌లో ఉన్న ఎప్పుడు ఖమ్మం జిల్లా ప్రజల గురించే ఆలోచిస్తానని చెప్పారు.ఈ జిల్లా వాడినైన తనకు పాల్వంచ, కొత్తగూడెంతో ఎంతో అవినాభావ సంబంధం ఉందని, ఈ ప్రాంతంలోనే తాను చదువుకున్నానని చెప్పారు. పాల్వంచలో టెన్త్ వరకు, కొత్తగూడెంలో ఇంటర్ చదివానని , ఇక్కడి ప్రజలతో తనకు అనుబంధం ఉందని చెప్పారు .తెలంగాణ ప్రయోజనాలు కాపాడగలిగే సత్తా ఒక్క బి ఆర్ ఎస్ ఎంపీలకు మాత్రమే ఉందని చెప్పారు .తెలంగాణ ప్రయోజనాలు నెరవేరాలి అన్న ఈ ప్రాంత సమస్యలు పరిష్కరిస్కారం కావాలన్నా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపించి కెసిఆర్ కు సంపూర్ణ మద్దతుగా నిలవాలని నామా నాగేశ్వరరావు కోరారు భద్రాచలం - కొవ్వూరు రైల్వే లైన్ కోసం పార్లమెంట్ సాక్షిగా ఎంతో పోరాటం చేశానని ,కేంద్ర ప్రభుత్వానికి ఈ విషయమై 120 లేఖలు రాసి కేంద్ర మంత్రులను కలిశానని, ధర్నాలు చేసి పార్లమెంట్ సాక్షిగా కేంద్రాన్ని నిలదీశానని గుర్తు చేశారు .అలాగే ఈ ప్రాంత అభివృద్ధి విషయంలో తన ముద్ర ఉందని చెప్పారు .జాతీయ రహదారి నిర్మాణం లోనూ ,నూతన కలెక్టరేట్ నిర్మాణం లోనూ ,సింగరేణి సమస్యల పరిష్కారంలో పెద్ద ఎత్తున పార్లమెంట్లో కేంద్రాన్ని నిలదీయడం జరిగిందని చెప్పారు. సింగరేణి సంస్థను కేంద్ర కబంధహస్తాల నుంచి కాపాడటం కోసం పార్ల మెంటును స్తంభింపజేసి పార్లమెంట్ లోని గాంధీ విగ్రహం వద్ద ధర్నా లు కూడా చేయడం జరిగిందని తెలిపారు. సింగరేణి సంస్థ ను ప్రైవేటు పరం కాకుండా కాపాడుకొని కార్మిక వర్గానికి న్యాయం చేయడం జరిగిందని తెలిపారు .కొత్తగూడెంలో మెడికల్ కాలేజీ విషయంలోనూ తన ముద్ర ఉందని నామా గుర్తు చేశారు. కొత్త జిల్లా అయిన కొత్తగూడెంలో నవోదయ విద్యాలయం కోసం అలుపెరగని పోరాటం చేశానని నామ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కాపు సీతామహా లక్ష్మీ, వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, పార్టీ రాష్ట్ర నాయకులు మోరే భాస్కర్, పార్టీ రూరల్ మండల అధ్యక్షుడు కొట్టు వెంకటేశ్వరరావు,విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు సంకు బాపన ప్రేమ్ దీప్, పాల్వంచ పట్టణ నాయకులు రమణమూర్తి నాయుడు, రేగడి మధు, జవహర్, సింధు తపస్వీ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటియుసి ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు

**- కార్మిక సమస్యలను ప్రశ్నించే గొంతుక ఎర్రజెండా**

**- కార్మిక చట్టాల పరిరక్షణ ఉద్యమ దినంగా 'మేడే' నిలవాలి**



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)- పక్షాన నిలబడి వారి హక్కు సాధనకై పాలకులను నిలదీసే బలమైన గొంతుక ఎర్ర జెండా అని, ఎర్ర జెండా ఎంత బలపడితే పేదలకు, శ్రామిక వర్గానికి సరైన న్యాయం జరుగుతుందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యునియన్ బ్రాంచ్ కార్యదర్శి యండి నజీర్ అహ్మద్, జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, పట్టణ కార్యదర్శి బందం నాగయ్య పునరుద్ఘాటించారు. మేడే ఉత్సవాలను సిపిఐ, ఏఐటీయూసీ కార్యాలయంలో, గనులపై జెకెఓసి, కాటా, సివిల్ డిపార్ట్మెంట్ ,ఎస్, పీసీ, హస్పిటల్ ,24 ఏరియా ,టిఎస్ ఆర్టీసీ ఇల్లందు బస్సు డిపో ,మార్కెట్ యార్డ్ ,జిసిసి గోడౌన్ ,వార్షికోత్సవాల స్థూపం తదితర ప్రాంతాల్లో ఎర్ర జెండా లను ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడారు. 1986లో అమెరికాలోని చికాగో నగరంలో ఎనిమిది గంటల పనివిధానంకోసం జరిగిన సమ్మె ఉద్యమంలో పాలకులు, యాజమాన్యం జరిపిన కాల్పుల్లో మరణించిన కార్మికుల రక్తంతో తడిసిందే ఈ ఎర్రజెండా అని పేర్కొన్నారు. వారి అమరత్వంతోనే ఎనిమిది గంటల పనివిధానంతోపాటు అనేక కార్మిక చట్టాలు, హక్కులు ఏర్పడ్డాయని, చికాగో అమరుల స్ఫూర్తితో భారతదేశంతోపాటు ప్రపంచ వ్యాప్తంగా జరిగిన ఉద్యమాలకు ఏలికలు దిగిరాక తప్పలేదన్నారు. బ్రిటీష్ రాజ్యంలో, ఆ తర్వాత స్వతంత్ర భారతంలో పాలకులతో పోరాడి, త్యాగాలు చేసి సాధించుకున్న కార్మికుల హక్కులను ఏకమొత్తంగా బిజెపి ప్రభుత్వం రద్దు చేస్తోందని, మేడే స్ఫూర్తిగా సాధించుకున్న ఎనిమిది గంటల పనిదినాన్ని, యూనియన్లు ఏర్పాటు చేసుకునే హక్కును, సమ్మె చేసే హక్కును కూడా హరించి యాజమాన్యాలకు కార్మికుల శక్తిని దోచిపెట్టే కుట్రలకు పాల్పడుతోందన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం చట్టసభల్లో ఉన్న మందబలంతో కార్మిక, ఉద్యోగ, ప్రజా, రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువస్తూ గోసపెడుతోందని, పోరాడి సాధించుకున్న 44 చట్టాలను యజమానులకు అనుకూలంగా నాలుగు కోడులుగా మార్పు చేసిందని అన్నారు. మోసపూరిత కుట్రలు, కుతంత్రాలతో మోడీ ప్రభుత్వం పాలన సాగిస్తోందని, లాభాల్లో నడుస్తున్న సింగరేణి గనులు, రవాణా, టెలికాం, రైల్వే, బ్యాంకులు, ఎల్ఐసి, రక్షణ రంగం, ఇస్రో లాంటి తదితర ప్రభుత్వరంగ సంస్థలను కూడా ఆదాని, అంబానీ లాంటి పెట్టుబడిదారులకు అప్పణంగా కారు చౌకగా బంగారు పళ్ళెంలో పెట్టి అందిస్తున్నారని విమర్శించారు. ప్రజలకోసం కాకుండా ఆర్థిక బకాసురులకు, ఆర్థిక నేరగాళ్ళగా మోడీ ప్రభుత్వం కొమ్ముకాస్తోందని విమర్శించారు. దేశ సంపద, కార్మిక చట్టాల పరిరక్షణ ఉద్యమ దినంగా దేశ వ్యాప్తంగా మేడేను జరుపుకుంటున్నాము అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్, బ్రాంచ్ సహాయ కార్యదర్శి గడదాసు నాగేశ్వరరావు, టిఎస్ఆర్టీసి ఎంప్లాయిస్ యునియన్ కార్యదర్శి అప్పారావు, టాగూర్, అక్కమ్మ,బ్రాంచి ఆర్గనైజింగ్ కార్యదర్శి కొరిమి సుందర్, సిపిఐ మండల కార్యదర్శి ఉడుత ఐలయ్య,ఫిట్ కార్యదర్శులు సంజీవ చారి, నూనె శ్రీనివాస్, అనీత,23 వ వార్డు కౌన్సిలర్ కుమ్మరి రవీందర్, హమాలి వర్కర్స్ యునియన్ నాయకులు చౌడపొయిన రామ్మూర్తి,బొల్లేద్దుల శ్రీనివాస్, హూసేన్, చాట్లగణపతి, బొల్లి కోమరయ్య, జంగంపల్లి మోజెస్ ,సూరి బాబు,గాలీబ్ సాహెబ్,తిరుపతి, చాంద్ పాషా, బొప్పశెట్టి సత్యనారాయణ, నెల్లి కొమరయ్య, షెక్ వలి,రవిశంకర్, కామరాజు, గౌతమ్ కుమార్, సురేష్ బాబు, పాపారావు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి

**- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ**



చంద్రుగొండ, సూర్య (మేజర్‌న్యూస్) - కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎస్కే.ఉమర్ డిమాండ్ చేశారు. బుధవారం మేడేను పునస్కరించుకొని మండల పరిధిలోని కర్షల బోర్డు, వంక నెంబర్, బాల్య తండా, బెండలపాడు, గ్రామాల్లో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులతో కలిసి కార్మికుల జెండా ఎర్రజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతూ పని భారం మోపుతున్నారు అన్నారు. అలాగే గిరిజనులు ఎస్సీలు ఎస్టీలపై దాడులు పెరిగిపోయాయన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను పకడ్బందీగా అమలు చేసి ఎనిమిది గంటల పని దినాన్ని కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వరికుటి వెంకట్రావు, బాదావత్ బాలు, వసరం, ముత్యాలు, బానోతు బాలు, తేజావత్ బీముడు, తదితరులు పాల్గొన్నారు.

# మండల టాపర్ ను సన్మానించిన ముస్లిం మత పెద్దలు



చంద్రుగొండ, సూర్య (మేజర్‌న్యూస్) - పదవ తరగతి ఫలితాల్లో చంద్రుగొండ మండలంలోనే 9.5 తో మొదటి స్థానంలో నిలిచిన మహమ్మద్ ఆఫియాను బుధవారం జమాతే ఇస్లామీయా హిందూ, మండల మైనార్టీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆఫీయాకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులు విద్యలో మంచిగా రానిచ్చి మంచి ప్రయోజకులు కావాలన్నారు. మీ ప్రతిభతో ఊరికి, తల్లిదండ్రులకు, చదువులు చెప్పిన ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలన్నారు. నిరుపేద కుటుంబంలో పుట్టినప్పటికీ చదువుల్లో మంచిగా రానిచ్చి 10వ తరగతిలో 9.5 మార్కులు సాధించడం అభినందించదగ్గ విషయమన్నారు. ఇదే స్ఫూర్తితో ముందుకు సాగి పై చదువుల్లో కూడా ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జమాతే ఇస్లామియా హిందూ బాధ్యులు మౌలాలి, ఖాజా హుస్సేన్, వాహెదు, అష్రఫ్, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ నియోజకవర్గ కార్యదర్శి ఫజల్ బక్ష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అన్వర్, ఉపాధ్యక్షులు యాకూబ్, పార్టీ నాయకులు ఆసిఫ్, అజీజ్, సయీద్, జావేద్, రబ్బాని, రియాజ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మేడే వేడుకలు

బూర్గంపాడు. సూర్య( మేజర్ న్యూస్)- 138వ మేడే వేడుకలు పారిశ్రామిక ప్రాంతమైన సారపాకలో వాడవాడలా బుధవారం ఘనంగా నిర్వహించారు. సీపీఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సీపీఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు పతాకాన్ని ఆవిష్కరించి కార్మిక, కర్షకుల సమస్యలపై నిత్యం పోరాడే పార్టీ సీపీఎం ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందన్నారు. దేశాన్ని పాలిస్తున్న మతోన్మాద, ప్రజావ్యతిరేక బీజేపీ నేడు పోరాడి సాధించుకున్న 44 కార్మిక హక్కులను నాలుగు లేబర్కోడ్లుగా మార్చిందని, రాబోయే ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి ప్రజలు, కార్మికులు ఏకమై తగిన బుద్ధిచెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు, హమాలీలు, కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు బయ్యా రాము, బర్ల తిరుపతమ్మ, మల్లికంటి వెంకటేశ్వర్లు, రాయల వెంకటేశ్వర్లు పాపినేని సరోజిని, శ్యామల, అజయ్కుమార్, అప్పారావు, పాషా, బత్తుల గోపాలరావు, మర్రి వెంకటరెడ్డి, ధర్మ, రోశమ్మ, దమయంతి, రమణయ్య, వెంకటరెడ్డి, పండు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా సారపాక ఐటీసీ గేటు వద్ద శ్రామికశక్తి, టీఎన్టీయూసీ, ఐఎన్టీయూసీ, సీఐటీయూ, అనుబంధ ట్రేడ్ యూనియన్ ఇఫ్టూల ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా యూనియన్ల అధ్యక్షులు, నాయకులు, కార్మికులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



# భావ ప్రకటనా స్వేచ్ఛపై దాడి సరికాదు- టిపిటిఎఫ్



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) - భారత రాజ్యాంగం ద్వారా సంక్రమించిన భావ ప్రకటనా స్వేచ్ఛ పై మతోన్మాద పాసిస్టు అల్లరి మూకలదాడి సరికాదని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టి పి టి ఎఫ్) అధికార మాసపత్రిక ఉపాధ్యాయదర్శిని సంపాదకవర్గ సభ్యులు మునిగడప రామాచారి అన్నారు. స్థానిక టి పి టి ఎఫ్ కార్యాలయంలోజరిగిన జిల్లా కమిటీ సమావేశంలో మునిగడప రామాచారి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ....గత నెల 28 వ తారీఖున కాకతీయ యూనివర్సిటీ సెనేట్ హాల్లో "లౌకిక విలువలు - సాహిత్యం" ప్రధానఎజెండాగా సెక్యులర్ రైటర్స్ ఫోరం "సమూహ" ఆధ్వర్యంలో జరిగిన సదస్సుకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నకవులు, రచయితలు, కళాకారులు పెద్ద సంఖ్యలో హాజరైన సదస్సులోకి అనుమతి లేకుండా మతోన్మాదపాసిస్టు అల్లరి మూకలు ప్రవేశించి ప్రముఖ కవులు డాక్టర్ పసునూరి రవీందర్, మెర్సీ మార్గరేట్, నరేష్కుమార్ సూఫీలను లక్ష్యంగా చేసుకొని భౌతిక దాడులకు పాల్పడడం, హాజరైన కవులు కళాకారులురచయితలను దుర్భాషలాడటం లాంటి పాసిస్టు విధానాలను తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లాశాఖ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు . అల్లరి మూకలపై చట్టపరమైన చర్యలు తీసుకొని, రాజ్యాంగంకల్పించిన భావ ప్రకటన స్వేచ్ఛను ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని వారు సంబంధిత ప్రభుత్వఅధికారులను కోరారు. ఈ సందర్భంగా కార్మికులకు సమావేశం మే డే శు భాకాంక్షలు తెలియ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బుటారి రాజు, గుగులోత్ హరిలాల్, రాష్ట్ర కౌన్సిలర్లుబి.ప్రసాదరావు, కె. మాధవరెడ్డి జిల్లా కమిటీ సభ్యులు జె, రాంబాబు, బి.రమేష్, పి. గంగరాజు ఎస్. కృష్ణబాబు, బి.బాలు, కె.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ సంఘం ఆధ్వర్యంలో మేడే వేడుకలు

బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) -మండల కేంద్రంలో మేడే వేడుకలను కార్మిక నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు. భారతి భవన్ లో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మిక జెండాను ఆ సంఘం అధ్యక్షులు ప్రభాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చికాగోలో కార్మికులు 8 గంటల పనివేళల కోసం పోరాడి తమ హక్కులు సాధించుకున్నారని, ఆ పోరాట వారసత్వాన్ని కొనసాగిస్తూ ప్రపంచ కార్మికులారా ఏకంకండి అనే నినాదంతో కార్మిక దినోత్సవం మేడే జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాము, ముఖ్యసలహాదారులు నాగమురళి, వెంకటేశ్వర్లు, రాంబాబు, ఉపాధ్యక్షులు రామకృష్ణతో పాటు కార్మికసంఘ సభ్యులు కృష్ణ, ఏసు, వెంకన్న, బండ్ల కృష్ణ, సాయికుమార్, లక్ష్మణ్, రమణ, శ్రీను, కృష్ణ, ముత్యాలు పాల్గొన్నారు.



# కొత్తగూడెంలో అరుణ పతాక రెపరెప..

- సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా 'మేడే'
- శ్రామికుడి గొంతుక 'ఎర్రజెండా'
- మేడే స్ఫూర్తితో కార్పోరేట్, మతతత్వ శక్తులపై పోరాడాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా









కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్) - ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే పర్వదినాన్ని పురస్కరించుకొని కార్మికుల అడ్డాలు, కాలనీల్లో సిపిఐ, ఏఐటియుసి జెండాలు రెపరెపలాడాయి. మేడే ఔన్నత్యాన్ని చాటిచెపుతూ కార్మికులు, కర్షకులు ప్రదర్శనలు నిర్వహించారు. మేడే సందర్భంగా బుధవారం ఆటో కార్మికులు, భవన నిర్మాణ, హమాలీ కార్మికుల అడ్డాలు, పంచాయతీ కార్యాలయాలు, మున్సిపల్, ఆర్టీసి, కార్మిక వాడలు, బస్తీలు, కార్మిక క్షేత్రాలు, పార్టీ కార్యాలయాల్లో అరుణపతాకాన్ని ఎగురవేసి చికాగో అవరవీరులకు నివాళులర్పించారు, వారి త్యాగాలను స్మరించుకున్నారు. పోస్టాఫీస్, ఎంజి రోడ్డులో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా మాట్లాడుతూ 1886లో అమెరికాలోని చికాగో నగరంలో ఎనిమిది గంటల పనివిధానంకోసం జరిగిన సమ్మె సందర్భంగా పాలకులు, యాజమాన్యం జరిపిన కాల్పుల్లో మరణించిన కార్మికుల రక్తంతో తడిసిందే ఈ ఎర్రజెండా అని పేర్కొన్నారు. వారి అమరత్వంతోనే 8 గంటల పనివిధానంతో పాటు అనేక కార్మిక చట్టాలు, హక్కులు ఏర్పడ్డాయని, చికాగో అమరుల స్ఫూర్తితో భారతదేశంతోపాటు ప్రపంచ వ్యాప్తంగా జరిగిన ఉద్యమాలకు ఏలికలు దిగిరాక తప్పలేదన్నారు. బ్రిటీష్ రాజ్యంలో, ఆ తర్వాత స్వతంత్ర భారతంలో పాలకులతో పోరాడి, త్యాగాలు చేసి సాధించుకున్న కార్మికుల హక్కులను ఏకమొత్తంగా బిజెపి ప్రభుత్వం రద్దు చేసే కుట్రలకు పాల్పడిందని విమర్శించారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం చట్టసభల్లో ఉన్న మందబలంతో కార్మిక, ఉద్యోగ, ప్రజా, రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చిందని, లాభాల్లో నడుస్తున్న సింగరేణి గనులు, రవాణా, టెలికాం, రైల్వే, బ్యాంకులు, ఎలసి, రక్షణ రంగం, ఇస్రో లాంటి తదితర ప్రభుత్వరంగ సంస్థలను కూడా ఆదాని, అంబానీ లాంటి పెట్టుబడిదారులకు అప్పణంగా కట్టబెట్టిందని విమర్శించారు. ప్రజలకోసం కాకుండా ఆర్థిక బకాసురులకు, ఆర్థిక నేరగాళ్ళగా మోడీ ప్రభుత్వం కొమ్ముకాసిందని ఆరోపించారు. ఈ పరిస్థితిలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో పదేళ్ళ దోపిడి, మతోన్మాద దాడులకు వ్యతిరేకంగా, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకునే లక్ష్యంతో బిజెపిని గద్దెదింపేందుకు ఓటును ఆయుధంగా మలుచుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాల్లో నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, దుర్గరాశి వెంకటేశ్వర్లు, నలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, గెద్దాడు నగేష్, భూక్య శ్రీనివాస్, కె.రత్నకుమారి, కౌన్సిలర్లు నేరెళ్ళ సమైక్య, బోయిన విజయ్కుమార్, పి.సత్యనారాయణచారి, తదితరులు పాల్గొన్నారు.

## నేడు కాంగ్రెస్ పార్టీలో చేరనున్న గోపాల్‌రావు

- 4వేల మందితో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చేరికలు
- రాష్ట్ర మంత్రి పొంగులేటి సమక్షంలో పార్టీలో చేరనున్న ఊకంటి



చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) - రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అనుచరుడిగా కొనసాగిన సీనియర్ నాయకులు ఊకంటి గోపాల్‌రావు మంత్రి సమక్షంలో ఈ నెల 2వ తేదీన కాంగ్రెస్‌లో చేరనున్నారు. మంత్రి పొంగులేటి సూచనల మేరకే గోపాల్‌రావు తన అనుచరులుగా ఉన్న సుమారు 4 వేల మందితో పార్టీ చేరుతున్నారు. అయితే గోపాల్‌రావు రాజకీయంగా తనకంటూ ఓ ముద్ర వేసుకోవడంతో పాటు వేలాంది మంది అన్యూవాయులతో విద్యానగర్ కాలనీలోని ఈకె విద్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీలో చేరే వేదిక కానుంది. మంత్రి పొంగులేటితో పాటు ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రామసహాయం రఘురామిరెడ్డితో పాటు ముఖ్యనాయకులు కూడా ఈకె విద్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని గోపాల్‌రావు ఆయన అనుచరులను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోనున్నారు. గోపాల్‌రావుకు రాజకీయంగా కొత్తగూడెం నియోజకవర్గంలో ఒక ప్రత్యేకస్తానం ఉంది. టిఆర్ఎస్ పార్టీలో కొనసాగిన ఆయన ఆ పార్టీకి అనుబంధంగా ఉన్న టిబిజికెఎస్ రాష్ట్ర కమిటీకి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కూడా పనిచేయడంతో ఆయనకు సింగరేణి కార్మికులతో కూడా అవినవబావ సంబంధం కలిగి ఉంది. 2014లో జరిగిన సాధారణ ఎన్నికల ద్వారా ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన నాటి నేటి వరకు రాజకీయాల్లోనే కొనసాగుతూ తనకు తోచిన విధంగా కార్యకర్తలకు అండగా నిలుస్తున్నారు. అయితే ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా గోపాల్‌రావు కొంతమేరకు తటస్థంగా ఉన్నప్పటికి ఆయనకు ముఖ్య అనుచరులుగా ఉన్న కొంతమంది ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తరపున పోటి చేసిన అభ్యర్థికి మద్దతు కూడా తెలిపారు. అయినప్పటికి గోపాల్‌రావు తటస్థంగానే కొనసాగుతున్నారు. ఖమ్మం పార్లమెంట్ పరిధిలో జరుగుతున్న ఎన్నికల పరిస్తితి కారణంగా అనేక మంది చోటమోట నాయకులతో పాటు ప్రజా ప్రతినిధులతో ఎవరికి వారు కాంగ్రెస్‌లో చేరుతున్నారు. అయినప్పటికి గోపాల్‌రావు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆహ్వానం మేరకు కాంగ్రెస్‌లో చేరుతున్నారు.

# మాజీ మంత్రి వనమా ఇంటికి వెళ్లిన మాజీ సిఎం కెసిఆర్

- రాఘవను భుజం తట్టి "గో హెడ్" అంటూ... హామీనిచ్చిన కెసిఆర్
- బిఆర్ఎస్‌లోకి రాఘవను ఆహ్వానించిన కెసిఆర్







పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) - అత్యంత ప్రతిష్టత్మకంగా రాష్ట్రంలో జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో బాగంగా బిఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ బుధవారం పాతపాల్వంచలో మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు ఇంటికి వెళ్లారు. దీంతో వనమా కుటుంబసభ్యులతో కెసిఆర్‌కు ఘనస్వాగతం పలికారు. వనమా వెంకటేశ్వరరావు ఆరోగ్య పరిస్తితిని అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలోనే వనమా ఇంట్లో ఇచ్చిన అతిధ్యన్ని కూడా స్వీకరించిన మాజీ సిఎం కెసిఆర్‌కు కుటుంబసభ్యులను పరిచయం చేశారు. ఈ నేపథ్యంలోనే వనమా తనయుడు వనమా రాఘవేందర్‌రావును మాజీ ముఖ్యమంత్రికి పరిచయం చేయడం జరిగింది. దీంతో కెసిఆర్ రాఘవేందర్ భుజం తట్టి గో హెడ్ అంటూ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. అయితే ఇప్పటి వరకు రాఘవేందర్‌రావుపై బిఆర్ఎస్ పార్టీలో ఉన్న సస్పెన్షన్‌ను ఎత్తివేసి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. వనమా ఇంటికి వెళ్లిన కెసిఆర్‌కు రాఘవేందర్‌రావు పుష్పగుచ్చాన్ని అందించి పార్టీ ఇచ్చిన ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తానని చెప్పినట్లు తెలుస్తోంది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు, రాజ్యసభ సభ్యులు సంతోష్, మహబూబాబాద్ ఎంపి అభ్యర్థి కవిత, ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, రాష్ట్ర నాయకులు ఆర్‌జెసి కృష్ణ, పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఉప్పల వెంకటరమణ, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, ఎంపిపిలు మడివి సరస్వతి, బాదావత్ శాంతి, భూక్యా సోనా, కౌన్సిలర్లు, ఎంపిటిసిలు, కో-ఆప్షన్ సభ్యులు, మాజీ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అబిమానులు పాల్గొన్నారు.

## కారు దిగి హస్తం గూటికి చేరిన ఎంపీటీసీ లంక విజయలక్ష్మి



చంద్రుగొండ, సూర్య (మేజర్‌న్యూస్) - బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు తిప్పనపల్లి ఎంపీటీసీ లంకా విజయలక్ష్మి బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బుధవారం రాష్ట్ర నాయకులు తాళ్లూరి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎంపీటీసీ లంక విజయలక్ష్మి, మాజీ వార్డు సభ్యులు, తన అనుచరులతో కలిసి రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ ఈ సందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ.. మండల పార్టీలో ఉన్న అంతర్గత విభేదాల వల్లే తాను పార్టీ మారాల్సి వచ్చిందన్నారు. తనని నమ్ముకున్న నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తుల, అభిప్రాయం మేరకు తాను కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. పార్టీలో చేరినవారు మాజీ వార్డు సభ్యులు వాసం కన్నమ్మ, బొల్లెపోగు నాగేష్, గ్రామస్తులు రామిశెట్టి శ్రీనివాసరావు, దుంప అర్జున్, సయ్యద్ హుస్సేన్, యతిరాజు, సిద్దయ్య, లంక మధు, ఉన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, లగడపాటి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం చేద్దాం..

**-పోరాటాలకు స్ఫూర్తి 'మేడే'..**
**-మేడే పోరాట స్ఫూర్తితో కార్మిక చట్టాలను కాపాడుకుంటాం-**

సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం.



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం చేద్దామని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం పిలుపునిచ్చారు. 138వ మే డే సందర్భంగా పాల్వంచ పట్టణ, మండల పరిధిలోని 20 సెంటర్లలో, ఏఐటియుసి అనుబంధ ప్రజాసంఘాలు కార్యాలయాల వద్ద అరుణ పతాకాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎనిమిది గంటల పని విధానం కోసం చికాగో నగరాన ఉవ్వెత్తున సాగైన పోరాటంలో ఎందరో కార్మికులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటం చేసారని అన్నారు. ఆనాటి పోరాటమే ఎనిమిది గంటల పని విధానంని, కార్మిక చట్టాలని, చికాగో అమరుల స్ఫూర్తితో నేటి పాలకుల పై పోరాటాలకు కార్మికలోకం సిద్ధంగా ఉండాలని ఆయన అన్నారు. కార్మిక వర్గానికి అనేక హామీలు గుప్పించిన అధికారంలోకి వచ్చినా కేంద్రంలోని బిజెపి సర్కార్ అధికారం చేపట్టిన తరవాత అనేక పోరాటాలుతో సాధించిన కార్మిక చట్టాలను సవరించి యాజమాన్యాలకు, కార్పొరేట్ సంస్థలకు, పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చేందుకు కుట్ర చేస్తోందని ఆరోపించారు. ఈ కుట్రలను కార్మిక వర్గం ఉద్యమాలతోనే తిప్పికొట్టి సంక్షేమ చట్టాలను పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతన చట్టం, పారిశ్రామిక చట్టాలను సవరణ చేయడంతోపాటు సంస్కరణలు పేరుతో ఉద్యోగులను, కార్మికులను తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారని, ప్రభుత్వాల దుశ్చర్యలను కార్మికువర్గ పోరాటంతో ఎదిరించి హక్కులను కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, ఏఐటియుసి పట్టణ అధ్యక్షుడు వీసంశెట్టి విశ్వేశ్వరరావు, కార్యదర్శి అన్నారపు వెంకటేశ్వర్లు, నరహరి నాగేశ్వరరావు, శనగరపు శ్రీనివాస్, ఇట్టి వెంకట్రావు, కోరే కృష్ణ, రాకేష్, మన్నెం వెంకన్న, ఎండి పాషా, గుండాల సృజన్, నారుపోగు రామయ్య, రమేష్, వెంకన్న, ఆదినారాయణ, సూరజ్, సత్యనారాయణ, మంజునాథ్, ఈసం రవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 138వ మే డే వేడుకలు



అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్)- మండలకేంద్రంలోని స్థానిక సిఐటియు కార్యాలయంలో 138వ మే డే వేడుకలు ఘనంగా బుధవారం నిర్వహించారు. మండలం నాయకులు మండపూడి సాంబశివం అధ్యక్షన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంవి నాగభూషణం పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం కార్మికులను ఉద్దేశించి నక్కనబోయిన వీరభద్రయ్య మాట్లాడుతూ మేడే ఆవశ్యకత పాలక ప్రభుత్వాలు శ్రమ దోపిడీ గురుసేస్తున్నాయని వారి హక్కులను కాలరాస్తున్నయని ఆయన దుయ్యబట్టారు. రాబోయే రోజులలో కార్మిక హక్కుల కోసం ఉద్యమ పోరాటాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హెవీ వాటర్ ప్లాంట్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ పోతురాజు శ్రీనివాస్, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు యు వెంకటేశ్వర్లు, రైతు సంఘం మండల అధ్యక్షులు పి సుధాకర్ రెడ్డి, పగడాల అశోక్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యులు దండి రాములు, శేషు, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి జాతర ప్రారంభం...

**-ఆలయానికి రాజు గొడుగులు వితరణ..**

అన్నపురెడ్డిపల్లి సూర్య (మేజర్ న్యూస్)- మండల కేంద్రంలోని బంజారాల ఆరాధ్య దైవం శ్రీ కంచు పెద్దమ్మ తల్లి జాతర మహోత్సవం శుక్రవారం అర్ధరాత్రి నుండి ప్రారంభమయ్యాయి. ఆలయ కమిటీ ఆలయ ప్రాంగణాన్ని మిరమిడ్లు గొలిపే విద్యుత్ కాంతులతో సుందరంగా ముస్తాబు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మంగళవారం అర్ధరాత్రి నుండి 5వ తేదీ ఆదివారం వరకు శ్రీశ్రీ కంచు పెద్దమ్మతల్లి జాతర మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించబడుతుందని, ప్రతిరోజు అమ్మవారు గ్రామ సేవ, ప్రత్యేక పూజలు, శనివారం సరువుల ఊరేగింపు, ఆదివారం ఉదయం అగ్నిగుండ ప్రవేశం, పెద్దమ్మ కళ్యాణం, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించబడుతుందని తెలిపారు. జాతర మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ సందర్భంగా ధారావత్ శ్రీనివాస్-వరలక్ష్మి దంపతులు సుమారు రూ 35 వేల విలువ గల వెండి రాజు గొడుగులను ఆలయానికి వితరణ చేశారు. రాజు గొడుగులను బుధవారం ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.

## ఘనంగా ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ జన్మ దినోత్సవ వేడుకలు.

ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)- ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ పుట్టినరోజు వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ దిండిగాల రాజేందర్ నాయకత్వంలో బి ఆర్ఎస్ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలను ఇల్లందులోఘనంగా నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంధాల సంస్థ మాజీ చైర్మన్ దిండిగల రాజేందర్ హరిప్రియ హర్సింగ్ నాయకులకు పూలమాలలు వేసి శాలువా కప్పి కేక్ తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు సిలివేరు సత్యనారాయణ , టిబిజికెఎస్ నాయకులు రంగనాథ్ , 11వ వార్డు, కౌన్సిలర్ జె కే శీను, బిఆర్ఎస్ పట్టణ కమిటీ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు పివి కృష్ణారావు ,అబ్దుల్ నబీ, పట్టణ కమిటీ ప్రచార కార్యదర్శి గిన్నారపు రాజేష్, రాచపల్లి శ్రీనివాస్ , పట్టణ కమిటీ నాయకులు చాంద్ పా ష ,మత్తయ్య , సర్దార్ , కరాటే రమేష్ , బి ఆర్ ఎస్ పార్టీ ఇల్లందు మండల మాజీ వైస్ ఎంపీపీ, ఎంపీటీసీ ప్రమోద్ కుమార్, బారాస మండల పార్టీ అధ్యక్షులు శీలం రమేష్, ప్రధాన కార్యదర్శి కంభంపాటి రేణుక, ఉపాధ్యక్షులు దేరంగుల పోషం, ఎస్సీ సెల్ కార్యదర్శి లక్ష్మీ నరసయ్య, మండల నాయకులు నీలం రాజశేఖర్, తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.



## సీపీఎం,సీఐటీయూ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మేడే దినోత్సవం.






ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) - పట్టణంలోని పలుచోట్ల సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో మేడే పండుగ సందర్భంగా జెండా పండుగ నిర్వహించారు.సీపీఎం,సీఐటీయూ కార్యాలయాల వద్ద అంగన్వాడీ,మధ్యాహ్న భోజన కార్మికులు,ఆశా, ఐ కే పీ, హాస్టల్ డైలీవేజ్, మున్సిపల్, సింగరేణి , ఆర్ టీ సీ,ఎలక్ట్రిసిటీ,సోలార్ పవర్ ప్లాంట్, భవన నిర్మాణ కార్మికులు, వ్యవసాయ కార్మిక సంఘం, ఐద్వా తదితర సంఘాల నేతలు మేడే దినోత్సవాన్ని పురస్కరించుకుని జెండా ఆవిష్కరణలు చేశారు.అనంతరం సీపీఎం ,సీఐటీయూ జిల్లా అబ్దుల్ నబి, ఈసం వెంకటమ్మ లు పాల్గొని మాట్లాడుతూ 1886లో కార్మికులు 8గంటల పని దినాన్ని సాధించడం కోసం పోరాడారని వారి పోరాట ఫలితంగా సాదించుకున్న కార్మిక చట్టాలను బీజేపీ నరేంద్రమోడీ ప్రభుత్వం రద్దు చేసి వాటి స్థానే 4లేబర్ కోడ్ లు తెచ్చిందన్నారు. రాబోయే ఎన్నికల్లో ఓటు ద్వారా వారికి బుద్ధి చెప్పాలని పిలుపు నిచ్చారు. తాళ్లూరి కృష్ణ అధ్యక్షతన జరిగిన సభ లో సీపీఎం, సీఐటీయూ ,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, ఐద్వా, కేవీపీఎస్, ఆవాజ్ సంఘాల నాయకులు, ఆలేటి కిరణ్ కుమార్, మన్యం మోహన్ రావు,కూకట్ల శంకర్, సుల్తానా, కే మరియ, ఆలేటి సంధ్య, ఖాదర్, లక్ష్మీ,మాదరపు వెంకటేశ్వర్లు నాగరాజు,మహమూద్,అబ్బాస్, ప్రేమ్ సింగ్,రాజ్ కుమార్, వాసం రాము, సర్వన్ కుమార్, దారవత్ రాందాస్, హుస్సేన్ వీరభద్రం,ములుగు శ్రీనివాస్, కొడెం బోస్, ఉమా దేవి, జే వీ చారి, వీ నాగరాజు,అంజయ్య, పీఎల్ రావు, నసీరుద్దీన్, ఐ వెంకటేశ్వర్లు, అలీ, వేణు, భిక్షమయ్య,సైదమ్మ, విజయలక్ష్మి, యాకమ్మ ,తాండ్ర కాంత,మమత తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ సంఘం ఆధ్వర్యంలో మేడే వేడుకలు



అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్)- మండలపరిధిలోని మొండికుంట భవన నిర్మాణ సంఘం ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలో మొండికుంట భవన నిర్మాణ సంఘం అధ్యక్షుడు సర్వకృష్ణ జండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా అధ్యక్షుడు వెంకన్న గౌరవ అధ్యక్షులు సుంచు వీరాలు, కార్యదర్శి పసుల ప్రభాకర్. కోశాక అధికారి జగన్, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను కలిసిన జడ్పీటీసీ, ఎంపీపీలు



బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) - భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ఇల్లెందు సింగరేణి గెస్ట్ హౌస్ లో బూర్గంపాడు జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, ఆళ్లపల్లి ఎంపీపీ కొండ్రు మంజు భార్గవిలు బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ను బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. వీరు ఆయా మండలాల సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. కేసీఆర్ ను కలిసినవారిలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, లక్ష్మీపురం పంచాయతీ వార్డు సభ్యులు పాలెం దివాకర్ రెడ్డి, యువనేత యారం పున్నారెడ్డిలు ఉన్నారు.

# ఇఫ్టూ ఆధ్వర్యంలో ఎగిరిన ఎర్ర ని మేడే జెండాలు




ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)- ప్రపంచ కార్మిక దినోత్సవం (మేడే)138వ దినోత్సవం సందర్భంగా ఇల్లందు మండలం ముకుందాపురం,బయ్యారం ఏరియాలలో పెంకు ఫ్యాక్టరీలలో తెలంగాణ టైల్ వర్కర్స్ యూని యన్ ఆధ్వర్యంలో 138వ మేడే జెండాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఇల్లందు మండలం ముకుందాపురం, నెహ్రూ నగర్, వడ్డుగూడెం ఏరియాలలో ఉన్న రామ్మోహన,రామచంద్ర,ఉష, కళ్యాణి టైల్స్ లలో యూనియన్ జండాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా తెలంగాణ టైల్ వర్కర్స్ యూనియన్(ఇఫ్టూ) రాష్ట్ర అధ్యక్షులు జే.సీతారామ య్య,ఐఎఫ్ టియు రాష్ట్ర కార్య దర్శి ఎం.డి రాసుద్దీన్ కార్మికుల ఉద్దేశించి ప్రసంగించారు. 8గంట ల పని దినం, వేతనాల పెంపు, యూనియన్ పెట్టుకొనే హక్కుహక్కుల సాధన, సౌకర్యాల కొరకు 1886లో అమెరికా దేశంలో చికాగో నగరంలో కార్మికుల సాగించిన వీరోచిత పోరాటాన్ని,తొలి అమరులు ఏడుగురు కార్మికుల త్యాగాన్ని,తమ విలువైన ప్రాణాలను బలిఇచ్చి ప్రపంచ కార్మిక వర్గానికి వెలుగునందించి న వారి సేవలను వారు గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ టైల్ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్టియు) నాయకులు బజారి,శ్రీనివాసు, రవి, రమేష్,లక్ష్మయ్య,శ్రీనుతో పాటు ఐఎఫ్టియు నాయకులు కొండపల్లి శ్రీనివాసు,టియుఎం చారి,బద్రు, లాలు తదితరులు పాల్గొన్నారు.

**-భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో మేడే ఉత్సవం.**

తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం(ఐఎఫ్టియు) ఆధ్వర్యంలో ఇల్లందు మండలం బొజ్జయిగూడెం, కొల్లాపురం,రోం పెడు లలో 138 మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ భవన నిర్మాణ కార్మికుల సంఘం(ఐఎఫ్టియు) రాష్ట్ర నాయకులు రావూరి ఉపేందర్ రావు ప్రసంగించారు.

**-ఐఎఫ్టియు ఆధ్వర్యంలో ఘనంగా 138వ మేడే పండగ.**

ఇల్లందులో ఐఎఫ్టుయు ఆధ్వర్యంలో ఘనంగా 138వ మేడే జెండాల ఆవిష్కరణలు వాడవాడలలో జెండాలను ఎగురవేశారు.ఇల్లందు సిఎస్ పి వద్ద ఐఎఫ్టియు జిల్లా నాయకులు కొండపల్లి శ్రీనివాసు జండా ఆవి ష్కరణ చేశారు.21 ఏరియాలో ,24 ఏరియాలో,చెరువు కట్ట ఏరియాలో,బాలాజీ బాయిల్డు రైస్ మిల్లు వద్ద జెండా ఆవిష్కరణ జరిగాయి.ఈ కార్యక్రమాలలో కొండపల్లి శ్రీనివాసు,ఎల్.రవి, టీయుఎమ్ చారి,బద్రు, లాలు, మహేందర్, సాయి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మేడే స్ఫూర్తితోకార్మికుల హక్కులకై పోరాడాలి




ఇల్లందుటౌన్, సూర్య (మేజర్ న్యూస్)- మేడే స్ఫూర్తితో కార్మిక హక్కుల పరిరక్షణకై, మతోన్మాద ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా కార్మికులుఐక్యంగా పోరాడాలని సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు, ఐఎఫ్టియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు తోడేటి నాగేశ్వరరావు కొక్కు సారంగపాణిలు పిలుపునిచ్చారు.బిజెపి మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాన్ని తీవ్రతరం చేస్తూ138వ మేడే ను జరపాలనే ఐఎఫ్టియు జాతీయ కమిటీ పిలుపులో భాగంగా ఇల్లందు పట్టణంలోని ఐఎఫ్టియు కార్యాలయం, డి బ్లాక్, హనుమాన్ టెంపుల్ సెంటర్, కొత్త బస్టాండ్ సెంటర్, సత్యనారాయణపురం,21ఫిట్,కల్తి రామయ్య గుంపు,స్టేషన్ బస్తి, గవర్నమెంట్ హాస్పిటల్,సుభాష్ నగర్, నెంబర్ 2బస్తి తదితర సెంటర్లలో ఎర్రజండాలను ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రంలో మతోన్మాద బిజెపి ప్రభుత్వం కార్మికులను మతపరంగా విభజించే,విద్వేషాలను రెచ్చగొట్టే చర్యలకు ఉసిగొలుపుతుందని విమర్శించారు. మోడీ ప్రభుత్వ 10 సంవత్సరాల పాలనలో కార్మిక,కర్షక, ప్రజా వ్యతిరేక ఫాసిస్ట్ విధానాలను అవలంబిస్తూ కార్పొరేట్ కంపెనీలకి దేశ సంపదను దోచిపెడుతుందని విమర్శించారు. ఇటువంటి తరుణంలో చికాగో అమరవీరుల స్ఫూర్తితో మతోన్మాద బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక ఫాసిస్ట్ విధానాలపై ఐక్యంగా పోరాడాలని కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ, ఐ.ఎఫ్.టి.యు నాయకులు డి.మోహన్ రావు,డి.నూనేశ్వరరావు, మండల వెంకన్న, బొగ్గారపు రాజు,రాసాల లింగం,రామిశెట్టి నరసింహారావు,కొప్పుల శ్రీనివాస్,గూళ్ల సదయ్య, తేజావత్ లాలు,ఆర్. మోహన్ రావు,వై. రాధాకృష్ణ,పులిమామిడి శ్రీను,.వెంకటస్వామి, జి.సత్యనారాయణ,కొరస రమేష్, జి.వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## 138 వ మే డే- కార్మికుల దినోత్సవం వర్ధిల్లాలి

**-ఐఎఫ్ టి యు**

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) - మే డే దినోత్సవ సందర్భంగా పాల్వంచ బస్టాండ్ సెంటర్లో సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ పార్టీ కార్యాలయం ముందు కార్మిక జెండాను ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు) జిల్లా నాయకులు నిమ్మల రాంబాబు మాట్లాడుతూ 1836లో చికాగో నగరాన కార్మికుల హక్కుల కోసం లక్షల సంఖ్యలో కార్మికులు, కర్షకులు శాంతియుతంగా చేస్తున్న ర్యాలీపై పెట్టుబడిదారీ పాలకవర్గాలు జరిపిన కాల్పుల్లో వేలమంది కార్మికులు అమరులై నెత్తుటి మడుగులో పడిపోగా ఆ నెత్తురులో తడిసి ముద్దయిన ఎర్రజెండాను పైకెత్తి నినదించిన పోరాట స్ఫూర్తితో భారత దేశంలో కూడా మే డే కార్మికుల దినోత్సవం జరుపుతున్నారని. కార్మికులు తమ ప్రాణాలు అర్పించి సాధించుకున్న 8 గంటల పని దినాన్ని రద్దుచేసి ,మళ్లీ బ్రిటిష్ కాలం నాటి 12 గంటల పని దినాన్ని ప్రవేశపెట్టేందుకు, కార్మికుల హక్కులను కాలరాసి బానిసత్వంలో ఉంచేందుకు బిజెపి, దాని అనుకూల దోపిడి శక్తులు తీవ్ర ప్రయత్నం చేస్తున్నాయని. దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు ఐక్యంగా ఉద్యమించడం వలన కొంత వెనకడుగు వేసిందని మళ్లీ అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగాన్ని మార్చివేస్తామని బిజెపి పాలకులు బహిరంగంగా చెప్పడం లోనే వారి దుర్మార్గపు పాలన విధానం తెలపబడుతున్నదని అన్నారు.పార్లమెంటు ఎన్నికల్లో అలాంటి దోపిడీ పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని కార్మికులు తమ హక్కులను కాపాడుకోవాలంటే ఐక్యంగా ఉద్యమించడమే మార్గమని మార్క్స్ ,లెనిన్, మావో చూపిన బాటలో కార్మికులు ,రైతులు, మహిళలు, విద్యార్థులు ,యువకులు, అన్ని వర్గాల వారు ఐక్యంగా ప్రజా పోరాటాల్లో పాల్గొనటమే ,వారి హక్కులను పూర్తిగా సాధించుకోవడమే చికాగో అమరవీరులకు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. అనంతరం పట్టణంలోని శ్రీనివాస కాలనీ నగర్లో ప్రభుత్వ గడ్డంగుల సంస్థ ముందు ఐఎఫ్టియు జెండాను పాల్వంచ ఏరియా కమిటీ అధ్యక్షులు వేల్పుల రమేష్ ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పాల్వంచ మండల కార్యదర్శి: పూణెం రమేష్ పట్టణ కార్యదర్శి రాయబారపు వెంకటేశ్వర్లు, ఐఎఫ్టియు జిల్లా కోశాధికారి గోనెల రమేష్ ప్రజా సంఘాల నాయకులు: పగిడిపల్లి సంజీవరావు, తాటి నాగరాజు ,కే భాస్కర్ ,వెంకటేశ్వర్లు, పి చంద్రశేఖర్, డి నరేష్, బి లింగస్వామి, బి ఎలమంచి, పుల్లయ్య ,వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.




## మేడే శ్రామిక వర్గ ఐక్యతకు, విజయానికి చిహ్నం



**-కె పుల్లయ్య**

అశ్వారావుపేట సూర్య, మేజరన్యూస్)-మేడే అంతర్జాతీయ కార్మిక వర్గ ఐక్యతకు సంకేతం, శ్రామిక వర్గ విజయానికి చిహ్నమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే పుల్లయ్య అన్నారు. సిఐటియు సిపిఎం ఆధ్వర్యంలో హమాలి అడ్డ జీసిసి పంచాయతీ కార్యాలయం బిల్డింగ్ వర్కర్స్ ,పెయింటర్ వర్కర్స్ ,ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ కార్మికులు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా మేడే నిర్వహించారు. ఈ సందర్భంగా పుల్లయ్య మాట్లాడుతూ దోపిడీకి వ్యతిరేకంగా 8 గంటల పని దినం కోసం కార్మికుల హక్కుల రక్షణకై ఆనాటి అమరవీరుల త్యాగ ఫలితమే నేడు కార్మికుల అనుభవిస్తున్న చట్టాలు ,హక్కలని అన్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్రంలోని బిజెపి మోడీ సర్కార్ గత 15ఏళ్ళుగా హరించి వేస్తుందని, పనిబారం పని గంటల పెరుగుదల స్వదేశీ విదేశీ బడా కార్పొరేట్లకు ఆర్థిక ప్రయోజనాలు కల్పించేందుకు కార్మిక చట్టాలను సవరించిందని కొన్ని చట్టాలను రద్దు చేసిందని అన్నారు. మే డే స్ఫూర్తితో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలు హక్కులను రక్షించుకోవాలని మతోన్మాద విచ్చిన కరశక్తులకు వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్, సిపిఎం మండల కార్యదర్శి చిరంజీవి సిఐటియు మండల కన్వీనర్ నరసింహారావు, అప్పన్న, ఏసు, నాగేంద్ర రావు,రవి,రజిని, వాణి, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## మాస్ లైన్ ప్రజాపంథా కార్యాలయంలో మేడే వేడుకలు

అశ్వారావుపేట సూర్య, (మేజరన్యూస్)- ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే వేడుకలను అశ్వారావుపేట సిపిఐ ఎంఎల్ - మాస్ లైన్ (ప్రజాపంథా) కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినేపల్లి ప్రభాకర్ జెండా ఎగురు వేశారు. అనంతరం మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో గోకినెపల్లి ప్రభాకర్, జిల్లా నాయకుడు కంగాల కల్లయ్య లు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు పెట్టుబడిదారి విధానానికి వ్యతిరేకంగా, శ్రమ దోపిడికి వ్యతిరేకంగా 8గంటల పని దినాలకై ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు వారి హక్కుల కోసం 1886లో అమెరికా దేశంలో చికాగో నగరంలో హక్కుల కోసం పోరాడారని అన్నారు. మన దేశంలో అధికారంలో ఉన్నటువంటి నరేంద్ర మోడీ ప్రభుత్వం మొత్తం 44 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చి కార్మికులను బానిసత్వంలోకి తీసుకువచ్చే పరిస్థితి చేస్తుందన్నారు. 138 వ మేడే వేడుకల సందర్భంగా మతోన్మాదానికి, పాసిజానికి వ్యతిరేకంగా బిజేపి, ఆర్ ఎస్ ఎస్ పార్టీ లాంటివి కులం పేరుతో రెచ్చగొడుతున్న క్రమంలో మన దేశాన్ని కాపాడుకోవాలంటే ఈ పార్లమెంటు ఎన్నికల్లో బుద్ధి చెప్పి గద్దె దించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కుంజా అర్జున్, కంగాల గోవింద్ , సోడెం కన్నారావు, కంగాల కన్నయ్య, తెల్లం సత్యం, కంగాల చిన్న వంగరావు, కారం వెంకటేష్ సన్యాసి దుర్గారావు, పాయం జనార్ధన్, మడకం రాజులు, మడివి ముత్యాలు, పాయం ముక్కయ్య తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధిని గెలిపించండి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయండి

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



గుండాల, సూర్య (మేజర్ న్యూస్) ఏజెన్సీలో మారుమూల గుండాల మండలం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి, దేశంలో రాజీవ్ గాంధీని ప్రధానమంత్రిగా చేయడానికి సహకరించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. బుధవారం పినపాక నియోజకవర్గ గుండాల మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ దేశంలో మతోన్మాద బిజెపి పార్టీ దేవుడి పేరు చెప్పి కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెట్టి దేశాన్ని ఆదా నీ అంబానీలకు దోచిపెడుతుందని విమర్శించారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలన్నారు.బీజేపీ, బీఆర్ఎస్‌లకు ఓటు అడిగే హక్కు లేదన్నారు.అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే 6 గ్యారంటీలు అమలు చేశామన్నారు.మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ గారిని భారీ



మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, సీపీఐ రాష్ట్ర నాయకులు బొల్లోజు అయోధ్య, సీపీఐ డివిజన్ కార్యదర్శి పుల్లారెడ్డి, టీడీపీ జిల్లా నాయకులు వాసిరెడ్డి చలపతి రెడ్డి, టీడీపీ జిల్లా కార్మిక నాయకులు పోటు రంగారావు సిపిఎం నియోజకవర్గ కార్యదర్శి నెల్లూరి నాగేశ్వరరావు, టీపీసీసీ నాయకులు అనీల్ కుమార్, చందా సంతోష్, గుండాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడెం ముత్యమాచారి, పిఎస్ఆర్–పివిఆర్ యువసేన మండల కో–ఆర్డినేటర్ ఎస్కె ఖధీర్,టీడీపీ మండల అధ్యక్షులు తోలెం సాంబయ్య, టీడీపీ మండల కార్యదర్శి ఇల్లందుల అప్పారావు, టీడీపీ సమన్వయ కర్త ఇల్లందుల నరసింహులు, సీపీఐ మండల కార్యదర్శి వాగబోయిన రమేష్, సీనియర్ నాయకులు పొంబోయిన ముత్తయ్య, సోషల్ మీడియా ఇంచార్జ్ మండలోజు కిరణ్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు. ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 10 వ వార్డులో ఘనంగా మేడే

**–కార్మికుల శ్రమకు విలువను తెచ్చింది మే డే**

**–మే డే పథకాన్ని ఆవిష్కరిస్తున్న కౌన్సిలర్ మునిగడప పద్మ**





కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్)– ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న మేడేను పురస్కరించుకొని రామవరం పదో వార్డులో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు .బుధవారం స్థానిక రామవరం లక్ష్మీ టాకీస్ ఏరియా, నేతాజీ బస్తి ,నాగయ్య గడ్డలో ఏర్పాటుచేసిన మేడే జెండాలను అ వార్డు కౌన్సిలర్ మునిగడప పద్మ ఆవిష్కరించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రమకు తగ్గ ఫలితాన్ని ,శ్రమకు విలువను తీసుకొచ్చింది మేడే నే అన్నారు. కార్మికులకు అండ, దండ ఎర్రజెండాయనని ఈ సందర్భంగా ఆమె ప్రజలకు సూచించారు. నేతాజీ బస్తి లోని మేడే జెండాను 90 సంవత్సరాల వెంకమ్మ అనే వృద్ధురాలతో ఆవిష్కరించారు. ప్రపంచ కార్మికులారా ఏకంకండి! కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి !అంటూ నినాదాలతో ఘనంగా మేడను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మునిగడప వెంకటేశ్వర్లు నాయకులు తమ్మ సత్యనారాయణ, సూరి మేని జనార్ధన్, రామ్ కాటన్, రామ్ రాజ్, తొగరు నరేంద్ర కుమార్, పిల్లి భూపతి, రామ్ రాజేశ్వరరావు, మహిళ నాయకురాలు ముద్దం మార్తమ్మ, మేడిపల్లి వెంకటలక్ష్మి ,నూరి, షహనాజ్, రామ్ సుజాత, దేవిపుత్ర రాజమణి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దతోగు గ్రామంలో మాస్ స్క్రీనింగ్ పరీక్షలు



గుండాల, సూర్య (మేజర్‌న్యూస్) – మలేరియా ప్రభావిత గ్రామమైన ముత్తాపురం గ్రామపంచాయతీ పరిధిలోని పెద్దతోగు గ్రామంలో మలేరియా జిల్లా వైద్య అధికారి ఆదేశాల మేరకు బుధవారం వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో మాస్ స్క్రీనింగ్ సర్వే నిర్వహించారు. గ్రామంలోని సుమారు 117 మందికి రక్తపోతలు సేకరించి లాబరేటరీకి రక్త నమూనాలను అందజేశారు. ఈ సందర్భంగా సిహెచ్ఓ శ్రీహరి, ఎస్ యూఓ బద్రు మాట్లాడుతూ... రానున్న రోజులలో సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు ఈ సర్వే ఎంతగానో దోహదపడుతుందన్నారు. మలేరియా ప్రభావిత ప్రాంతాల్లో జ్వరం సంక్రామికంగా ఉన్నప్పటికీని బయటపడదని, ఈ రక్తపరీక్షల ద్వారా వారిని గుర్తించి కచ్చితంగా రోగిని నిర్ధారించి సంరక్షించినట్లు అవుతుందని వారు తెలిపారు. అలాగే రానున్న వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వారు గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మలేరియా టెక్నికల్ సూపర్వైజర్ పి సత్యం, హెల్త్ అసిస్టెంట్లు వీర రాఘవులు, రమేష్, ఆశా కార్యకర్త సరస్వతి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దోపిడి దారులకు ఎర్రజెండా సింహస్వప్నంగా మారిన రోజే మేడే..

**– దోపిడి, దౌర్జన్యాలు ఉన్నంత కాలం ఎర్ర జెండా ఉంటుంది.**

**– సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు.**

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని చంచుపల్లి, హనుమాన్ బస్తి, గొల్లగూడెం, కూలీలైన్ పలు ప్రాంతాల్లో సీపీఎం పార్టీ ఆద్వర్యంలో ఎర్ర జెండాలు ఆవిష్కరణ చేశారు. వేంకటేశ్వర కాలనిలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం సందర్భంగా జరిగిన సభలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దోపిడి దారులకు ఎర్రజెండా సింహస్వప్నమైన రోజే మేడే అని... మానవుని శ్రమను దోచుకుంటూ, 22 గంటలు, 18 గంటలు 16 గంటల వరకు పని చెపిస్తూ, తమ లాభాల కోసం మనుషుల జీవితాలతో చెలగాటమడుతున్న రోజుల్లో అమెరికా లో ఉన్న పెట్టుబడి దారులకు, దోపిడీ దొంగలకు వ్యతిరేకంగా పోరాటాన్ని కొనసాగించిన వీరులపై తుపాకీ గుండ్లకు తమ ప్రాణాలను ఫణంగా పెట్టీన రోజే.. మేడే అన్నారు. అమరవీరుల త్యాగం వృధకాకుండా కార్మికుల, కర్షకుల ఐక్యత తో పాలక ప్రభుత్వాలను నిరంతరం నిలదీస్తూ, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు ఉధృతం చేస్తున్నమంటే ఆనాటి త్యాగాల ఫలితమే అన్నారు. కార్మికుల హక్కుల కోసం, ప్రజా సంక్షేమం కోసం, 8 గంటల పని కోసం , కనీస వేతనాలు పెంచాలని కోరుతూ నిరంతరం పోరాటాలు ఉద్యమాలు ఆందోళన చేపట్టి పాలకవర్గాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న ప్రజా సంఘాలు మేడే స్ఫూర్తితోనే ముందుకు సాగుతున్నాయని తెలిపారు. బీజేపీ లాంటి మతోన్మాద పార్టీలు ప్రజల మధ్య ఐక్యతను చీల్చి ఐక్యతను చేసి విచ్ఛిన్నం చేసి ఘర్షణ సృష్టించి మతోన్మాద రాజ్యాన్ని మనోహర సిద్ధాంతాన్ని అమలు చేసి రాజ్యాంగాన్ని మార్చే విధంగా పాలన చేస్తున్న బిజెపి ఫాసిస్ట్ నిరంకుశ పాలనపై ప్రజలంతా తిరగబడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్, భూక్యా రమేష్, ఎన్ఎస్‌రాజు, బాబన్న, బాలకృష్ణ, సిద్దెల రాములు, రఘు, బాబురావు, జయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## సీఐటీయూ ఆధ్వర్యంలో ఘనంగా మేడే అంతర్జాతీయ దినోత్సవం

గుండాల, సూర్య (మేజర్‌న్యూస్)– మండల కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయం వద్ద ఆశా,అంగన్వాడీ,మధ్యాహ్న భోజన కార్మికులు, ఐకేపీ, హాస్టల్ డైలీ వేజ్ కార్మికుల మేడే దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం జెండా ఆవిష్కరణ చేశారు.అనంతరం సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు వజ్జ సుశీల,తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు తొలెం మల్లయ్య లు మాట్లాడుతూ 1886లో కార్మికులు 8గంటల పని దినాన్ని సాధించడం కోసం పోరాడారని వారి పోరాట ఫలితంగా సాదించున్న కార్మిక చట్టాలను బీజేపీ నరేంద్రమోడీ ప్రభుత్వం రద్దు చేసి వాటి స్థానే 4లేబర్ కోడ్ లు తెచ్చిందన్నారు.రాబోయే ఎన్నికల్లో ఓటు ద్వారా వారికి బుద్ధి చెప్పాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమం లో వీ పూలమ్మ,పీ కళావతి, జే కౌసల్య,పీ సరోజ, టి లక్ష్మీ, నజ్మా, పొంబోయిన లక్ష్మీ, జే సాంబయ్య, ఏ కాంతారావు, కొట్టెం బాలన్న,జోగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కోరం ఆధ్వర్యంలో మే డే వేడుకలు

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–ఎమ్మెల్యే కోరం ఆధ్వర్యంలో స్థానిక బీట్ మార్కెట్ నందు మే డే వేడుకలను జరుపుకున్నారు. హమాలీ సంఘం నాయకులు మేడే జెండాను ఆవిష్కరించగా ఈ కార్యక్రమంలో ఇల్లందు పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ కోరి, నాయకులు మడుగు సాంబమూర్తి,బి.సతీష్, ఎం.మల్లేష్, ప్రసాద్, లింగయ్య, రాజు, శ్రీను, ఐలయ్య, సతేయ్య, నందు తదితరులు పాల్గొన్నారు.







# మేడే ఎర్రజెండా ఔన్నత్యాన్ని ఎత్తి పడుదాం

**– కేంద్ర ప్రభుత్వ కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టండి**

**– సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ నాయకులు కందగట్ల**




కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్) – సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యాలయంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు భూక్య కిషాన్ అధ్యక్షతన నిర్వహించుకున్న మేడే జెండాను సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఉప్పరపోయిన రాంమ్మూర్తి చేతుల మీదగా ఎగురవేశారు. ఈ మీటింగ్ కు హాజరైన సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కందగట్ల సురేందర్ హాజరై మాట్లాడుతూ అమెరికా చికాగో నగరంలో యాజమాన్యానికి వ్యతిరేకంగా కార్మికుల తిరుగుబాటు 12 గంటల పని రద్దు చేసి 8 గంటల పని దినం సాధించుకోవడం కోసం సమ్మె చేస్తున్న కార్మికులపై యాజమాన్యం విచక్షణ రైతంగా కాల్పులు జరిపి క్రూరంగా అనేకమంది కార్మికులని హత్యగావించింది. కార్మికుల పారుతున్న రక్తం లో నుంచి పుట్టిన ఎర్రజెండానే నేడు మేడే 138వ జెండాగా మేడేస్ఫూర్తి తో కార్మికులు అందించిన త్యాగాల ఫలితమే నేడు ఎనిమిది గంటల పని దినం సాధించుకున్న గొప్పచరిత్ర కలిగిన రోజన్నారు. ఇలాంటి చరిత్ర కలిగిన చట్టాలను మోడీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడలుగా విభజించి మూడు వ్యవసాయ నల్ల చట్టాలను 2020 విద్యుత్ సంస్కరణ చట్టాలను పెట్టుబడుదారులకు ఆదానీ అంబానీ పాద సేవకు అంకితమైన మోడీ ప్రభుత్వం పాసీస్టు నిర్బంధాన్ని నియంత పాలన తీసుకురావడం కోసం కార్మిక కర్షక వ్యతిరేకమైన కేంద్ర ప్రభుత్వ విధానాలను తిప్పి కొట్టాలని హిందూ పాసిజానికి వ్యతిరేకంగా పోరాడాలన్నారు. శ్రామికుల శ్రమ దోపిడీ చేస్తున్న పెట్టుబడి దారి సామ్రాజ్యవాద కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా ఉద్యమించి 8 గంటల పని విధానంకై కొట్లాడి తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించి ఎర్రజెండాను చేతికి అందించిన అమరవీరుల ఆశయాలకై ఈ 138 మేడే గ్రామ గ్రామాన ప్రతి కార్మిక కారానాలలో జరపాలని వారన్నారు. రక్తం మొత్తం ధారబోసి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని తుంగలో తొక్కడం కోసం నేడు 12 గంటల పని విధానాన్ని అమలులోకి తీసుకొస్తున్న నరేంద్ర మోడీ ఆర్థిక విధానాలను ప్రజలు కార్మిక కర్షకులు ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య, ఐఎఫ్టియు జిల్లా నాయకులు ఈదునూరి సంజీవ్ రావు, ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ జిల్లా నాయకులు బానోత్ రాజేష్, రాజు, రాజేష్, వెంకన్న, శ్రీను, ఆనంద్, సోమాచారి, రహీం, డేవిడ్, రాజ్, నరేష్, యుగంధర్, మాధవరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎర్ర జెండా సాక్షిగా మతోన్మాద విచ్ఛిన్నకర శక్తులను ఓడించండి..

**–సీఐటీయూ పిలుపు**




పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) – మేడే పోరాట స్ఫూర్తితో పెట్టుబడిదారుల పాలకవర్గాల దోపిడీదారుల అణచివేతల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడి హక్కులు సాధించుకుంటూ వర్గ ఐక్యతను కాపాడుతున్న శ్రామిక ప్రజలకు అంతర్జాతీయ కార్మిక దినోత్సవ మే డే శుభాకాంక్షలు తెలియజేస్తూ సిఐటియు పాల్వంచ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే జెండాలు ఆవిష్కరించి, మే డే సభలను నిర్వహించడం జరిగింది.సిఐటియు పట్టణ కన్వీనర్ కే సత్య అధ్యక్షుతన జరిగిన ఈ కార్యక్రమంలో పలు సభలు నిర్వహించడం జరిగింది . సభలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎంవి అప్పారావు, దొడ్డ రవి , ఐద్వా జిల్లా కార్యదర్శి మందలపు జ్యోతి మాట్లాడుతూ 1886 మే 1న అమెరికా చికాగోనగరంలో 8 గంటల పని దినం కోసం లక్షలాది మంది కార్మికుల ప్రదర్శనలపై ఆనాటి పాలకవర్గం ఆదేశాలతో పోలీసులు ప్రదర్శన కారులపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారనీ, ఈ దాష్టికాన్ని మేడే పోరాట వీరులు విరోచితంగా ప్రతిఘటించచి, శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా ఎనిమిది గంటల పని దినం కోసం కార్మిక హక్కుల రక్షణకై మేడే పోరాటంలో తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారన్నారు. మేడే చరిత్ర మొత్తం రక్తతర్పణంతో లిఖించబడిందన్నారు. మేడే అంతర్జాతీయ కార్మిక వర్గ ఐక్యతకు సంకేతఅని ,శ్రామిక వర్గ విజయానికి చిహ్నం అని, ఈ ప్రతిఘటన వలనే ఎనిమిది గంటల పని దినం చట్టబద్ధం చేయబడిందన్నారు. ఇవాల్టి కార్మికుల దుస్థితిని పాలకవర్గాల నియంతృత్వ పోకడలను గమనిస్తే మళ్లీ మేడే ఆవిర్భావం నాటి నిరంకుశ దూరనులలను పున్నృత మతున్నాయానీ అంటే కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్రంలో బిజెపి మోడీ సర్కార్ గత పది సంవత్సరాలుగా హరించి తగుదునమ్మ అంటూ మూడోసారి అధికారంలోకి వచ్చేందుకు బూటక వాగ్దానాలతో పార్లమెంట్ ఎన్నికలలో నానా తంటాలు పడుతున్నదన్నారు. 8 గంటల పని దినాన్ని రద్దుచేసి 12 గంటల పని దినాన్ని ప్రవేశపెట్టి యజమానులకు మేలు చేయచూస్తుందన్నారు. పని భారం పని గంటలు పెరుగుదల స్వదేశీ విదేశీ బడా కార్పొరేట్ల ఆర్థిక ప్రయోజనాలు కల్పించేందుకు కార్మిక చట్టాలను సవరించి కొన్ని చట్టాలను రద్దుచేసి ఏ హక్కులు లేని స్వాతంత్ర ఉద్యమ కాలంలోనే కార్మిక వర్గం తెల్లదొరలతో పోరాడి సాధించుకున్న సమిష్టి బేరసారాల హక్కును సమ్మె హక్కును ప్రతి నిత్యపు హక్కులను నాలుగు లేబర్ కోడ్స్ పేరుతో రద్దు చేసిందన్నారు . ప్రభుత్వ రంగాన్ని ధ్వంసం చేయడం విదేశీ స్వదేశీ కార్పోరేట్లను దేశ ఆర్థిక వ్యవస్థను అప్పగించటం కార్మికులు కుక్కిన పెను వలే పడుండేలా మోడీ పాలన సాగుతుందనీ విమర్శించారు. దేశ ఆర్థిక సార్వభౌమత్య పరిరక్షణలో కీలక పాత్ర వహించే ప్రభుత్వ రంగం అంతకంతకు ధ్వంసం చేయబడుతున్నది విచక్షణ రహితంగా విదేశీ పెట్టుబడులను అనుమతించబడుతుంది బిజెపి ప్రభుత్వం లౌకిక ప్రజాతంత్ర మౌలిక విలువలను మట్టుపెట్ట చూస్తున్నయన్నారు. మత విద్వేషాలను రెచ్చగొట్టి తమ పబ్బం గడుపుకోవాలని ప్రయత్నిస్తున్నాయన్నారు. మతోన్మాద కార్పోరేట్ బిజెపి విధానాల వల్ల దేశంలో కుల మత ప్రాంతీయ వైషమ్యాలు పెరుగుతున్నాయన్నారు. ఇవి కార్మిక వర్గాల ఐక్యతను కార్మికోద్యమాల ప్రయోజనాలను అత్యంత ప్రమాదకరంగా మారాయయని, కుల మత విద్వేషాలను మతోన్మాదన్ని రెచ్చగొడుతూ ప్రజలు కార్మికుల మధ్య చీలుకలు సృష్టిస్తుంది మే డే ని విశ్వకర్మ జయంతి రోజున సెప్టెంబర్ 17 జరపాలనడం మేడే ప్రాధాన్యతకు తగ్గించడానికి మోడీ సర్కార్ పని గంటలు తగ్గింపుకై జరిగిన అతిపెద్ద వర్గ పోరాటానికి మేడే పోరాట చరిత్రను కనుమరుగు చేసే దుర్మార్గ ప్రయత్నాన్ని కార్మిక వర్గ అప్రమత్తంగా ఎదుర్కోవాలన్నారు. మే డే స్ఫూర్తితో పోరాడి సాధించుకున్న పని గంటల పని దినం కార్మిక చట్టాల హక్కులను రక్షించుకోవాలన్నారు. కార్మిక వర్గం ఐక్యత మరింత బలపరచాలి మతోన్మాద విచ్చిన్నకార శక్తుల వ్యతిరేకంగా పోరాడాలన్నారు. పెట్టుబడిదారీ యాజమాన్యాల వారికి జి హుజూర్ అనే పాలకులు మేడే ప్రాధాన్యతను తగ్గించటానికి పడరాని పాట్లు పడుతున్నారని కార్మిక వ్యతిరేక కార్పోరేట్ మతోన్మాద బిజెపి పార్టీని 20204 పార్లమెంట్ ఎన్నికలలో ఓడించాల్సిన బాధ్యత కార్మిక వర్గానిదేన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా పట్టణ కార్యదర్శి వి . వాణి సిఐటియు పట్టణ కమిటీ సభ్యులు గుర్రం రాములు, ఎస్ కే రహీం, పి .తులసి రామ్. ఏ.రాములు, గట్టయ, బి.మొగిలి, బాస నారాయణ, సోమలింగం, సాయి కృష్ణ, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## మేడే ఒక చారిత్రాత్మక దినోత్సవం





**– ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తిచేంద్రిక రెడ్డి**

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–స్థానిక ఇల్లందు కోర్టు ఆవరణంలో ఇల్లందు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మే డే దినోత్సవ సందర్భంగా న్యాయ చైతన్య సదస్సు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సభను ఉద్దేశించి వారు మాట్లాడుతూ మేడే ఒక చారిత్రాత్మక కార్మిక దినోత్సవమని, మేడే అంటే కార్మికులపోరాటం, కార్మికుల ఐక్యత గుర్తిస్తాయి.మన భారతదేశంలో 1923లో మొదటిసారిగా మే డే ను ప్రారంభించడం జరిగింది. అప్పటి నుంచే కార్మిక వర్గంలో చైతన్యం పెరగడం మొదలైందని. అప్పటి నుంచి మేడేను పాటించడం వలన కార్మిక వర్గానికి కొత్త వెలుగును అందించినట్లు అయిందని ఈ సందర్భంగా వారు తెలిపారు. అదేవిధంగా కార్మిక పోరాటాల ఫలితంగా వారంలో 48 గంటలు పనిచేసే గంటలు, వారంలో ఒక పూట విశ్రాంతి ,కనీస వేతనం, మహిళా ఉద్యోగులకు కూడా సమాన వేతనం సాధించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షులు భూక్య రవికుమార్ నాయక్, ప్రధాన కార్యదర్శి కె .ఉమామహేశ్వరరావు రావు , జాయింట్ సెక్రటరీ కీర్తి కార్తిక్, సీనియర్ న్యాయవాది తుమ్మలపల్లి ప్రభాకర్, జూనియర్ న్యాయవాదులు మారే మురళీకృష్ణ, పి.ధనుంజయరావు, మూడు వినోద్, కోర్టు సిబ్బంది ,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక చట్టాల పునరుద్ధరణకై బిజెపిని ఓడిద్దాం,

**– సిపిఐ మండలం కార్యదర్శి అనంతనేని సురేష్**

అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్)– అశ్వాపురం మండలం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అశ్వాపురం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆఫీస్, గొల్లగూడెం, చింతిరియాల, అశ్వాపురం ఆటో అడ్డ, మొండికుంట లో, మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా, సిపిఐ అశ్వాపురం మండలం కార్యదర్శి అనంతనేని సురేష్ మాట్లాడుతూ అమెరికా నగరం హే మార్కెట్లో 1886 మే 1న సమ్మె చేయాలని నిర్ణయించిన ప్రపంచ కార్మికుల సమైక్య సోషలిస్టు, కార్మిక సంఘాల సమ్మె హే మార్కెట్లో భారీ నిరసన ప్రదర్శన ఎనిమిది గంటల పరిధినంకై కదం తొక్కిన కార్మికులు పెట్టుబడిదారులు,వారి గుండాలు,పోలీసులు జరిపిన తుపాకుల కాలుపులో చనిపోయిన వారి రక్తంతో తడిసి ఎగిరిసిన ఎర్రజెండే మేడే అని అన్నారు.75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో పౌర ప్రజాసౌమ్య పాలన అంతమైందని పెట్టుబడిదారీ విధానం కొనసాగుతుందని కార్మిక వర్గం దిశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలు 29 చట్టాలను సమూలంగా రద్దుచేసి పెట్టుబడుదాలకు అనుకూలంగా నాలుగు కోడ్ లను తెచ్చిందన్నారు. పెన్షన్ చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. హమాలి,ఆటో,ట్రాన్స్పోర్ట్ కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టాన్ని తేవాలని,భవన నిర్మాణ కార్మికుల మరణానికి రూ 10 లక్షల చెల్లించాలని,రూ 5 వేల పెన్షన్ ఇవ్వాలని, ఆర్టీసీలో పనిచేస్తున్న ప్రైవేట్ హైర్ బస్ డ్రైవర్లను పర్మనెంట్ చేయాలని, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి ఆర్టీసీ ఉద్యోగుల సిసిఎస్ డబ్బులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు,అంగన్వాడి,ఆశ, మధ్యాహ్నం, భోజనం కార్మికులకు రూ 26,000 కనీస వేతనం చెల్లించాలని అన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని బ్యాంకులను కుదించారదని, గ్రామపంచాయతీలో మల్టీపర్పస్ విధానాన్ని సవరించి పెండింగ్లో ఉన్న జీతాలను చెల్లించాలని,అన్ని రకాల కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని,ఉపాధి హామీ కార్మికులకు 200 రోజుల పని దినాలు కల్పించి రోజుకు రూ 600 లు చెల్లించాలని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో అశ్వాపురం మండల బిల్లింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు, మేలపుర సురేందర్ రెడ్డి,ఏఐటీయూసీ అశ్వాపురం మండలం అధ్యక్షులు, రాయపూడి రాజేష్, అశ్వాపురం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సహాయ కార్యదర్శులు, మల్లబోయిన లింగయ్య, లంకెల లింగరాజు, ఈనపల్లి పవన్ సాయి, ముద్దుశెట్టి, నరసింహారావు,కొల్లిపాక నరసింహారావు, తోట వెంకట నరసయ్య, అక్కినపల్లి నాగేంద్రబాబు, రెడ్డి బోయిన వెంకన్న, దావా రమేష్, దావా వెంకటేశ్వర్లు, కొండా కృష్ణ, మోతుకూరు బాబురావు,మాదా వీరన్న, అంజి, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఐ.ఎఫ్.టి.యు ఆధ్వర్యంలో 138వ ప్రపంచ కార్మిక దినోత్సవ మే డే వేడుకలు

**-వాడవాడలా రెపరెపలాడిన ఎర్రజెండా**



మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్ )-శ్రమజీవుల చెమట చుక్కలకు సలాం చేస్తూ చికాగో అమరవీరులు చిందించిన రక్తంతో ఎరిపెక్కిన ఎర్రజెండా మేడే స్ఫూర్తితో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల హై పవర్ కమిటీ వేతనాల అమలుకై ఐక్యంగా పోరాడుదామని ఐఎఫ్టియు జిల్లా నాయకులు మిడిదొడ్ల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. 138వ ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా ఐఎఫ్టియు జాతీయ కమిటీ పిలుపులో భాగంగా బుధవారం మణుగూరులో స్థానిక ఐఎఫ్టియు కార్యాలయంలో నాయకులు సాధనపల్లి రవి, కూనవరం సింగరేణి రైల్వే కాంటాక్ట్ కార్మికుల కార్యాలయంలో నాయకులు వేముల శేషగిరిరావు, శివలింగాపురంలోని సింగరేణి సోలార్ విద్యుత్ ప్లాంట్ లో నాయకులు చల్లా కాంతారావు మే డే జెండాను ఆవిష్కరించారు, అనంతరం ఐ ఎఫ్ టి యు కార్యాలయంలో అంగోత్ మంగీలాల్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాల అమలకు చర్యలు చేపడతామని కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని,అర్హులైన కాంట్రాక్ట్ కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని అతి తక్కువ జీతాలతో జీవితాలను వెళ్లదీస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల కుటుంబాలలో వెలుగులు నింపాలని, మేడే సందర్భంగా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని ఆరోజు పనిచేసిన వారికి నిబంధన ప్రకారం మూడు మస్టర్లు చెల్లించాలని ఆయన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు, పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఓట్ల కోసం వచ్చే ప్రతి రాజకీయ నాయకుడిని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల హై పవర్ కమిటీ వేతనాలు సంక్షేమంపై తమ వైఖరి వెల్లడించాలని నాయకులను నిలదీయాలని ఆయన సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులను కోరారు. మే డే సందర్భంగా ఐఎఫ్టియు కార్యాలయాలను ఎర్రజెండాలతో బ్యానర్లతో అందంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధ్యక్షులు మంగీలాల్,సిహెచ్ కాంతారావు, దేవేందర్, శ్రీనివాస్, మనోజ్, భద్రం, శ్రీకాంత్, నాగేశ్వరరావు, ఎం సీతారాములు, కోటేశ్వరరావు చంటి, కే తిరుపతి, ఐ గోపి,కే గురుమూర్తి, కె నాగేశ్వరరావు ఉప్పల శివరామకృష్ణ, సుబ్బారావు, సత్యనారాయణ కొమరయ్య,టి వెంకటేశ్వర్లు,టి సతీష్,వీరస్వామి,మేకపోతు కృష్ణ ,విద్యాసాగర్, కట్ట మహేష్ ,సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కులను కాలరాస్తున్న మోడీ ఫాసిస్ట్ పాలనను తిప్పి కొట్టండి



గుండాల, సూర్య (మేజర్ న్యూస్) - కార్మికుల హక్కులను కాలరాస్తున్న మోడీ ఫాసిస్టు పాలనను తిప్పి కొట్టాలని ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు కొమరం శాంతయ్య, ప్రజాపందా ఇల్లందు డివిజన్ కార్యదర్శి ఈసం శంకర్, పి వై ఎల్ రాష్ట్ర కార్యదర్శి వాంకుడోత్ అజయ్ పిలుపునిచ్చారు. 138 మే డే సందర్భంగా బుధవారం భారత కార్మిక సంఘాల సమైఖ్య( ఐఎఫ్టియు ), సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్( ప్రజాపంథా) గుండాల మండల కమిటీల ఆధ్వర్యంలో గుండాలలో జవ్వాజి సెంటర్లో కొమరం శాంతయ్య అధ్యక్షతన గడ్డం రమేష్, గుండాల తండాలో నూనావత్ శంకర్ అధ్యక్షతన జాటోత్ బాలు, పెట్రోల్ బంక్ సెంటర్ లో శాంతయ్య అధ్యక్షతన గడ్డం సుధాకర్,కాచనపల్లి సెంటర్ లో బోర్ర వెంకన్న అధ్యక్షతన పరిషక లక్ష్మయ్య, బాటన్న నగర్ లో యనగంటి గణేష్ అధ్యక్షతన మడకం లాలయ్య, లక్ష్మీపురం గ్రామంలో కల్తీ సుదర్శన్ అధ్యక్షతన సనప కుమార్, ముత్తాపురం గ్రామంలో గట్టి సురేష్ అధ్యక్షతన పూనెం కృష్ణ, పోతిరెడ్డిగూడెం గ్రామంలో మోకాళ్ళ ఆజాద్ అధ్యక్షతన పూనెం లక్ష్మన్న లు ఐఎఫ్టియు జెండాలను ఎగరవేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ 138 సంవత్సరాల క్రితం కార్మికుల డిమాండ్ల సాధనకై సమ్మె సైరన్ మోగించారని,కార్మిక వర్గ పోరాటాన్ని అణచడానికి కాల్పులు జరిపి ఐదుగురు కార్మికులను పొట్టన పెట్టుకున్న రోజు మేడేనని, అమెరికా చికాగో నగరంలో కార్మిక వర్గం రక్తం చిందించిందని దీని ఫలితంగా ఎనిమిది గంటల పని దినము ప్రపంచవ్యాప్తంగా అమల్లోకి వచ్చిందని అన్నారు. నేడు శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం పెరిగిందని కంప్యూటీకరణ , రోబోల ద్వారా చంద్రమండలంపై అంగారక గ్రహాన్ని కూడా పరిశోధించే పరిజ్ఞానం వైపు ప్రపంచం నడుస్తుందని, ఈ స్థితిలో నాలుగు నుంచి ఐదు గంటలు పనిచేస్తే చాలు మానవజాతి సుఖసంతోషాలతో ఉండగలిగే స్థితి నేడు ఉందని అన్నారు. పెట్టుబడిదారులు, కార్పొరేట్ యాజమాన్యాలు తమ లాభాల కోసం కార్మికులను మరింత పనిగంటలు పనిచేయిస్తున్నారని విమర్శించారు. అభివృద్ధి చెందిన దేశాలలో రోజుకు కేవలం 6 గంటలు మాత్రమే పని చేస్తున్నారని అన్నారు. భారతదేశంలో కూడా కార్మికులకు 6 గంటల పని విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక వర్గం చైతన్యవంతంగా మేడే స్ఫూర్తితో తమ హక్కుల సాధనకై, పాలకుల కుట్రలను తిప్పికొడుతూ మోడీ ప్రభుత్వ ఫాసిస్టు పాలనకు చెమర గీతం పాడాలని 138వ మే డే సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.డి.యస్.యు జిల్లా నాయకులు నరేందర్, పి వై ఎల్ జిల్లా సహాయ కార్యదర్శి పూనెం మంగయ్య, పి వై ఎల్ ఇల్లందు డివిజన్ కార్యదర్శి సనప కుమార్, సిపిఐ( ఎంఎల్) మాస్ లైన్( ప్రజాపంథా) నాయకులు, ఐఎఫ్టియు నాయకులు ఈసం కృష్ణ, కోడూరి జగన్, తెల్లంరాజు, దుగ్గి రాంబాబు, పూనెం లక్ష్మన్న, వూకే శ్రావణ్, పూనెం ప్రభాకర్, ఈసం వసంతరావు, వూకే వెంకన్న ,ఈసం నాగేష్, ధరావత్ వాగ్య, ధరావత్ మోహన్, మాచర్ల కోటేష్, సిలివేరి సతీష్, సిలివేరి కృష్ణ, మొక్క ప్రశాంత్, ధరావత్ సురేష్, వాగబోయిన జగ్గారావు, బొబ్బిలి శేఖర్, ఉప్పు మహేష్, పొన్నాల సాయి, గందసిరి కార్తీక్, నాగెల్లి తరుణ్ ,గడ్డం వంశి, ధరావత్ ఆల్యా, జాటోత్ గణేష్, భానోత్ రాములు, జాటోత్ బద్రు, ధరావత్ జగన్, జాటోత్ రామచంద్రు, జాటోత్ రవి, జాటోత్ బాలు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల రక్షణకై పోరాడుదాం

**-సిపిఐ (ఎంఎల్ )న్యూడెమోక్రసీ- ఐఎఫ్టియు పిలుపు**

గుండాల, సూర్య (మేజర్ న్యూస్)- దేశంలో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదామని సిపిఐ(ఎంఎల్ )న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు గుండాల ఎంపీపీ ముక్తి సత్యం, గుండాల మాజీ సర్పంచ్ కొమరం సీతారాములు పిలుపునిచ్చారు. బుధవారం గుండాల, కాచనపల్లి, చెట్టుపల్లి తదితర గ్రామాలలో జరిగిన138వ మేడే సభలలో వారు మాట్లాడుతూ చికాగో నగరంలో 18 గంటలు పని విధానానికి వ్యతిరేకంగా పోరాడి అనేకమంది తమ అమూల్యమైన ప్రాణాలు త్యాగం



చేసి రోజుకు8 గంటల పని చేసే విధంగా యాజమాన్యంపై ఒత్తిడి తీసుకొచ్చారన్నారు. ఇలా అనేక పోరాటల ద్వారా సాధించుకున్న కార్మిక హక్కులను బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కాలరాస్తుందని, అనేక రకాల ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్ పెట్టుబడిదారులకు అప్పగించి కార్మికుల పొట్టలు కొట్టిందని విమర్శించారు. దేశంలో అనేక మంది కార్మికులు సరైన వేతనాలు లేక అర్ధాకలితో అలమటిస్తున్నారన్నారు. త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో మతతత్వ బిజెపిని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ నాయకులు అరేం నరేష్,పర్శక రవి, ఇసం కృష్ణన్న, పెండకట్ల పెంటన్న, పూనెం రంగన్న, గడ్డం లాలయ్య, మా నాల ఉపేందర్ అట్టికం శేఖర్, ఎనగంటి రమేష్, ఎనగంటి చిరంజీవి, ఐఎఫ్టియు నాయకులు వానపాకుల లాలయ్య, చందు, బాల్య కిరణ్, చేబోతు రవి, గడ్డం నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# మేడే స్ఫూర్తితో మోడీని ఓడించాలి

**- ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య.**



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్). మే డే స్ఫూర్తితో బిజెపి నరేంద్ర మోడీ ని ఓడించాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య సంఘటిత అసంగటిత కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.ఇల్లందు భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్టియు ఆధ్వర్యంలో 138వ మేడే జెండాను బుధవారం మున్సిపల్ కార్యాలయం, జిసిసి మార్కెట్ యార్డు, సోలార్ ప్లాంట్, డిఆర్సి బిల్డింగు,జెకె ఫైవ్, ఓసి డిబ్లాక్, జెకె సివిల్ ఆఫీస్,జెకె బస్ స్టాప్,మున్సిపల్ వాటర్ సప్లై విభాగం, సబ్ జైలుబస్తీలో నరసయ్య ఆధ్వర్యంలో మేడే జెండాలను ఎగుర వేసారు.అనంతరం స్థానిక చంద్ర కృష్ణమూర్తి మెమోరియల్ ట్రస్ట్ భవనంలో జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి అధ్యక్షతన సభ జరిగింది. ఈ సభలో గుమ్మడి నరసయ్య , చంద్ర అరుణ మాట్లాడుతూ 1886లో అమెరికా దేశంలోని చికాగో నగరంలో కార్మిక వర్గం అధిక పని గంటలు తగ్గింపుకై, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా పోరాటం ప్రారంభించారని,ఈ పోరాటం లో పోలీసుల కాల్పుల్లో ఎంతోమంది కార్మికులు చనిపోయారని తెలిపారు. అమరుల నెత్తుటి సాక్షిగా మే 1ని మేడే గా జరపాలని 1889లో ప్రపంచ కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయన్నారు. దేశంలో కార్మిక వర్గము పోరాడి సాధించుకున్న 44 కార్మిక సంక్షేమ చట్టాలలో 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చివేసి మిగతా 15 చట్టాలను పూర్తిగా రద్దు చేశారని అన్నారు. నాలుగు లేబర్ కోర్సులో కార్మిక సమ్మెపై అనేక ఆంక్షలు విధించారని అన్నారు. ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్ వంటి కార్మిక వ్యతిరేక విధానాలను నాలుగు లేబర్ కోడ్లలో పొందుపరిచారని అన్నారు. ఎనిమిది గంటల పని స్థానంలో 12 గంటల పని చేయొచ్చని నిబంధనను తీసుకొచ్చి అడ్డు అదుపు లేకుండా కార్మిక వర్గాన్ని దోచుకోవడానికి అవకాశం మోడీ గవర్నమెంట్ కల్పించింది అన్నారు. సెలవు దినాలు లేవు. వేతనాలు పెరిగిన ధరలకు అనుగుణంగా పెరగడం లేదని, కార్మికులకు న్యాయమైన వేతనాలు అందుక , చాలీచాలని వేతనాలతో బతుకు బండి లాగుతున్నారని ఆవేదన చెందారు. పదేండ్ల బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వంలో ప్రభుత్వ ఆస్తులను అమ్మడం విపరీతంగా పెరిగిన ధరలను అరికట్ట లేకపోవడం, విదేశాల మెప్పు కోసం తహ తహ లాడటం ఆరాటం తప్ప భారతదేశ ప్రజలకు సామాన్యులకు చేసింది ఏమీ లేదని అలాంటి బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని రానున్న పార్లమెంటులో ఓడించి బుద్ధి చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు రేస్ సుభాష్ చంద్రబోస్, బుర్ర వెంకన్న, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, నాయకులు పాయంవెంకన్న, శేషయ్య, వీరన్న, గురునాథం, పిల్లి మల్లేష్, కొత్తపల్లి రఘు, సీతారాములు, బొల్లి రవి, బాలుచౌహాన్, నరేష్, వెంకన్న, రఫీ, రాజు, రాజేష్, వెంకట బాయ్, పద్మ, భారతి, ఉమా, భూలక్ష్మి, పుష్ప, కూతాడి పద్మ, రమ, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా మేడే దినోత్సవ వేడుకలు




టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మండలంలోని పలు చోట్ల మేడే దినోత్సవ సందర్భంగా వలు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణలు బుధవారం చేశారు. ఈ సందర్భంగా పలుపుడు మాట్లాడారు. కార్మికులంతా ఐక్యం కావాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సీపీఎం, సీపీఐ, సీఐటియు, ఎఐటియుసి, సీపీఐ ఎంఎల్ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే విజయవంతం సిఐటియు



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)– కొత్తగూడెం కార్పొరేట్ ఏరియా పరిధిలోని సెంట్రల్ వర్క్ షాప్, మెయిన్ స్టోర్, హాస్పిటల్ , హెడ్ ఆఫీస్ ప్రాంగణం లో సిఐటియు ఆధ్వర్యంలో మేడే ఉత్సవాల సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో జెండా ఎగరవేసి ప్రపంచ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు మాట్లాడుతూ 1886 మే 1న అమెరికా చికాగో నగరంలోని ఏ మార్కెట్ లో 8 గంటల పని దినాల కోసం లక్షలాది మంది కార్మికులు ప్రదర్శన పై ఆనాటి పాలక వర్గాల ఆదేశాలతో జరిగిన కాల్పులలో రక్తము నుండి పుట్టింది ఎర్రజెండా అన్నారు. ఈ పోరాట స్ఫూర్తితోనే 8 గంటల పని కోసం ప్రపంచవ్యాప్తంగా ఉద్యమాలు విస్తృతమై ఎనిమిది గంటల పని కోసం చట్టాలు చేయబడ్డాయి అని పేర్కొన్నారు. పెట్టుబడి దోపిడి ఏ దేశంలోనైనా ఒకటే కార్మిక హక్కుల అణిచివేత వేతనాల కోత, ఉద్యోగాల తొలగింపు, అభద్రత అన్ని దేశాలలో ఉన్నదని అన్నారు. పెట్టుబడిదారుల మధ్య ఐక్యత ఉన్నది కానీ ఆ స్థాయిలో కార్మికుల కార్మిక సంఘాల మధ్య ఐక్యత లేదు అందుకే దోపిడి విధానాలు అవేచ్ఛగా కొనసాగుతున్నాయి. కార్మికులు కార్మిక సంఘాలు కుల మత ప్రాంతీయ తత్వాలకు వ్యతిరేకంగా దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడితేనే కార్మిక హక్కులు కాపాడబడి పరిస్థితులు మెరుగుపడతాయని తెలిపారు. కొత్తగూడెం బ్రాంచ్ కార్యదర్శి మాట్లాడుతూ భారత దేశంలో మోడీ నాయకత్వం లోని బిజెపి ప్రభుత్వం అంతర్జాతీయ పెట్టుబడిదారులకు లొంగి గత పది సంవత్సరాలుగా ప్రభుత్వ రంగ పరిశ్రమలను కారు చౌకగా అమ్మేస్తుందని పేర్కొన్నారు. కోల్ ఇండియాకు సింగరేణికి బొగ్గు గనుల కేటాయించకుండా వేలం పాటలో పాల్గొన్నమంటున్నారని తెలిపారు. కోల్ ఇండియాను పార్ట్ పార్ట్ గా అమ్మేస్తున్నారని, రిటైర్డ్ కార్మికులకు కనీసం పెన్షన్ 10 వేలు అడుగుతుంటే మోడీ ప్రభుత్వము నిరాకరిస్తుందని అన్నారు. కార్మికులకు ఉన్న హక్కులు ఊడగొడుతూ కార్మిక కోడ్ లు తయారు చేయబడ్డాయి, బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఇప్పటికే 12 గంటల పని దినము అమలు చేయబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షులు జి రాజారావు, రాష్ట్ర నాయకులు వై వెంకటేశ్వరరావు , కొత్తపల్లి రమేష్ బాబు , సూత్రం అయిలయ్య, ఎం. వెంకటేశ్వరరావు, ఎలగొండ రఘు, శ్రీరామమూర్తి , కూరపాటి సమ్మయ్య , నాజర్, మహ్మద్ అలీ, అన్సారి, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణి లకు స్కానింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలి



గుండాల, సూర్య (మేజర్ న్యూస్) – మారుమూల గిరిజన ప్రాంతమైన గుండాల మండల కేంద్రంలో గర్భిణీలు కు స్కానింగ్ సెంటర్ లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్కానింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని నవ చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి వినతీపత్రం అందజేశారు. ఈ ప్రాంతం నుండి గర్భిణీలు స్కానింగ్ కు వెళ్ళుటకు సుమారు 60 నుండి100 కి.మీ ప్రయాణం చెసి స్కానింగ్ చేయించు కుంటున్నారని, గతంలో గుండాల ప్రభుత్వ వైద్యశాలకు స్కానింగ్ పరికరం ఇచ్చి దానిని వేరొక చోటకు పంపించారని దీంతో గర్భిణీలు అనేక అవస్థలు పడుతున్నారని తక్షణమే స్కానింగ్ మిషన్ ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా మండల కేంద్రంలో శవ పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయాలని, ఎక్రే సౌకర్యం కల్పించాలని, గుండాల ప్రభుత్వ వైద్యశాలలో మహిళా డాక్టర్ను ఏర్పాటు చేయాలని తదితర సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్కె ఆజాద్, నగేష్, వినయ్, వెంకన్న, శ్రీధర్ ,వినయ్, ఉదయ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం డిపో లో ఘనంగా మే డే వేడుకలు

కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–మే డే వేడుకలు కొత్తగూడెం డిపోలో రంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్ డబ్ల్యూ ఎఫ్ సీనియర్ నాయకులు ఎంఎన్. రెడ్డి, సీనియర్ జిల్లా ఎస్ డబ్ల్యూ ఎఫ్ నాయకులు ఏవిరెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా త్వరలో రిటైర్మెంట్ కు దగ్గర్లో ఉన్న ఎస్ డబ్ల్యూ ఎఫ్ నాయకులు బి.ఎం . కృష్ణ కండక్టర్ చే జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం ఎన్ రెడ్డి మాట్లాడుతూ ఆనాడు చికాగో నగరంలో జరిగిన కార్మిక ఉద్యమం అంచె అంచెలుగా జరిగిన పోరాట ఉద్యమంలో మే డే ఏర్పడినదని తెలిపారు. పోరాట ఫలితమే ఎనిమిది గంటల పని విధానము.. పరిస్థితుల్లో ఈ ఎనిమిది గంటల పని విధానాన్ని కూడా పెరిగే అవకాశాలు కనబడుతున్నాయన్నారు. మళ్లీ ఉద్యమం చేయాల్సిన పరిస్థితి రావచ్చేమో అని తెలియజేశారు. అందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు చట్టాలు ఒక ఉదాహరణగా చెప్పవచ్చునన్నారు. కావున భవిష్యత్తులో జరిగే పోరాటాలకు ప్రతి ఒక్కరు కూడా ఐక్య ఉద్యమం చేయవలసిన పరిస్థితి రావచ్చునని, ప్రతి ఒక్కరు కూడా ఐక్య పోరాటానికి సిద్ధం కావాలని తెలియజేశారు. అనంతరం డిపో సెక్రెటరీ వి.జాకబ్ మాట్లాడుతూ ఆర్టీసీలో భవిష్యత్తులో జరిగే పోరాటాలకు అందరూ ఐక్యంగా ఉండాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి ఎన్ రావు, శంకర్,, రాములు, శేషుబాబు, పి ఎన్ ప్రసాద్, మోహనరావు, శివ, మాధవి, కేశవరావు,పి . ఆర్ .నరసయ్య, సుదర్శన్, శివ రామ కృష్ణ,జహీర్,కే . ఎస్ . రావు , ఎం . జి . రావు మొదలగు వారు పాల్గొన్నారు..



# స్వీప్ ట్రాన్స్‌జెండర్ పర్సన్స్ అవగాహన




కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్న్యూస్) – ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటరుగా నమోదైన ట్రాన్స్‌జెండర్స్ పర్సన్ ప్రతి ఒక్కరు గుర్తింపు కార్డులతో వచ్చి తప్పకుండా తమ ఓటుహక్కును ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా అన్నారు. బుధవారం పార్లమెంట్ లోక్‌సభ ఎన్నికల్లో స్వీప్ అవగాహన కార్యక్రమంలో భాగంగా ట్రాన్స్‌జెండర్‌కు జిల్లా సమీకృత కార్యాలయంలోని సమావేశ మందిరంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వీప్ అవగాహన కార్యక్రమంలో ట్రాన్స్‌జెండర్ చురుకుగా పాల్గొంటున్నారన్నారు. ఓటు ఉన్నవారిని ఓటింగ్‌లో పాల్గొనే విధంగా ప్రోత్సహించి 100% పోలింగ్ అయ్యేవిధంగా కృషి చేయాలని పోలింగ్ ప్రదేశాల్లో షెడ్‌లు, కార్పెట్‌లు, మంచినీటి సదుపాయం, వీల్‌చైర్ సదుపాయాలు, ఇంటి నుండి పోలింగ్ ప్రదేశాలకు ఆటో రవాణ సౌకర్యాం ఏర్పాటు చేయడం జరగిందన్నారు. ఈ సదుపాయాలు అవసరమైన ఓటర్లు తప్పకుండా ఉపయోగించుకోవాలని అవసరమైన వారికి తెలియచేయాలని కోరారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడిస్ యం.విద్యాచందన, జిల్లా దివ్యాంగుల, వయోవృద్ధుల, ట్రాన్స్‌జెండర్స్ ఎన్నికల నోడల్ అధికారి రంగారావు, డిపిఎం నాగజ్యోతి, ట్రాన్స్‌జెండర్ గురువులు ఈశ్వరమ్మ, జానకి, సీత, లావణ్య, లాలాస సిబ్బంది ఎ.నరేష్, పి.వరప్రసాద్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



## డా.జి.యస్.ఆర్. చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా కార్మికదినోత్సవ వేడుకలు



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్ )– మే 1న ప్రపంచ కార్మిక దినోత్సవ సందర్భంగా డా.జి.యస్.ఆర్. చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డా.జి.యస్.ఆర్.ట్రస్ట్ చైర్మన్ డా.గడల శ్రీనివాసరావు ఆదేశం మేరకు మేడే కార్మిక దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ కో ఆర్డినేటర్ మోదుగు.జోగారావు మేడే శుభాకాంక్షలు తెలియజేస్తూ, డా.బి.ఆర్.అంబేద్కర్ భారత రాజ్యాంగంలో కార్మికుల కోసం పొందుపరిచిన కార్మిక హక్కుల గురించి వివరిస్తూ, వివిధ వృత్తులలో పనిచేస్తున్న ట్రస్ట్ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ మేనేజర్ చంద్రగిరి.అంజి, డి.వి.యస్.యన్.ప్రసాద్, కంకణాల.ఉజ్జీవ్ రావు, కె.దివ్యా,యం.బిందు, యల్.అనుష, యం.కోటేశ్వరీ, కె.నవ్యా,యల్.నరేష్, యం.రామరాజు, బి.రమేష్,యం.రాజేష్, యల్.రమేష్, కె.హనుమంతు పాల్గొన్నారు.

## పాక రాజనర్సు పార్థివదేహాన్నికి నివాళులు అర్పించిన సిఐటియు బృందం



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)– కొత్తగూడెం మధుర బస్తి ఏరియాలో పాక రాజనర్సు పార్దవ దేహాన్ని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు , బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు విజయగిరి శ్రీనివాస్ , గాజుల రాజారావు సమ్మయ్య సందర్శించి నివాళులర్పించి సంతాపాన్ని తెలిపారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ పాక రాజనర్సు (75) సం. రాలు, అనారోగ్య కారణాలతో మృతి చెందారని పేర్కొన్నారు . ఆయన ఆర్టీసీలో అకౌంట్స్ ఆఫీసర్గా పనిచేసే రిటైర్డ్ అయ్యారని, ఆఫీసర్ కాకముందు ఆయన ఏఐటియుసి కార్మిక సంఘంలో పనిచేస్తూ కార్మికుల హక్కుల కోసం, వారి సమస్యలపై పోరాటాలు చేశారని, కార్మిక పక్షపాతి ఆయన అని తెలిపారు. మంచి స్పోర్ట్స్ మెన్ బ్యాట్మెంటన్ ప్లేయర్ అని, ఆదర్శ ప్రాయుడని అన్నారు.

# భద్రతా వారోత్సవాల్లో బాగంగా ప్రమాదాలకు గురికాకుండా ఉండాలి



– జిల్లా ఆపరేషన్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ కె.రమేష్



కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – విద్యుత్ భద్రతా వారోత్సవాల్లో భాగంగా విద్యుత్ ఉద్యోగులు తమ విధి నిర్వహణలో విద్యుత్ సంస్థ సూచించిన భద్రతా సూత్రాలను పాటిస్తూ విద్యుత్ ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని జిల్లా ఆపరేషన్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ కె.రమేష్ సూచించారు. బుధవారం స్థానిక భజనమందిర్ సబ్‌స్టేషన్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. గత ఆర్థిక సంవత్సరంతో పోల్చితే ఈ ఆర్థిక సంవత్సరంలో విద్యుత్ సరఫరాలో అంతరాయాలను 30% మేరకు తగ్గించడం జరిగిందన్నారు. పెరుగుతున్న విద్యుత్ అవసరాల దృష్ట్యా పట్టణంలోని ప్రగతినగర్ సబ్‌స్టేషన్‌లో, పాల్వంచలోని ఇందిరానగర్ సబ్‌స్టేషన్‌లో ఒక్కొక్క దానికి రూ.65 లక్షల వ్యయంతో 5.0 ఎంవిఏ అదనపు పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశామన్నారు. విద్యుత్ సరఫరాలో లోవోల్టేజి సమస్యను అధిగమించేందుకు నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం కొత్తగా 30 విద్యుత్ నియంత్రికల ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలను తగ్గించుటకు 40 ఎబిస్విచ్‌లు విద్యుత్ నియంత్రికల వద్ద, 22 ఎబిస్విచ్‌లు 11 కెవి లైన్లలో ఏర్పాటు చేశామన్నారు. విద్యుత్ వినియోగదారులు, ప్రజలు విద్యుత్ ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు.

# కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలి




– కాంగ్రెస్‌కు మద్దతు తెలిపిన ముస్లిం వెల్ఫేర్ సొసైటీ

పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) – దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని క్రమం తప్పకుండా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘురాంరెడ్డి గెలిపించాలని పాల్వంచ ముస్లీం వెల్ఫేర్ సొసైటి అధ్యక్షులు ఎస్.ఎ.రెహమాన్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో రెహమాన్, కార్యదర్శి ఖాజమియా, చీఫ్ అడ్వజర్ సయ్యద్ రషీదులు మాట్లాడుతూ ఖమ్మం ఎంపి అభ్యర్థిర రఘురాంరెడ్డికి మద్దతు తెలియచేస్తూ అలాగే 7 అసెంబ్లీ స్థానాల్లో ముస్లీంలందరు కూడా మద్దతు ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. బిజెపి, బిఆర్ఎస్ రాక్షసపాలనను అంతమొదించాలని కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కె.గౌస్‌పాషా, అంజద్, ఖాజ, కరీం, ఎస్‌కె.కరీం, ముజాహిత్, ఖాజా, అజిముద్దీన్, సుద్దాం, పాషా, తదితరులు పాల్గొన్నారు.

# మేడే స్ఫూర్తితో కార్మికవర్గ ఐక్యతతో మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించుదాం

– సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య



కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్) – మేడే స్ఫూర్తితో కార్మికవర్గ ఐక్యతతో కార్మిక చట్టాలను కాల రాస్తున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. స్థానిక మంచికంటి భవన్లో మేడే కార్యక్రమం జరిగింది.ముందుగా అన్నవరపు కనకయ్య అరుణ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 8 గంటల పని విధానం కావాలని అమెరికా దేశం చికాగో నగరంలో కార్మికులు చేసిన పోరాటం యావత్ ప్రపంచానికి దిక్సూచిగా మారిందని మేడే అమరవీరుల పోరాటం ఫలితంగానే నేడు ప్రపంచవ్యాప్తంగా 8 గంటల పని విధానం అమల్లో ఉందని ఆయన గుర్తు చేశారు. భారతదేశంలో కూడా చికాగో కార్మిక పోరాట స్ఫూర్తితో స్వాతంత్ర్యాన్ని కంటే ముందే మన భారతదేశంలో కార్మిక వర్గం పోరాడి అనేక చట్టాలను సాధించిందని గుర్తు చేశారు. నేడు నరేంద్ర మోడీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చాక కార్మికులు సాధించిన కార్మిక చట్టాలను నాలుగు కోడలుగా మార్చి తిరిగి కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా తయారు చేసే విధానాలు తీసుకొచ్చిందని ఆయన విమర్శించారు. కష్టాన్ని నమ్ముకున్న కార్మిక వర్గానికి సరైన వేతనాలు ఇవ్వకుండా ఉండడమే కాకుండా కార్మిక వర్గం ఐక్యం కాకుండా మతము కులం పేరు తోటి సున్నితమైన అంశాలను ముందుకు తీసుకువచ్చి అసలు సమస్యలను పక్కదోవ పట్టించే కుట్రలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. కార్మిక చట్టాలు సాధించడానికి కులాలు, మతాలకతీతంగా పోరాడిన కార్మిక వర్గం నేడు కులం పేరుతో మతం పేరుతో విభజిస్తున్న బిజెపి మతవాద రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని ప్రస్తుతం జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపికి వ్యతిరేకంగా ఓటు వేసి మరో పోరాటానికి శ్రీకారం చుట్టాలని ఆయన పిలుపునిచ్చారు. నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించితేనే కార్మిక హక్కులు రక్షించబడతాయని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏజె రమేష్, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి మంద నరసింహారావు సీనియర్ నాయకులు యంయన్.రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, కొండపల్లి శ్రీధర్, భూక్య రమేష్, నాయకులు జునమాల నగేష్, జయశ్రీ, నందిపాటి రమేష్, ఎమ్మెస్ ప్రకాష్, కే.హెచ్.ప్రసాద్, రమేష్ బాబు, పాషా, బాలకృష్ణ, రాములు, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – 138వ "మే డే" సందర్భంగా కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్లో గల సెంట్రల్ ఐఎన్టి యుసి ఆఫీస్‌లో బుధవారం జనరల్ సెక్రెటరీ త్యాగరాజన్ అధ్యక్షతన కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితాంబరావులతో కలిసి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కార్మిక దినోత్సవం యొక్క మూలాలు మనకు 19వ శ తాబ్దంలో కనిపిస్తాయి. అప్పుడు అమెరికాలో కార్మికులు తమ హక్కుల కోసం పోరాడారు. 1 మే 1886లో దాదాపు 2 లక్షల మంది కార్మికులు 8 గంటల పనిదినాన్ని డిమాండ్ చేస్తూ భారీ సమ్మెకు దిగారు. అమెరికాలో ప్రారంభమైన ఈ ఉద్యమం అటు ఐరోపా దేశాలకు కూడా పాకింది. 1916లో తొలిసారిగా రోజుకు 8 పని గంటలు మాత్రమే అన్న డిమాండ్‌కు ప్రభుత్వం అంగీకారం తెలిపింది.ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ మెంబర్లు ఆల్బర్ట్, కాల్వ నాగ భూషణం,గుత్తుల సత్యనారాయణ, అభిషేక్, కార్పొరేట్ బ్రాంచ్ సెక్రటరీ మహేష్‌కుమార్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపతి రావు ఫిట్ కార్యదర్శులు గోపు కుమార్ స్వామి, సిహెచ్ సాగర్, పోశం శ్రీనివాస్, ఎస్. లక్ష్మణరావు, విప్లవ రెడ్డి, జల్లి కిరణ్, పి ఆర్.సి.రెడ్డి, దుర్గ ప్రసాద్, జె.శ్రీనివాస్, సురేంద్ర బాబు, సిహెచ్.శ్రీనివాస్, సుధాకర్, పరశురాం, నరేష్, రమేష్, రాజశేఖర్, ఐఎన్టి యుసి నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

# మేడే జెండా ఆవిష్కరించిన కాపుకృష్ణ



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – టీబీజీకేఎస్ జనరల్ సెక్రెటరీ కాపుకృష్ణ రామవరం టీబీజీకేఎస్ ఆఫీసులో మే డే సందర్భంగా జెండా ఆవిష్కరించడం జరిగింది. టీబీజీకేఎస్ రామవరం ఆఫీసులో మే డే సందర్భంగా జెండా ఆవిష్కరించడం జరిగింది. టీబీజీకేఎస్ జనరల్ సెక్రెటరీ కాపుకృష్ణ రీజనల్ సెక్రెటరీ కూసాని వీరభద్రం మాట్లాడుతూ కార్మికులంతా ఐక్యంగా ఉండాలని ఏ సమస్య వచ్చినా పరిష్కరించడానికి టీబీజీకేఎస్ యూనియన్ ముందుంటుందని ఇప్పటివరకు టీబీజీకేఎస్ యూనియన్ అవతరించిన నాటి నుండి గుర్తింపు సంఘముగా ఉన్న నాటి నుండి కార్మికుల అనేక హక్కులు సాధించి పెట్టడం జరిగిందన్నారు. దాదాపు కార్మిక పిల్లలకు కారుణ్య నియామకాల ద్వారా 14 వేల ఉద్యోగాలు కల్పించడం జరిగిందని, డైరెక్ట్ నోటిఫికేషన్ ల ద్వారా 6000 ఉద్యోగాలు కల్పించడం జరిగిందన్నారు. పెండింగ్లో ఉన్న మెడికల్ అన్ ఫిట్ అయ్యి సీరియల్ లో ఉన్న 3200 మందికి కార్మిక డిపెండెంట్లకు ఒకే దఫా ఉద్యోగాలు కల్పించిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారిది టిబిజికేఎస్ యూనియన్ అని అన్నారు. కార్మికుల పక్షాన ఉంటూ కార్మికుల నోట్లో నాలుకగా మెదులుతుందని అన్నారు. ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకులు తోగరు రాజశేఖర్ టీబీజీకేఎస్ నాయకులు తుమ్మ శ్రీనివాస్, గడప రాజయ్య, బుర్ర్గుల రవికుమార్, విజయ్,మురళి, బెనర్జీ, వెంకటేష్, జైపాల్, సూరజ్, శైలేష్, అరుణ్, అమరేందర్, చందు బిఆర్ఎస్ నాయకులు కాజా, తదితరులు పాల్గొన్నారు.



# ఎంపి కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డి గెలుపుకు కృషి చేయాలి



**– సమావేశంలో మిత్రపక్షాల నాయకులు**

కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) – మిత్రపక్షాలు బలపరిచిన సిపిఐ సిపిఎం, టీజేఎస్ ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి విజయానికి కృషి చేస్తూ అత్యధిక మెజారిటీతో గెలిపియాలని ఇన్చార్జెస్గా నాగేంద్ర త్రివేది , బోయినపల్లి సురేష్ , ఎండి రజాక్ కోరారు. బుధవారం రామవరం కాంగ్రెస్ ఆఫీసులో 7 వార్డుల నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీమణి పొంగులేటి మాధురి రామవారం నందుగల పాత పోస్ట్ ఆఫీస్ గ్రౌండ్‌లో మహిళలతో ఆత్మీయ కలయిక ద్వారా ఎంపీ అభ్యర్థి అయినటువంటి రామసహాయం రఘురాం రెడ్డి గెలుపు కోసం ఓటర్లను అభ్యర్థించడం జరుగుతుందన్నారు. లాగే పార్టీలో చేరికలు కూడా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య కాంగ్రెస్ కార్యకర్తలు శ్రీనివాస్ రెడ్డి సత్యరాజ్, మోహన్, హుస్సేన్, సమ్మయ్య, సారంగపాణి, జానీ, హరి సింగ్, నాగరాజు, అబ్బాస్, ప్రదీప్, శ్యాంనాయక్, రామచంద్ర, వాలి, కే.శివ, జావిద్.ఎం కొమురయ్య, కే.మధు, ఆర్ శ్రీనివాస్, చింటూ, బత్తిని రాజశేఖర్, శ్రీను, బి.శ్రీను, కే.ప్రవీణ్, అయూబ్ షేక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్టూ ఆధ్వర్యంలో ఘనంగా 138వ మేడే కార్యక్రమం




కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – భారత కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం కొత్తగూడెంలో 138వ మేడే సందర్భంగా ఎర్రనిజెండాలు ఆవిష్కరించడం జరిగింది. చికాగో అమరవీరుల చిందించిన రక్తంతో ఎరుపెక్కిన అరుణ పతాకాన్ని ఐఎఫ్టియు కార్యాలయం వద్ద జిల్లా అధ్యక్షులు ఎల్.విశ్వనాథం ఎగరవేశారు. సెంట్రల్ వర్క్‌షాప్, హెడ్ ఆఫీస్,మెయిన్ వర్క్ షాప్, ఏరియా వర్క్స్ షాప్ వద్ద జిఎల్ బికేఎస్ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఎల్.విశ్వనాథం మాట్లాడుతూ 1886లో 8 గంటల పని సాధించేందుకు వేతనాల పెంపుదల, కార్మికుల సౌకర్యాల కొరకు అమెరికా దేశంలోని చికాగో నగరంలో కార్మికులు పారిశ్రామిక సమ్మెను చేపట్టారని ఈ సమ్మెపై యజమానులు పాలకులు సాగించిన ధమనకాండ ఫలితంగా ఏడుగురు కార్మికులు అమరత్వం పొందారని వివరించారు. దేశ భద్రత కోసం, దేశ సంపద రక్షణ కోసం కార్మిక వర్గం మనుగడ కోసం మోడీ ప్రభుత్వాన్ని గద్దదించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జి.ఎల్.బి.కె.ఎస్ రాష్ట్ర, రీజియన్ నాయకులు కాపు కృష్ణ, సంజీవరావు, అలీముద్దీన్, ఐఎఫ్టియు జిల్లా నాయకులు గట్టయ్య, ఎల్.మారుతీరావు, పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్య దర్శి వీరమల్ల సురేష్, పెద్దబోయిన వెంకటేష్, వాసు, తదితరులు పాల్గొన్నారు.



# బసవయ్యను సన్మానించిన రజాక్

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – సింగరేణి సంస్థలోని హెడ్ ఆఫీస్ (కార్పొరేట్) వెల్ఫేర్ వింగ్‌లో జనరల్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తూ మంగళవారం పదవి విరమణ చేసిన కె. బసవయ్య ను కొత్తగూడెం ఏరియా ఐఎన్‌టియూసి ఉపాధ్యక్షులు రజాక్ మర్యాద పూర్వకంగా కలుసుకొని శాలువతో సత్కరించారు. వారు ఉద్యోగ నిర్వహణలో కార్మికులకు ఎనలేని సేవలు అందించా రని వారిని కొనియాడారు. ఆరోగ్యంగా ఉండాలని వారికి అష్టైశ్వర్యాలు కలిగి కుటుంబంతో రిటైర్మెంట్ లైఫ్ గడపాలని ఆకాంక్షించారు. అనంతరం హెడ్ ఆఫీస్ నందు వెల్ఫేర్ వింగ్ జి.యం.గా బాధ్యతలు స్వీకరించిన సామ్యూల్ సుధాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి స్వాగతం పలికారు. ఉద్యోగులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కోరారు.



## కారు దిగి హస్తం గూటికి చేరిన ఎంపీటీసీ లంక విజయలక్ష్మి

చంద్రుగొండ, సూర్య (మేజర్‌న్యూస్) – బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు తిప్పనపల్లి ఎంపీటీసీ లంకా విజయలక్ష్మి బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బుధవారం రాష్ట్ర నాయకులు తాళ్లూరి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎంపీటీసీ లంక విజయలక్ష్మి, మాజీ వార్డు సభ్యులు, తన అనుచరులతో కలిసి రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ ఈ సందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ.. మండల పార్టీలో ఉన్న అంతర్గత విభేదాల వల్లే తాను పార్టీ మారాల్సి వచ్చిందన్నారు. తనని నమ్ముకున్న నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తుల, అభిప్రాయం మేరకు తాను కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. పార్టీలో చేరినవారు మాజీ వార్డు సభ్యులు వాసం కన్నమ్మ, బొల్లెపోగు నాగేష్, గ్రామస్తులు రామిశెట్టి శ్రీనివాసరావు, దుంప అర్జున్, సయ్యద్ హుస్సేన్, యతిరాజు, సిద్దయ్య, లంక మధు, ఉన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, లగడపాటి రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# ఇఫ్టూ ఆధ్వర్యంలో మేడే జెండా ఆవిష్కరణలు

**– ఎర్రజెండా సాక్షిగా కార్మిక హక్కులకై కొట్లాడుదాం – ఇఫ్టూ**

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – ప్రపంచ కార్మికులారా ఏకంకండి అంటూ ఈ 138వ మే డే జెండాలను కొత్తగూడెంలోని రైటర్‌బస్తీ, బాబు క్యాంపులలో భారత కార్మిక సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. మేడే కార్యక్రమానికి కృష్ణ అధ్యక్ష వహించగా కొత్తగూడెం ఏరియా అధ్యక్ష కార్యదర్శులు మోత్కూరి మల్లికార్జునరావు, నేమిళ్ల సంజీవ్ మాట్లాడుతూ సామ్రాజ్యవాదం పెట్టుబడి దారిదేశమైన అమెరికాలోనే ఈ ఎర్రజెండా పుట్టిందని ఆనాడే కార్మికుల హక్కుల కోసం పని దినాల కోసం హీరోచితమైన పోరాటాలు నిర్వహించి కార్మిక హక్కులను సాధించిందన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇప్పటికే మళ్ళీ అధికారంలోకొస్తే రాజ్యాంగాన్ని రద్దుచేసి మనుధర్మ శాస్త్రాన్ని తీసుకొస్తామని కార్మిక హక్కులు ఉండవని నూతన చట్టాలు అమలులోకి వస్తాయని బహిరంగంగా ప్రకటిస్తూ ఎన్నికలు అంటే ఇక ఒకే ఎలక్షన్స్ ఉంటాయని ప్రజల్ని భయభ్రాంతులకు గురిచేస్తూ పాలన కొనసాగిస్తున్నారని వారన్నారు. కాపాడుకునే విధంగా ఉండాలని ఆస్ఫూర్తితో మనందరం పనిచేయాల్సిన బాధ్యత ఉందని వారి సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు ఏరియా నాయకులు కరుణ, నాగలక్ష్మి, కృష్ణ, నరసింహ, సంధ్యా, రామకృష్ణ, భగవాన్ రమేష, కిషోర్, రాధా, మరియా, లక్ష్మీ, వెంకటేశ్వర్లు, రాజు, శ్రీను, నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.



## పోలింగ్ సమయం పెంపు..

కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..
ఈ నెల నిర్వహించే పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సమయాన్ని పెంచుతున్నట్లు సి ఈ సి వికాస్ రాజు ప్రకటనలో తెలిపారు. ఎండ తీవ్రత దృశ్య రాజకీయ పార్టీల విజ్ఞప్తి మేరకు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఈ నెల13న జరిగే పార్లమెంట్ ఎన్నికకు ఓటు వినియోగించుకోవాలని కోరారు.

## బిజెపి దళిత మొర్చా నాయకుడికి పరామర్శ



బోనకల్, సూర్య (మేజర్ న్యూస్): కొత్తగూడెంలో జరిగిన బిజెపి పార్టీ ఎన్నికల బహిరంగ సభ వెళ్లి వడదెబ్బకు గురై చికిత్స పొందుతున్న దళిత మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు తాళ్ళూరి సురేష్ ను ఆ పార్టీ సీనియర్ నాయకులు దొంతు జ్వాలా నరసింహారావు, బిక్షపతి, జిడుగు వేంకటేశ్వర్లు బుధవారం పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని గురించి అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకుని ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. సురేష్ ను పరామర్శించిన వారిలో బిజెపి నాయకులు జంపాల రవి, బంధం నాగేశ్వరరావు, కాలసాని పరశురాం ఉన్నారు.

## మతోన్మాద బీజేపీని ఓడించాలి

### –S.K. ఖాసీం



కొణిజర్ల,సూర్య(మేజర్ న్యూస్)...
జరగబోవు పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని ఓడించాలని సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ వైరా డివిజన్ కార్యదర్శి ఎస్కె.ఖాసీం పిలుపు నిచ్చారు. 138వ మేడే సందర్భంగా గుబ్బగుర్తి,రామనరసయ్య నగర్ గ్రామాలలో కార్మికులకు అండగా నిలిచిన సందర్భాన్ని పురస్కరించుకుని జెండాను ఎగురవేశారు. బుధవారం నిర్వహించిన మేడే సందర్భంగా ఆయన మాట్లాడుతూ..హక్కుల సాధనకై ప్రపంచ కార్మికులారా ఏకం కండి,ఈ దేశంలో మతాలకు,కులాలకు చిచ్చు పెట్టుతున్న మతోన్మాద బిజెపి పార్టీని తరిమికొట్టాలి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనేక పోరాటాల ద్వారా కార్మికులు సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడు నిర్మించి కార్మికులకు తీరని ద్రోహం చేసిందని అన్నారు. బిజెపి పది సంవత్సరాల కాలంలో అనేక ప్రభుత్వ సంస్థలు ఎల్ఐసి ఎయిర్ పోర్ట్ ఓడరేవులు రోడ్డు మార్గాలను ప్రైవేటు కంపెనీలైన అదాని అంబానీ తదితర కుబేరులను అప్పనంగా కట్టబెట్టిందని ఆవేదన వ్యక్తంచేశారు. మతోన్మాద బీజేపీని ఓడించాలని ఈరోజు దేశం లోమైనార్టీ క్రిస్టియన్ లు ఎస్సీ ఎస్టీలు బీసీలు ఇతర వెనకబడ్డ వర్గాల పైన దాడులు చేస్తున్నదని దేశంలో బిజెపి అధికారుల్లోకొస్తే ప్రజలకు రక్షణ ఉండదని, రైతాంగం పైన ఆర్థిక దాడి జరుగుతుందని అంబానీ అదాని లకు దేశంలో ఉన్న అడవులు ఖనిజ సంపద మొత్తం అప్పజెప్పడానికి ప్రయత్నం చేస్తున్నదని ప్రపంచ కార్మికులారా ఏకంకండి. పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప. మేడే అమరవీరులకు జోహార్ అర్పిస్తూ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బానోత్ కిషన్, ఆంబోతు భాష, ఆరెంపుల నాగేశ్వరరావు, దాసరి శ్రీను, కుమ్మరి గరటయ్య, భూక్య శంకర్, ధరావతలాలు , బంటు లచ్చన్న,బండారి దేవేందర్, తడికమళ్ళ సీతయ్య, గుమ్మల్ల వెంకటి, భానోత్ రతన్. భూక్య నాగేశ్వరరావు రామన్నపేట వీరబాబు.

## సిపిఎం ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ కార్మిక దినోత్స

### –సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు.



వైరా.సూర్యమేజర్ న్యూస్:ఃు
ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా సిపిఎం కార్యాలయం, సుందరయ్య నగర్ లో ఘనంగా నిర్వహించారు. సిపిఎం కార్యాలయం బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్ వద్ద ఎర్రజెండా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు , సుందరయ్య నగర్ లో పారుపల్లి చంద్రశేఖర్ బాబు, లీలా సుందరయ్య నగర్ లో ఎస్ కె జమాల్, బ్రహ్మణపల్లి లో కొంగర నాగేశ్వరరావు ఆవిష్కరించారు .
ఈ సందర్భంగా సిపిఎం వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్ అధ్యక్షతన జరిగిన సభలో బొంతు రాంబాబు మాట్లాడుతూ 140 సంవత్సరాల క్రితం కార్మికులు, శ్రామిక వర్గం పనిగంటలు తగ్గింపు కోసం పోరాటం చేసి విజయం సాధించారు అని అన్నారు, చికాగో కార్మిక పోరాటం అనేక హక్కులు సాధించిపెట్టింది అని అన్నారు, నేడు కార్పొరేట్ అధిపత్యం లో ఉత్పత్తి ప్రపంచ వ్యాప్తంగా పనిగంటలు సమస్య మరింత తీవ్రతరం చేసింది అన్నారు, అమెరికా, బ్రిటన్ ప్రభుత్వాలు నిరుద్యోగ సమస్యలు నుండి తప్పించుకున్నుటకు అనుసరిస్తున్న విధానం భారత యువ ఇంజనీర్లు భవిష్యత్తు డోలాయానాం లో నెట్టుతుంది అన్నారు, ప్రజాస్వామిక, కార్మిక హక్కుల పరిరక్షణ కు ప్రజలు సంఘటితం కావాలి అని అన్నారు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం మాట్లాడుతూ ప్రజస్వా, లౌకిక శక్తులను వచ్చే ఎన్నికల్లో గెలిచేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు మల్లెంపాటి వీరభద్రం, మాజీ ఎంపిపి బొంతు సమత, సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు మచ్చా మణి మల్లెంపాటి రామారావు, చింతనిప్పు చలపతిరావు కమిటీ సభ్యులు పైడిపల్లి సాంబశివరావు హరి వెంకటేశ్వరరావు, గుమ్మా నరిసింహారావు, కొంగర సుధాకర్,గుడిమెట్ల మోహన్ రావు,మల్లెంపాటి ప్రసాద్, తోట కృష్ణవేణి, లక్ష్మి తులసి, రుద్రాక్షల నరిసింహా చారి,పద్మావతి,నారి కొండ. అమరేంద్ర , కామినేని రవి, చిత్తారు మురళి , ఎస్ కె పాషా, వడ్లమూడి మధు, ప్రేమ్, హైమంత్ మైకేల్పాల్గొన్నారు.

## ప్రపంచ కార్మిక దినోత్సవ మే డే సందర్భంగా వివిధ ప్రాంతాల్లో

### –ఐఎన్టియుసి,సిఐటియు, ఐఎఫ్టియు ఆధ్వర్యంలో
### –కార్మికుల జండాలను ఆవిష్కరించిన నాయకులు
### –ఐఎన్టీయూసీ జెండా ఆవిష్కరించిన మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి






నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్
మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో ప్రపంచ కార్మిక 138వ దినోత్సవం సందర్భంగా ఐఎన్టీయూసీ, సిఐటియు, ఐఎఫ్టియు ఆధ్వర్యంలో కార్మికులకు గుర్తుగా ఉన్న జండాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నేలకొండపల్లి మండల కేంద్రంలో ఐఎన్టీయూసీ మండల అధ్యక్షుడు గోపి ఉపేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జండా ను ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులంతా ఐక్యంగా ఉండి హక్కును సాధించుకోవాలని కోరారు. హక్కుల సాధనలో కార్మికులంతా ఐక్యంగా ఉండాలని సూచించారు. ఐక్యంగా చేసే ప్రతి పని ఫలితం సాధిస్తుందని చెప్పారు. కార్మికులంతా కలిసికట్టుగా ఉండి హక్కును సాధించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షుడు గోపి ఉపేందర్, ఐఎఫ్టియు పాలేరు ఏరియా కమిటీ కార్యదర్శి పగిడి కత్తుల రామదాసు,సిఐటియు జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు ,వివిధ పార్టీల జిల్లా మండల నాయకులు, కార్మిక సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంటు ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ప్రకటించిన

### – తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్)
పెళ్లూరి విజయ్ కుమార్ అధ్యక్షన ఖమ్మంలో జరిగిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ సమావేశంలోలి తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కే వి కృష్ణారావు ముఖ్యులు మాట్లాడుతూ 2024 మే 13 న జరిగే పార్లమెంటు ఎన్నికలలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలనీ తద్వారా మతోన్మాద శక్తులను ప్రేరేపించే ఎన్డీఏ కూటమిని ఓడించాలని వక్తలు పేర్కొన్నారు. భారత దేశంలో ప్రజాస్వామ్యఖు ని,రాజ్యాంగాన్ని మార్చాలనే ప్రయత్నం బి.జే.పి పార్టీ దాని మిత్ర పక్షం చేస్తున్నాయని, రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతిపౌరుడిపై ఉందని అందుకే లౌకిక శక్తులైన ఇండియా కూటమిని గెలిపించాలని పిలుపునిచ్చారు.

**మతోన్మాద శక్తుల దాడినీ ఖండించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్**

ఈ సంధర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ముఖ్యులు మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీలో లౌకిక కవులు కళాకారులు రచయితల సమూహంపై మతోన్మాద శక్తుల దాడులను ఖండిస్తూ,దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు గోపాగని శంఖరావు,భూక్యా రాంబాబు నాయక్,బట్టు రాజేందర్,బెల్లంకొండ నాగేశ్వరావు,ఎం.డి వసీం,భాస్కర్ రెడ్డి, పద్మచారి, బాసాటి హనుమంతరావు, మోతీలాల్ నాయక్, గద్దె వెంకట్రామయ్య, దేవిరెడ్డి విజయ్,మహిళలు: రెడ్డిబొయిన వరలక్ష్మి, విక్టోరియా,అనంతలక్ష్మి, ధనలక్ష్మి, కృష్ణవేణి,పద్మ, స్వరూపరాణి, నిర్మల, విజయకుమరి. ఉమా తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):** మండలంలోని రాయన్నపేట, కలకోట, మోటమర్రి గ్రామాలలో బుధ వారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఆ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. పార్టీ పతాకాన్ని ఆ పార్టీ సమితి కార్యదర్శులు ఎగురవేశారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి వెంగళ ఆనందరావు మాట్లాడుతూ కార్మిక రాజ్యం వచ్చినప్పుడు కార్మికుల పూర్తి హక్కులను రక్షించుకోగలుగుతామని కార్మిక చట్టాలు అమలు జరుగుతాయ అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులకు తూము రోషన్ కుమార్, నాయకులు ఏలూరు పూర్ణచంద్, రమేష్, నాగేశ్వరరావు, తూము కోటయ్య ,కొంగర రామారావు, బొమ్మినేని కొండలరావు, బొమ్మినేని నాగేశ్వరరావు, మాతంగి శ్రీను, నరేంద్ర, మరిదు పుల్లయ్య, మరిదు శ్రీను, గుడిదవెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ప్రవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ కాంగ్రెస్‌కు మద్దతు..



**కొణిజర్ల,సూర్య (మేజర్ న్యూస్)...** తోరలో జరగబోవు పార్లమెంట్ ఎన్నికల్లో ప్రవేట్ ఎలక్ట్రికల్ వర్కర్ల మద్దతు కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ప్రకటించారు.ఆ సంఘం అధ్యక్షులు చల్లా. వెంకన్న,కార్యదర్శి దేవర.నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 138వ మేడే ఉత్సవాన్ని కార్యక్రమాన్ని బుధవారం గణంగా నిర్వహించారు.ముందుగా స్థానిక మండల కేంద్రంలో గల యూనియన్ కార్యాలయం వద్ద కార్మిక జెండాను ఎగురవేసి ఎలక్ట్రికల్ వర్కర్ల ఐక్యతను సాటుతూ నినాదాలు ఇచ్చి తమ హక్కుల సాదనకై అమరుల స్ఫూర్తిని స్మరిస్తూ వారికి నివాళులు అర్పించారు.అనంతరం మండలకమిటి సమావేశాన్ని మాజీ అధ్యక్షులు సమక్షంలో నిర్వహించిన సమావేశంలో చల్లా. వెంకన్న మాట్లాడుతూ..ఎన్నో ఎడ్లుగా ఎలక్ట్రికల్ పనిని నమ్ముకొని జీవిస్తున్న కార్మికులకు ప్రభుత్వమే భీమపాలసి ఏర్పాటుచేయాలని,వృత్తి లో చనిపోయిన కార్మికునికి 10లక్షల ఏక్సిగ్రెస్ ఇవ్వాలని,55 సమత్సరాలు పై బడిన కార్మికునికి ఆసరా పింక్షన్ ఇప్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వంలో మా సమస్యలపై ఎన్నో సార్లు విన్నవించినా ఆనాటి పాలకులు ఎవ్వరు పట్టించుకోలేదని మా న్యాయమైన డిమాండ్లు కాంగ్రెస్ ప్రభుత్వం తీరుస్తుందన్న నమ్మకంతో ఆ పార్టీకి మండలంలో పనిచేస్తున్న సుమారు300 మంది కార్మికులు మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు.ఈ వేడుకల్లో సీనియర్ కార్మికులు రొంటే.సాంబయ్య,ఘని, ఉపేందర్, వీరన్న,కొండలరావు, సుమన్,నాగేశ్వరావు,కోటి,భాస్కర్,చారి పాల్గొన్నారు.

# బి ఆర్ఎస్ పార్టీకి కామేపల్లి మండల అధ్యక్షుడు రాజీనామా!

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



పార్లమెంట్ ఎన్నికలవేళ టిఆర్ఎస్ పార్టీకి కామేపల్లి మండలం లో మరో ఎదురు దెబ్బ తగిలింది ఆ పార్టీ మండల అధ్యక్ష పదవి కి రాజీనామా చేస్తున్నట్టు ధనియాకుల హనుమంతరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ఎర్రజెండా బడుగు వర్గాలకు అండా

## -పల్లె పల్లెలో వాడ వాడల ఎగిరిన మేడే జెండా..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి మే 01)ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే ను కార్మిక, కర్షకులు బుధవారం కారేపల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు.. కారేపల్లి లో సిపిఎం, సీపీఐ, సీపీఐ(ఎంఎల్) సీఐటీయూ ఆధ్వర్యంలో కారేపల్లి, కారేపల్లి క్రాస్ రోడ్‌లోని పార్టీ,కార్యాలయాలు,విశ్వనాధపల్లి, బొక్కలతండా, ఉసిరికాయలపల్లి, చీమలపాడు, బాజుమల్లాయిగూడెం, పాటిమీదిగుంపు, మాధారం, గుంపెళ్ళగూడెం, మొట్లగూడెం, మాణిక్యారం,ఎర్రబోడు, గాదెపాడు, ఒడ్డుగూడెం,గాంధీనగర్, రేలకాయలపల్లి, చర్లపల్లి గ్రామాల్లో మేడే సంధర్బంగా ప్రధాన కూడళ్లలో ఎర్రని తోరణాలతో అలకరించి ఎర్రజెండాను ఎగరవేసి ఉత్సవాన్ని ఘనంగా జరిపారు. ఈసందర్భంగా జరిగిన సభల్లో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర, వజ్జా రామారావు, మాజీ సర్పంచ్ బానోత్ బన్సీలాల్, ఎన్డీ నేతలు వై.ప్రకాశ్, ఎన్వీ రాకేష్, గుగులోత్ తేజానాయక్‌లు మాట్లాడారు. ఈకార్యక్రమాల్లో మాజీ ఉపసర్పంచ్‌లు భాగం వెంకటప్పారావు, వజ్జా నరేష్, సిపిఎం నాయకులు కరపటి సీతారాములు, ముండ్ల ఏకాంబరం, అన్నారపు కృష్ణ,బందేలి, కె.ఉమావతి, ఇల్లంగి పిచ్చయ్య,పండగ కొండయ్య, మాలోత్ రాంకోటి,దాసరి మల్లయ్య, రేగళ్ల మంగయ్య, కుర్సం శ్రీను, బోజెడ్ల గోవిందరావు, ఎస్‌కె.సైదులు, ఇమ్మడి నర్సయ్య,సురభి కొండలు,వల్లభినేని మురళి,పాపినేని నాగేశ్వరరావు,భూక్యా లక్ష్మన్, ఇస్మాయిల్, కేసగాని రాంమూర్తి, ఈసం సలీం,ఎజ్జు రత్నం,దారావత్ రవి, తేజావత్ చందర్,ఎరిపోతు భద్రయ్య, మన్నెం బ్రహ్మయ్య, పోతురాజు చందర్‌రావు,యనమగండ్ల రవి, కొండల్‌రావు,శోభన్,సీపీఐ నాయకులు బోళ్ల రామస్వామి,చింతల హనుమంతు, సుధాకర్,ఎన్డీ నాయకులు వై.ప్రకాశ్, కే.శ్రీనివాసరెడ్డి, కోయిల శ్రీనివాస్, వై.జానకీ,మాస్ ల్కెన్ నాయకులు గుమ్మడి ప్రదీఫ్,రావుల నాగేశ్వర రావు, బీజేపీ నాయకులు తురక నారాయణ, మైప అనీల్, ఆకారపు ప్రసాద్ తదితరులు పాల్గన్నారు.తదితరులు పాల్గొన్నారు. కార్మిక సంఘాల ఆధ్వర్యంలోకారేపల్లిలో బిల్డింగ్ వర్కర్స్,హమాలీ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో సినిమాహాల్ సెంటర్‌లో అధ్యక్షులు కేలోత్ రవి,ఫారెస్టు ఆఫీస్ సెంటర్లలో హమాలీ వర్కర్స్ యూనియన్ ఆరెల్లి శ్రీరాములు మేడే పతాకాన్ని అవిష్కరించారు. ఉసిరికాయలపల్లి సోలార్ ప్లాంట్ వద్ద మేడే ను జరిపారు. ఈకార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్ యూనియన్ నాయకులు శనగ రాంబాబు, చిత్తలూరి వీరయ్య, హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు ముక్కా సీతారాములు,రాబోతు లాలయ్య, కేతిమళ్ల సారయ్య,జగ్గాని రాజు, ఆరెల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు. మాధారం డోలమైట్‌లో...విశాఖ స్టీల్ ప్లాంట్ అనుబంధ మాధారం డోలమైట్ మైన్స్‌లో సిఐటియు, ఎఐటియుసి, ఐఎన్‌టియుసి, ఐఎఫ్‌టీయు ఆధ్వర్యంలో వేరువేరుగా మేడే దినోత్సవాన్ని నిర్వహి ంచారు. యూనియన్ కార్యాలయాల వద్ద, మైన్స్ ప్రధాన గేటు వద్ద యూనియన్ జెండాలను ఎగరవేశారు.ఈకార్యక్రమంలో సీఐటీయు నాయకులు జి.నర్సింహారావు,గుర్రం వెంకటేశ్వర్లు,శ్యామ్‌లాల్, బాదావత్‌కృష్ణ, ఏఐటీయూసీ నాయకులు కొల్లి వీరయ్య, వీరు, ఐఎన్‌టీయుసీ నాయకులు డీ.శ్రీరాములు, నరహరి పాల్గొన్నారు.

# రూరల్‌లో ఘనంగా మే డే వేడుకలు...

## -వాడవాడలో మెరిసిన ఎర్రజెండా...



**ఖమ్మం రూరల్, సూర్య మేజర్ న్యూస్**

మే డే దినోత్సవాన్నీ పురస్కరించుకుని ఖమ్మం రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో,ప్రధాన సెంటర్లలో సిఐటియు,సిపిఎం ఆధ్వర్యంలో 139 వ మే డే వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలోని ఏదులాపురం,తెల్దారుపల్లి,తల్లంపాడు, ఇందిరమ్మ కాలనీ, నాయుడుపేట,జలగం నగర్,ఆర్టీసీ కాలనీ, రాజీవ్ గృహకల్ప, గుదిమళ్ళ, గుర్రాలపాడు, మద్దులపల్లి,పొన్నెకల్లు, సత్యనారాయణపురం, పల్లెగూడెం ,గోళ్ళపాడు, పోలేపల్లి,మంగళ గూడెం,కాచిరాజు గూడెం,యం. వెంకటా యపాలెం, ముత్తగూడెం ,అరేంపుల తదితర గ్రామాల్లో పలువురు నాయకులు ఎర్రజెండాను ఎగరవేస్తూ మే డే ఆవశ్యకతను ప్రజలకు వివరించారు.మండలంలోని ఏదులాపురం గ్రామంలో సీపీఎం పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ బుగ్గవీటి సరళ ఎర్రజెండాను ఎగురవేసి మే డే గురుంచి ప్రజలకు తెలిపారు.ఈ కార్యక్రమాలల్లో సిపిఎం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి నండ్ర ప్రసాద్,జిల్లా కమిటీ సభ్యులు ఊరడి సుదర్శన్ రెడ్డి,సీపీఎం సీనియర్ నాయకులు బత్తినేని వెంకటేశ్వరరావు,సిద్దినేని కోటయ్య,మామిండ్ల సంజీవ రెడ్డి నాయకులు పి.మోహన్ రావు,తోట పెద్ద వెంకటరెడ్డి,వడ్లమూడి నాగేశ్వరరావు,తాటి వెంకటేశ్వర్లు,లాల్ బాబు, కరుణాకర్,రత్నం,కొప్పుల రామయ్య,వరకుమార్,యండపల్లి వెంకటరామయ్య,కూసూ సంజీవరెడ్డి,పాపిట్ల సత్యనారాయణ, గుమ్మడి నరసయ్య,బాలరాజు,వీరబాబు,వరగాని మోహన్ రావు,యామిని ఉపేందర్,వట్టికోట నరేష్,రంజాన్,జక్కంపూడి కృష్ణ,మడిపల్లి వెంకన్న, కోటి శ్రీనివాసరావు,పి.నాగేశ్వరరావు,కిరణ్,దొడ్డ వెంకటప్పయ్య,కోర్ని వెంకయ్య,ఆంటోనీ,నాగరాజు,పీవీ రమణ,మురళీ కృష్ణ,గురవయ్య, సీతారాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కార్మికులకు దినసరి వేతనం రూ.300 చెల్లించాలి...

**కూసుమంచి. సూర్య మేజర్ న్యూస్....**





మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం కూలీలకు గరిష్టంగా దినసరి వేతనం రూ 300/- చెల్లించాలని రాష్ట్ర ప్రత్యేక అధికారి శేషు కుమార్ అన్నారు.బుధవారం కూసుమంచి గ్రామంలో జరుగుతున్న గంగా దేవుని చెరువు పూడిక తీత పనులను జిల్లా ప్రత్యేక అధికారి ఆంజనేయులు తో కలిసి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా వారు అక్కడ పని చేస్తున్న కూలీలతో కొద్ది సేపూ ముచ్చటించారు.పని వద్ద నీడ సౌకర్యం, మంచినీటి సదుపాయం, ప్రధమ చికిత్స పెట్టే,ఓఆర్ఎస్ ప్యాకెట్లను పరిశీలించారు.కూలీలకు రోజుకు గరిష్ట వేతనం300 రూపాయలు అందే విధంగా పనిచేయాలని వారికి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అదనపు డిఆర్డిఓ ( ఈజిఎస్) శిరీష, ఏపీడి శ్రీదేవి, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, ఏపీఓ అప్పారావు, ఈసీ కరుణ,టిఏ హరినాయక్, గ్రామపంచాయతీ కార్యదర్శి శంకర్ ఫీల్డ్ అసిస్టెంట్ తారాచంద్ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మండలంలో మేడే వేడుకలు

ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్:–



పెట్టుబడిదారీ వ్యవస్థ శ్రమను దోపిడీ చేస్తున్నాయని, శ్రామిక వర్గం శ్రమ దోపిడీ నుండి రక్షించబడటం కోసం 8 గంటల పని విధానం కోసం కష్టించి పని చేసే కార్మికుల చేతులు పిడికళ్ళు బిగించి అమెరికా దేశంలోని చికాగో పట్టణంలో జరిగిన సంఘటనే మేడేగా రూపుదిద్దుకుందని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య పేర్కొన్నారు. 138వ అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం మేడే సందర్భంగా మండల కేంద్రమైన ఎర్రుపాలెం రింగ్ సెంటర్ నందు బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో సిఐటియు మండల కార్యదర్శి సగ్గుర్తి సంజీవరావు జెండాను ఆవిష్కరించారు. మండల పరిధిలోని మీనవోలు, భీమవరం, మామునూరు, గుంటుపల్లి గోపవరం, రేమిడిచర్ల, రామాపురం, వెంకటాపురం, నరసింహపురం,పెగళ్లపాడు, బంజర,కండ్రిక తదితర గ్రామాలలో జండాలను ఆవిష్కరించి మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ ప్రపంచ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని పోరాటాల ద్వారా సాధించిన ఫలాలను స్వేచ్ఛ స్వాతంత్రాలను పాలకవర్గాలు కబళిస్తున్నాయని విమర్శించారు. పెట్టుబడి దారి వ్యవస్థ ఉన్నంతకాలం శ్రమ దోపిడీ జరుగుతుందని అన్నారు. కార్మిక చట్టాలను రద్దు చేస్తూ కనీస హక్కులను కాలరాస్తున్న పాలక పార్టీలకు బుద్ధి చెప్పాలని అన్నారు. కార్మిక చట్టాలను పాలక పార్టీలు పకడ్బందీగా అమలు పరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దూదిగం బసవయ్య, షేక్ నాగుల మీరా, మేకల పుల్లయ్య, గొల్లపూడి కోటేశ్వరరావు, నల్లమోతు హనుమంతరావు, గామాసు జోగయ్య, చిత్తారు కిషోర్, ఆంగోతు వెంకటేశ్వర్లు, మంత్రియా, నాగులవంచ వెంకటరామయ్య, లగడపాటి అప్పారావు, షేక్ మస్తాన్, మేడగాని తిరుపతిరావు, ప్రభాకర్, షేక్ లాల, మోక్షానందం, తాళ్లూరి వెంకటనారాయణ, కూడెల్లి నాగేశ్వరరావు, గౌర్రాజు రాములు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వభూమిలో అక్రమ నిర్మాణాలు అమ్మకాలు

## – ఫిర్యాదు చేసిన పట్టించుకోని రెవిన్యూ అధికారులు
## – విలేకరుల సమావేశంలో ఆర్టీఐ కార్యకర్త బుర్ర సైదారావు గౌడ్



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):

ఖమ్మం అర్బన్ పరిధిలోని 58వ డివిజన్ దొరన్నకాలనీ లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు చేపట్టి అమ్ముకుంటున్న అక్రమ దారులపై కఠిన చర్యలు తీసుకోవాలని పలు దపాలుగా రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని ఆర్.టి.ఐ కార్యకర్త బుర్ర సైదారావు గౌడ్ ఆరోపించారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో 58వ డివిజన్ దొరన్న కాలనీ వాసులతో కలసి బుర్ర సైదారావు గౌడ్ మాట్లాడారు. ఖమ్మం అర్బన్ పరిధిలోని 58వ డివిజన్ దొరన్న కాలనీలో 2012 సంవత్సరంలో నిరుపేదలైన ప్రజలు గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారన్నారు. కాగా 2021వ సంవత్సరంలో ప్రభుత్వం వారికి పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఆ ప్రాంతంలో 12 ప్లాట్లు ఖాళీగా ఉండడంతో కొందరు అక్రమార్కులు ఆ భూములపై కన్నేసి నిర్మాణాలు చేపడుతున్నారని,అనంతరం అమ్ముకుంటున్నారన్నారు. రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన పెడచెవిన పెడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురికాకుండా జిల్లా రెవిన్యూ అధికారులు, పోలీస్ అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ విలేకరుల సమావేశంలో మద్దెల అఖిల్, నారపోగు శేఖర్, షేక్ సోంధుమియా, మున్నేన జగన్, బచ్చలకూర గురుమూర్తి, రాఘవరపు వెంకటేశ్వర్లు, కొలిపాక వెంకట్, యడ్ల శేషగిరి, విజయ్, శ్రీహరి, కోటి, గణేష్, పాపారావు, ఎస్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# యాదవుల,కురుమల సంపూర్ణ మద్దతు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘు రాంరెడ్డికే...

## –డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్

సింగరేణి సూర్య మేజర్ న్యూస్



సింగరేణి(కారేపల్లి మే 01)మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో మేకల మల్లిబాబు.. మాట్లాడుతూజిల్లా యాదవుల, కురుమలు సంపూర్ణ మద్దతు కాంగ్రెస్ పార్టీకే ఉంటుందని,కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రామసాయం రఘురాం రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించుకుంటామని,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, సింగరేణి పి ఎస్ ఎస్ డైరెక్టర్ దేగల ఉపేందర్, సంత చైర్మన్ అడ్డగోడ ఐలయ్య యాదవ్ తెలిపారు. బుధవారం నాడు సింగరేణి మండల కేంద్రంలో యాదవ ప్రముఖుల సమావేశంలో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ కురుమ యాదవులకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఏమి చేయకపోగా కల్లబొల్లి మాటలతో,గతంలో జరిగిన రెండు అసెంబ్లీ ఎన్నికలలో మాయమాటలతో మోసం చేసి ఓట్లు వేయించుకోవడం జరిగిందని,దాదాపు 50 లక్షల జనాభా ఉన్న కురుమ యాదవులకు కేవలం3 లక్షల మందికి కంటి తుడుపుగా గొర్రెలు ఇప్పించి,అది కూడా దళారీలు,అధికార పార్టీ నాయకులు,అధికారులు కలిసి గొర్రెలు ఇప్పించడంలో మోసం చేయడం జరిగిందని విమర్శించారు.కురుమ యాదవులకు కాంగ్రెస్ పార్టీ మాత్రమే న్యాయం చేసిందని,గొర్రెలకు భీమా చేయించింది,గొర్రెల సంఘాలు ఏర్పాటు చేసింది,ఎన్సీడీసీ స్కీముని ఏర్పాటు చేసింది, ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల కాపరి కి ఒక లక్ష రూపాయలు ఎక్స్రేషియా ఇప్పించింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని,బి ఆర్ఎస్ ప్రభుత్వంలో గత పథకాలు నెర వేర్చకపోగా వాటిని రద్దు చేసిందని మళ్లీ కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుంటేనే కురుమ యాదవులకు అభివృద్ధి జరుగుతుందని బిఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేస్తే మురిగిపోయినట్లేనని మల్లి బాబు యాదవ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గడ్డం వెంకటేశ్వర్లు,కిసాన్ సెల్ నాయకులు దాసరి ఐలయ్య,కాంగ్రెస్ పార్టీ మాజీ యువజన అధ్యక్షులు ఆవుల వెంకటేశ్వర్లు,బండారు మోహన్ రావు, పచ్చిపాల వెంకట్ యాదవ్,మద్దె బోయిన మల్లేష్ ,పచ్చిపాల యుగేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# బహుజనవాదాన్ని గెలిపించుకొని పాలకులమవుదాం

## –దారి తెన్ను తెలియని నాయకులకు టికెట్లు
## –బీఎస్పీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి యెర్రా కామేష్

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):



గత అనేక సంవత్సరాలుగా ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో జరిగిన ఎన్నికల్లో అన్ని ప్రధాన పార్టీలు అగ్రవర్ణ ఆధిపత్యానికే పెద్ద పీట వేస్తున్నాయని బీఎస్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి యెర్రా కామేష్ ఆరోపించారు.బుధవారం ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.90 శాతం ఉన్న బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ వర్గాల ప్రజలను తమ డబ్బులతో కొనుక్కోవచ్చని ఒకే ఒక కారణంతో అన్ని రాజకీయ పార్టీలు డబ్బున్న వారికే టికెట్లు ఇచ్చుకుంటూ వెళ్లారని ఆగ్రహం వ్యక్తం చేశారు,కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డికి ఖమ్మం నియోజకవర్గ నైసర్గిక స్వరూపాలు తెలియవని ఎద్దేవా చేశారు.గత అనేక సంవత్సరాలుగా పార్టీ కష్ట కాలంలో జెండాలు మోసిన కార్యకర్తలను కాదని వేరే ప్రాంతానికి చెందిన వ్యక్తికి ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించడం కాంగ్రెస్ పార్టీ పరాయి పాలనకు నిదర్శనంగా నిలుస్తుందని ఆరోపించారు. బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నామా నాగేశ్వరరావు సైతం ఖమ్మం పార్లమెంటు పరిధిలో ఏ ఒక్క అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన పాపన పోలేదని ఆరోపించారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలకు ఒక్క పరిశ్రమను కూడా తీసుకురాలేకపోయారని ఆరోపణ చేశారు.గత అనేక సంవత్సరాలుగా ప్రకటనలకే పరిమితం అవుతున్న కొత్తగూడెం మైనింగ్ కాలేజీని యూనివర్సిటీగా చేయడంలో ఒక సైతం పూర్తిగా విఫలమయ్యారని అన్నారు.బిజెపి పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తాండ్ర వినోద్ రావు సైతం మూడు నెలల క్రితం కేవలం బిజెపి టికెట్ వస్తుందనే నమ్మకంతోటే ఇక్కడికి వచ్చి పోటీలో నిలబడ్డారని తెలిపారు ఒకవేళ ఓడిపోతే ఆయన మళ్లీ విదేశాలకు వెళ్లిపోవడం ఖాయమని స్పష్టం చేశారు.మూడు ప్రధాన పార్టీలు తమ తమ అభ్యర్థులను సేవ,ప్రజలకు అందుబాటులో ఉండే విధానం బట్టి టికెట్లు కేటాయించకుండా కేవలం డబ్బున్న మారాజులకే టికెట్లు కేటాయించి తమ స్వామి భక్తిని చాటుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.బడుగు,బలహీన వర్గాలకు రాజ్యాధికారం వచ్చినప్పుడు మాత్రమే తమ హక్కులను వారే సాధించుకోగలుగుతారనే విశాల దృక్పథంతో డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని గుర్తు చేశారు.ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో పాలకులు ఇప్పటికీ విఫలమవుతున్నారంటే ప్రశ్నించేతత్వం లేకపోవడమేనని అన్నారు.పాలన పరాయి వాళ్ల చేతిలో పెట్టి మన హక్కులను అడుక్కోవడం ఇంకా ఎంతకాలం చేయాల్సి వస్తుందని ప్రశ్నించారు. బడుగు,బలహీన వర్గాలకు న్యాయం చేయాలంటే అందుకు సరైన మార్గం బీఎస్పీ పార్టీలోనే దొరుకుతుందని స్పష్టం చేశారు.ప్రధాన పార్టీలన్నీ 10 శాతం కూడా లేని అగ్రవర్ణాలకు టికెట్లను కేటాయిస్తే బీఎస్పీ పార్టీ మాత్రమే దళితుడైన తనకు కొత్తగూడెం నియోజకవర్గం నుంచి అసెంబ్లీ అభ్యర్థిగా,ఖమ్మం పార్లమెంటు నుంచి ఎంపీ అభ్యర్థిగా అవకాశం ఇచ్చిందని గుర్తు చేశారు.అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే బీఎస్పి పార్టీ మేనిఫెస్టో అని స్పష్టం చేశారు.విజ్ఞులైన ప్రజలు పోటీలో ఉన్న అభ్యర్థుల ప్రతి ఒక్కరి గుణగణాలను,పనితీరును బేరీజు వేసుకొని తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుర్ర ఉపేంద్ర సాహు,జిల్లా ఇంచార్జ్ లు మేకతోట పుల్లయ్య,కర్రీ కృష్ణ,ఐతగాని శ్రీనివాస్ గౌడ్,జిల్లా అధ్యక్షుడు చెరుకుపల్లి నాగేశ్వరరావు,మిరియాల నాగరాజు పాల్గొన్నారు

# ప్రజాసేవకే నా జీవితం అంకితం

**-జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి, -ఘనంగా పసుమర్తి జన్మదిన వేడుకలు**
**-మట్టా యూత్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మజ్జిగ పంపిణీ**
**-ఆనందోత్సవాలలో కాంగ్రెస్ శ్రేణులు, -ఉపాధిహామీ కూలీలకు మజ్జిగ పంపిణీ చేసిన పసుమర్తి**

**కల్లూరు, సూర్య మేజర్ న్యూస్(మే01):**







ప్రజాసేవకే నాజీవితం అంకితం అని కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్ రావు అన్నారు.మే13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో, గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నిక లలో సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్టా రాఘుమై కు వచ్చిన మెజార్టీ కంటే కల్లూరు పట్టణంలో ఎక్కువ మెజార్టీ తీసుకురావాలని అందుకు విశేషమైన కృషి చేయాలని పార్టీ శ్రేణులకు సీనియర్ కాంగ్రెస్ జిల్లా నాయకులు పసుమర్తి చందర్ రావు పిలుపునిచ్చారు.ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురామరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీనియర్ జిల్లా నాయకులు పసుమర్తి చందర్ రావు అన్నారు.ఆయన జన్మదిన వేడుకలను పురస్కరించుకొని తన స్వగృహంలో కల్లూరు పట్టణంలో, పలు ప్రాంతాలలో అభిమానులు, పార్టీ శ్రేణులు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో అందరూ పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.పార్టీ శ్రేణులు అభిమానులు తన సహచరులు చూపించిన అభిమానాన్ని చూసి కన్నీటి పర్యంతమయ్యారు .గెలుపు ఓటములు సహజమేనని కానీ పనిచేసే నాయకుని ప్రజలు ఎప్పుడూ ఆదరించాలని ఆ పని చేసే మనస్తత్వం దేవుడు నాకు అనుగ్రహించాడు అని భావోద్వేగంతో మాట్లాడారు. నేనెప్పుడూ ప్రజల కోసం పనిచేసే నిరంతర శ్రామికుడినని ఎటువంటి అహంకారపూరితమైన, గర్వం అనే ఆలోచన లేకుండా నిస్వార్థంగా సేవలందిస్తున్నానని అన్నారు. ప్రజల కోసం నా తలుపులు ఎప్పుడు తెరిచే ఉంటాయని ఎవరు వచ్చి ఏ సమయంలో అయినా వారి సమస్యలు చెప్పినప్పుడు ఓపికగా విని ఆ సమస్యల కోసం పరిష్కార దిశగా ముందుకు వెళుతున్నానని అన్నారు. ఇప్పుడు ఎప్పుడు నా జీవితం ప్రజల సేవకు అంకితం చేశానని ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తానని ప్రజల సమస్యలే నా సమస్యగా భావించి నడుచుకుంటున్నానని అన్నారు.పుట్టినరోజు సందర్భంగా ఉపాధిహామీ కూలీలకు 200మందికి మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు .ఈ సందర్భంగా కల్లూరు లో మట్టా యూత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు పసుమర్తి చందర్ రావు జన్మదిన వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శాలువలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. కొన్ని రోజులుగా వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకొని ఉచిత మంచినీటి సౌకర్యము మజ్జిగ అందిస్తున్నారు. ఈరోజు జన్మదినం పురస్కరించుకొని పులిహోరను అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు యాసా శ్రీకాంత్, నల్లగట్ల కిషోర్, కనకపుడి జయరాజు, కుంచాల గురవయ్య, మైబు, బాల,ఉపేంద్ర, నాయకులు ఏనుగు సత్యంబాబు,పెద్దబోయిన శ్రీనివాసరావు, బైర్ల కాంతారావు, బొప్పెన శ్రీనాథ్,రవి, యాకూబ్ అలీ,కోటేశ్వరరావు, శ్రీనివాసరావు,ఉబ్బెన శ్రీనివాసరావు, దామాల రాజు, మేకల సాంబశివరావు, తోట సుబ్బారావు ,పలువురు అభిమానులు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ కార్మిక దినోత్సవ వేడుకలు

**-మేడే వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు**



**సత్తుపల్లి, సూర్య టౌన్ న్యూస్**

మేడే సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్, పొంగులేటి శ్రీలక్ష్మి పట్టణ ప్రైవేట్ ఎలక్ట్రికల్ వైర్ మాన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్మికులతో కలిసి జెండా ఆవిష్కరించి కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి, చల్లగుళ్ల నరసింహారావు, గాదె చెన్నారావు, నారాయణవరపు శ్రీనివాస్, కమల్ పాషా,మానుకోట ప్రసాద్, దూదిపాళ్ల రాంబాబు, పట్టణ ప్రైవేట్ ఎలక్ట్రికల్ వైర్మన్ అసోసియేషన్ సభ్యులు, ఎలక్ట్రికల్ షాప్ యజమానులు పాల్గొన్నారు.

**సిపిఐ ఏ ఐ టి యు సి ఆధ్వర్యంలో**

సిపిఐ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మేడే వేడుకలను సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ నిర్వహించారు. సిపిఐ కార్యాలయంలో జేవిఆర్ఓసి ఫిట్ కార్యదర్శి నరసింహ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి క్యాలరీస్ వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్ ఏఐటీయూసీ నాయకులు నిమ్మటూరి రామకృష్ణ మండల కార్యదర్శి తడికమల్ల యోబు మహిళా సమాఖ్య డివిజన్ నాయకులు ఎస్కె రంజాన్ బి సూర్యప్రకాష్ వెంకటేశ్వర్లు భరణి సుధాకర్ పాల్గొన్నారు.

**ఐ ఎఫ్ టీ యు ఆధ్వర్యంలో**

మే డే సందర్భంగా ఐఎఫ్టియు ఆధ్వర్యంలో సింగరేణి ప్రభుత్వ ఆసుపత్రిలో కార్మికులు, హమాలీల సమక్షంలో జెండా ఎగరవేసి మే డే శుభాకాంక్షలు తెలియజేశారు ఐఎఫ్టియు జిల్లా నాయకులు పుల్లయ్య ,అమర్లపూడి శరత్. కార్యక్రమంలో వెంకటేశ్వరరావు, సత్యం ,చెన్నారావు ,భాస్కరరావు ,శ్రీను, విశ్వనాథం ,వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించి ప్రపంచ కార్మికులకు శుభాకాంక్షలు

**-తెలిపిన తెలంగాణ మాదిగ హక్కుల దండోరా**
**-జెండాను ఆవిష్కరించిన.... కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ రాష్ట్ర అధ్యక్షులు**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

ఖమ్మం నగరంలో సిటీ బస్టాండ్ వద్ద తెలంగాణ మాదిగ హక్కుల దండోరా నగర కన్వీనర్ కుక్కల కృష్ణ మాదిగ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ రాష్ట్ర అధ్యక్షులు మేళ్లచెరువు కృష్ణ బాబు మాదిగ రాష్ట్ర అధికార ప్రతినిధి పాల్గొని జెండాను ఆవిష్కరించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రపంచంలో కార్మికులందరు ఏకమై కష్టజీవుల ఆశయాల కోసం జరుపుకునే గొప్ప పండగే ప్రపంచ శ్రామికులందరూ ఏకమై హక్కులను సాధించుకున్న రోజే మే డే రోజును ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు ఈరోజు ఖమ్మం నగరంలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నాం తెలంగాణ మాదిగ హక్కుల దండోరా పారిశుధ్య కార్మికుల కోసం చర్మకారుల కోసం సింగరేణి కార్మికుల కోసం ఎన్నో పోరాటాలు చేసిందని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా పోరాటం కార్మికులు శ్రామికులు దోపిడికి గురయ్యే వర్గాల కోసం నిరంతరం పోరాటం చేస్తుందని పేర్కొన్నారు అనంతరం వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులను షాలువా కప్పి ఘనంగా సత్కరించడం జరిగింది నగర ఆటో కార్మిక సంఘం నగర అధ్యక్షులు అన్నెపాక గురుమూర్తి మాదిగ చర్మకారుల సంఘం నగర నాయకులు బాలరాజు మాదిగ నగర పళ్ళ వ్యాపారం చేసే కార్మికులు మాదిగ విద్యార్థి యూనియన్ జిల్లా అధ్యక్షులు కొండపల్లి మధు మాదిగ ముత్యాల రాజు మాదిగ సుగుణమ్మ వెంకటలక్ష్మి నరేష్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల, కష్టజీవుల ఆశాజ్యోతి పుచ్చలపల్లి సుందరయ్య

**-సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు**



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

పేద ప్రజల కష్టజీవుల ఆశాజ్యోతి అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు అన్నారు. సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య జయంతి వేడుకలను స్థానిక సిపిఎం కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పొన్నం వెంకటేశ్వరరావు సిపిఎం జిల్లా నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు, మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, సిఐటియు మండల కన్వీనర్ బోయినపల్లి వీరబాబు లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య దక్షిణ భారతదేశంలో సిపిఎం నిర్మాత అన్నారు. ఆయన చిన్నతనం నుంచే అంటరానితనం కు వ్యతిరేకంగా పోరాటం చేశాడన్నారు. స్వతహాగా భూస్వామి అయినప్పటికీ పేద ప్రజల హక్కుల కోసమే జీవితాంతం పోరాటం చేశాడన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య మహోన్నతమైన వ్యక్తి అని అన్నారు. తన ఆస్తిని మొత్తం పేద ప్రజలకు పంచిపెట్టిన ఆదర్శమూర్తి పుచ్చలపల్లి సుందరయ్య అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ప్రాజెక్టుల రూపకల్పన చేస్తే ఏ విధంగా ఉంటుందో చేసి చూపించిన ఘనత సుందరయ్యకే దక్కుతుందన్నారు. కష్టజీవుల, కార్మికుల, శ్రమజీవుల సమస్యల పరిష్కారం కోసమే తన జీవితాంతం పోరాటం చేశాడు తప్ప ఏనాడు పదవుల కోసం ఆశపడలేదన్నారు. వ్యవసాయ కార్మిక సంఘాన్ని స్థాపించి వారి సమస్యల హక్కుల కోసం పోరాటం చేసిన మహోన్నతమైన వ్యక్త అని కొనియాడారు. సిపిఎం ఆల్ ఇండియా కార్యదర్శిగా పనిచేసి ఆ తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసిన వ్యక్తి సుందరయ్య అన్నారు. సుందరయ్య పార్లమెంట్ కు సైకిల్ మీద వెళ్లి పార్లమెంటులో ప్రజా సమస్యలపై గలమెత్తిన ఆదర్శ పార్లమెంటేరియన్ అన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో ప్రజా ఉద్యమాల నిర్వహించాలని, అదే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పెద్దపోలు కోటేశ్వరరావు, భూక్య శ్రీనివాసరావు, గూగులోతు నరేష్, మచ్చ గురవయ్య, కళ్యాణపు బుచ్చయ్య, గండు సైదులు, పిల్లలమర్రి వెంకట అప్పారావు, బూర్గుల అప్పాచారి, షేక్ ఖాదర్ బాబా, కొంగర గోపి, ఏసుపోగు బాబు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ గెలవాలి - మంత్రి తుమ్మల

## -ఈనెల 4న జరిగే ముఖ్యమంత్రి సభలు జయప్రదం చేయండి



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) - అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ గెలవాలని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అన్నారు. టేకులపల్లిలో బుధవారం జరిగిన ఎన్నికల సభలో పాల్గొని మాట్లాడుతూ టేకులపల్లి మండలానికి వేలాదిమంది ప్రజానీకాన్ని పిలిచి పార్లమెంట్ ఎన్నికలు గెలిపించడానికి చేసినటువంటి ప్రయత్నం కాంగ్రెస్ ని కంచుకోట అయినా సరే తాను ఏ రాజకీయంలో ఉన్నా ఏ పార్టీలో ఉన్నా ఏ ప్రభుత్వంలో ఉన్న ఈ ఇల్లంత నియోజకవర్గానికి ముఖ్యంగా ఇప్పుడే గుండాల అల్లపల్లి మర్కోడు ఎన్ని తిరిగి వస్తున్నా 35, 40 సంవత్సరాల క్రితమే ఈ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసే అవకాశం ఆ శ్రీరామచంద్రుడు భగవంతుడు పూజలు ఎన్టి రామారావు ద్వారా కలిగిందన్నారు. అందుకనే ఏ మండలం వచ్చినా, మీ కాలేజీ బిల్డింగ్ చూసిన, మీ ఆఫీస్ చూసిన, ఎండిఓ ఆఫీస్ చూసిన, పోలీస్ స్టేషన్ చూసిన, సబ్ స్టేషన్ చూసిన కాలేజీ చూసిన అన్నిటికి శంకుస్థాపన ప్రారంభం చేసే అవకాశం ఆ భగవంతుడు తనకు కల్పించారన్నారు.గతంలో ఈ నియోజకవర్గ నిర్లక్ష్యం చేయబడిందని అనేక ప్రభుత్వ కాలాలను అభివృద్ధి కార్యక్రమాలు జరగలేదని ఈ ప్రాంతం గిరిజన బిడ్డలకి సౌకర్యాలు ఉంటే వాళ్ళు కూడా సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశించి గురుకుల పాఠశాల కానీ మీకు అందుబాటులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేశానని తెలిపారు. అదేవిధంగా గుండాల వెళ్తే ఆనాడు నడవడానికి కూడా దారి లేనటువంటి గ్రామాలు ఆనాడు చదువుకోటానికి బడి లేనటువంటి ప్రాంతాలు కరెంటు బలుపు చూడనటువంటి ప్రాంతాలు ఎర్ర బస్సు చూడనటువంటి ప్రాంతాలు అడవిలో ఉన్నటువంటి అడవి బిడ్డలకి ఈనాడు వెళ్తే తనకు టేకులపల్లి కంటే అందంగా కనపడ్డాయని అన్నారు. కనకయ్య అంటే మొదటి నుంచి కాంగ్రెస్ అయినా సరే మళ్లీ ఆయన కాంగ్రెస్ లోకి వచ్చే సందర్భంలో తానూ కూడా రాహుల్ గాంధీ పిలుపుమేరకు వచ్చానన్నారు. మళ్ళీ ఈ ప్రభుత్వంలో కూడా తనకు అవకాశం ఇచ్చిందన్నారు. రహదారి నేషనల్ హైవే జాతీయ రహదారిగా మార్చాను కానీ టెండర్లు పిలిచి ఆపారన్నారు. ఇక్కడి నుంచి మీరు కొత్తగూడెం సెంటర్ నుంచి తిన్నగా హైదరాబాద్ వెళ్ళడానికి వీలుంటుందన్నారు. ఇంకా చేయాల్సి నటువంటి పనులు ఉన్నాయన్నారు. మేళ్లచెరువు గ్రామానికి ఒక రోడ్డు కావాలన్నారు. అది ఈసారి కంపల్సరీగా చేయాలని చెప్పి అడుగుతునని తప్పకుండాఎమ్మెల్యే ఉత్తరం ద్వారా ఆయన యొక్క సూచన మేరకు పూర్తి చేస్తానని చెప్పారు. మీరందరూ కష్టపడి కాంగ్రెస్ పార్టీలో ఉన్నటువంటి గాంధీ కుటుంబం పట్ల ఉన్నటు వంటి అభిమానం మన కోసం ప్రాణాలు త్యాగం చేసినటువంటి ఇందిరమ్మ రాజ్యం రావాలని, అదే విధంగా మన కోసం తెలంగాణను ఇచ్చినటువంటి సోనియా గాంధీ ఋణం తీర్చుకుందామన్నారు. మీరు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీసుకొచ్చారని మీ కష్టాల తోటి మీ శ్రమతోటి మీ కోరికల కోసం మీ అవసరాల కోసం,, మీ అవకాశాల కోసం, మీ అభివృద్ధి కోసం వచ్చినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పని చేస్తామన్నారు. ఏమి చెప్పామో ఆ కార్యక్రమాలు అన్ని పూర్తి చేయడానికి గత నాలుగు నెలల కాలంలోనే ప్రయత్నం చేశామన్నారు. రాష్ట్రానికి కావలసినటువంటి కేంద్రం వనరులు కూడా కేంద్ర సహాయం కూడా కేంద్ర పథకాలు తీసుకొచ్చేదానికి మన బలరాం నాయక్ ని పంపించాల్సిన అవసరం ఉందని, పార్లమెంట్ సభ్యుడిగా కేంద్ర మంత్రిగా పనిచేసినటువంటి వ్యక్తి అందుకనే సోనియా గాంధీ పంపించారని తెలిపారు. తప్పకుండా సోనియా గాంధీ ఇచ్చినటువంటి ఆదేశాల మేరకు బలరాం నాయక్ ను ఇల్లందులో 60 వేల మెజారిటీ రావాలన్నారు. ఉమ్మడి జిల్లాలో రెండు సీట్లు కూడా మనం గెలిచి పంపిస్తే నియోజకవర్గానికి కావలసినటువంటి సమస్యలు పూర్తి చేసేటటువంటి బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం 10 సంవత్సరాల పాటు మాయ మాటలు, వాగ్దానాలు చేసి మీ ఖాతాల్లో పదిహేను లక్షల వేస్తామని చెప్పారని,ఏ విషయమై మోడీ ఎక్కడ నోరు మొదపలేదన్నారు. అదేవిధంగా నోట్లన్నీ రద్దుచేసి ప్రజల్ని ఇబ్బంది చేశారని, ఎక్కడ కూడా డిమానిటైజేషన్ వల్ల ఒక్క దొంగ నోటు కూడా బయటికి రాలేదని , అన్ని కూడా అదానికి, అంబానీకి అప్పచెప్తున్నారన్నారు. పేదలందరికీ వచ్చేటటువంటి సౌకర్యాలు తీసేసి బీసీ,ఎస్సీ, ఎస్టి లకు ఇచ్చేటటువంటి రిజర్వేషన్స్ కూడా నేను తీసేస్తామని అంటున్నారని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని మారుస్తా అంటున్నారని, భారత రాజ్యాంగం బలమైనటువంటి రాజ్యాంగమని ప్రపంచంలో ఈ రోజు నిలబడింది అంటే అన్ని జాతులు అన్ని కులాలు అన్ని మతాలు అన్ని వర్గాలు అన్ని ప్రాంతాలు లాగా కలిసి బతుకుతున్నాం అంటే ఆ రాజ్యాంగం యొక్క ఫలితం అని చెప్పి కొనియాడారు. కరెంటు పోయిందని చెబుతున్నాడని, కరెంటు కోసం రోజుకి రూ 50 కోట్ల ఖర్చవుతుందని అయినా సరే రైతులు యొక్క పంటలు తీరాలని కరెంటు కోత లేకుండా ఒక్క నిమిషం కూడా పోకుండా రోజుకి 50 కోట్లు ఖర్చుపెట్టి కొని ఈ రాష్ట్రంలో కరెంటు రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఇస్తా ఉంటే మాజీ ముఖ్యమంత్రి అబద్ధాలు ఆడుతున్నాడన్నారు. ఈరోజు వచ్చి నేను లేకపోతే కరెంటు పోయింది నేను లేకపోతే నీళ్లు పోయినయ్ అని చెప్తుండు. నువ్వు పోయినా నువ్వు ఉన్న ఈ రాష్ట్రాన్ని కాపాడేటటువంటి కాంగ్రెస్ పార్టీ తప్పకుండా బాధ్యత తీసుకుంటుందన్నారు. రేపు రాబోయే రోజుల్లో మేము అన్న మాటలు నిలబెట్టుకోవటమే కాకుండా ప్రజల కోరినటువంటి కోరికలు తీర్చదమే కాకుండా ఈ రాష్ట్రాన్ని భారత దేశంలో అగ్రగామి రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందిన రాష్ట్రంగా అన్ని కులాలు అన్ని వర్గాలు అన్ని మతాలు ముఖ్యంగా గిరిజన సోదరులందరికీ కూడా ఇవ్వాల్సిన అవకాశాలు తప్పకుండా ఈ రాష్ట్రాన్నికాపాడుకునేటటువంటి బాధ్యత రాహుల్ గాంధీ నాయకత్వంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొనసాగిస్తుందన్నారు. ఈనెల 4 తేదీన ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి, ఉదయం పదిగంటలకు వస్తున్నారని తెలిపారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితే కింది నుంచి కాంగ్రెస్ పార్టీ గెలిస్తే తప్పకుండా మనం అనుకున్న కార్యక్రమాలు అన్ని చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. యువత కోసం రాజీవ్ గాంధీ చేసినటువంటి ఐటీ ఉద్యమం ద్వారా లక్షలాది మంది గిరిజన యువకులు కూడా ఇతర దేశాలకు వెళ్లే పరిస్థితి వచ్చిందన్నారు. అదేవిధంగా రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవకాశం ఉన్న పది సంవత్సరాలు చేసి ఈ దేశాన్ని రక్షించుగా తప్ప నేను ప్రధానమంత్రి కావాలని కోరుకోలేదన్నారు. ఈ దేశం సమగ్రంగా ఉండాలని ఈ దేశం సమైక్యతగా ఉండాలని అటువంటి ఆలోచన గాని వేషాలు అందరికీ రిజర్వేషన్ తగ్గించాలని ఆలోచన గాని ఈ రాజ్యాంగ స్ఫూర్తిని తీసేయాలని కోరికలు గాని అటువంటి దేశానికి ప్రమాదం అని చెప్పి రాహుల్ గాంధీ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి దాకా 4 వేల కిలోమీటర్లు నడిచి వెళ్లారన్నారు. స్వార్థం కాదు అని చెప్పి స్వార్థమే చూసుకుంటే అవసరం లేదు అదే విధంగా రాజీవ్ గాంధీ ప్రతి కార్యకర్తల కోరిక నాయకులు కోరిక ఈ రాష్ట్ర ప్రజల కోరిక అని తెలిపారు.







ఈ కార్యక్రమానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అధ్యక్షత వహించగా, నాయకులూ భూక్యా దేవా నాయిక్, దల్సింగ్ నాయిక్, కోరం సురేందర్, ఏలూరి కోటేశ్వర్ రావు, ఇస్లావత్ రెడ్యానాయక్, బాలాజీరావు నాయిక్, బండ్ల రజిని, మంగీలాల్ నాయిక్, చంద్రకళ పాల్గొనగా, టేకులపల్లి ఎంపీపీ భూక్యా రాధా, భూక్యా సైదులు నాయక్, మరికొంత మంది కాంగ్రెస్ లో చేరారు.